


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 సంచిక : 117 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ సోమవారం 19 జనవరి 2026 పేజీలు : 12 వెల : 2/-

## ▪ రౌడీయిజం చేస్తానంటే కుదరదు..

# ఇక్కడ ఉన్నది సీబీఎన్

**రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలను టీడీపీ అంతం చేసింది**

**బాబాయిని చంపి రాజకీయం చేసినట్టు... రాష్ట్రంలో నేరాలు చేయాలని చూస్తున్నారు**

**రాష్ట్రం ఏమవుతుందోననే ఆందోళనతో ఉన్న వారికి 18 నెలల్లో భరోసా కల్పించాం**

**తెలుగు జాతిలో ఆత్మ విశ్వాసం నింపాం. రాబోయే రోజుల్లో మరింత ముందుకు తీసుకెళ్తాం**

**నాకు ఎన్ని పనులున్నా పార్టీ విషయంలో అశ్రద్ధ చేయను**

**దేశంలో వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయి - సుపరిపాలనకు ఎన్టీఆర్ అర్థం చెప్పారు**

**ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగువాడి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకే తెదేపాను ఎన్టీఆర్ స్థాపించారని ఆ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. మదరాసి అని అవహేళన చేస్తే.. తెలుగుజాతి అనేది ఒకటి ఉందని ఆయన గుర్తుచేశారని చెప్పారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా తెదేపా కేంద్ర కార్యాలయంలో ఆయన విగ్రహానికి చంద్రబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. "బీసీలకు స్థానిక సంస్థల్లో 20 శాతం రిజర్వేషన్లను ఎన్టీఆర్ తీసుకొచ్చారు. మహిళలకు ఆస్తిలో సగం వాటా కల్పించారు. ఆయన పార్టీ పెట్టకముందు పెద్దగా చదువుకోని వ్యక్తులే ఎక్కువగా రాజకీయాల్లో ఉండేవారు. చదువుకున్నవారికే ఎన్టీఆర్ ప్రాధాన్యత ఇచ్చేవారు. తితిదేలో అన్నదాన కార్యక్రమాన్ని మొదలుపెట్టింది ఎన్టీఆరే. ఆయన వచ్చాకే కృష్ణా మిగులు జలాల్లో మనకూ హక్కు ఉందని చెప్పారు. రాయలసీమకు నీళ్లు ఇవ్వాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. రాష్ట్రంలో సూపర్‌సిక్స్ పథకాలను సమర్థంగా అమలు చేశాం. రాష్ట్రంలో త్వరలో మిగతా .. 2లో..

**'మహా జంగిల్ రాజ్'కు**

## ముగింపు పలుకుతాం : ప్రధాని మోదీ



**విశ్వం వాయిస్ న్యూస్ :** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీని ఉద్దేశించి ప్రధాని నరేంద్రమోదీ తీవ్ర విమర్శలు చేశారు. మమత పాలనలో బెంగాల్‌లో అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాలు రాజ్యమేలుతున్నాయన్నారు. తమ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను బెంగాల్ ప్రజలకు అందకుండా మమత ప్రభుత్వం అడ్డుకుంటోందని ప్రధాని ఆరోపించారు. వీరితో విసిగి పోయిన ప్రజలు భాజపా వైపు చూస్తున్నారన్నారు. బిహార్‌లో జంగిల్ రాజ్‌కు తగిన బుద్ధి చెప్పినట్లే.. 2026 ఎన్నికల్లో 'మహా జంగిల్ రాజ్'కు ముగింపు పలుకుతామన్నారు. సింగూర్‌లో నిర్వహించిన సభలో ప్రధాని మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తృణమూల్ కాంగ్రెస్ రాజకీయ ప్రయోజనాల కోసం చొరబాటుదారులకు మద్దతిస్తూ.. దేశ భద్రతను ప్రమాదంలోకి నెట్టేస్తోందన్నారు. బెంగాల్ సరిహద్దులను కాపాడుకోవాలంటే సొంత ప్రయోజనాల కోసం కాకుండా దేశాభివృద్ధి కోసం పని చేసే ప్రభుత్వం మిగతా .. 2లో..

## ఎవరినీ బాధ పెట్టాలనుకోలేదు..: ఏఆర్ రెహమాన్



**విశ్వం వాయిస్ న్యూస్ :** బాలీవుడ్‌పై ఓ ఇంటర్వ్యూలో ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన విషయం తెలిసిందే. దీనిపై ఆయన వివరణ ఇచ్చారు. కొన్ని సందర్భాల్లో ఒకరి ఉద్దేశాలను ఇతరులు తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. తన మాటలతో ఎప్పుడూ ఎవరినీ బాధ పెట్టాలని అనుకోలేదన్నారు. ఈమేరకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియో పోస్ట్ చేశారు. సంగీతమనేది మిగతా .. 2లో..

**ఈనెల 25న తిరుమలలో**

## రథసప్తమి

**తితిదే విస్తృత ఏర్పాట్లు**



**తిరుమల, విశ్వం వాయిస్ న్యూస్ :** సూర్య జయంతి సందర్భంగా ఈనెల 25న తిరుమలలో రథసప్తమి వేడుకలు నిర్వహించనున్నట్లు తితిదే ఓ ప్రకటనలో తెలిపింది. రథసప్తమి రోజు.. ఏడు వాహనాలపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. పవిత్రమైన మాఘ మాసంలో శుక్ల పక్ష సప్తమి తిథిని రథసప్తమి లేదా మాఘ సప్తమి అని పిలుస్తారు. ఆ పవిత్రమైన రోజున సూర్యదేవుడు జన్మించాడని, ప్రపంచం మొత్తానికి మిగతా .. 2లో..



## ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన మంత్రి నారా లోకేశ్

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఏపీ మంత్రి నారా లోకేశ్, ఎంపీ పురందేశ్వరి నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకుని ఆయన సమాధిపై పూల మాలలు ఉంచి అంజలి ఘటించారు. లోకేశ్‌తో పాటు పెద్ద ఎత్తున తెదేపా నేతలు, అభిమానులు అక్కడికి తరలివచ్చారు. ఎన్టీఆర్ ఘాట్ వద్దకు సినీనటుడు కల్యాణ్‌రామ్ చేరుకుని నివాళులర్పించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘాట్‌ను పూలతో తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సినీ, రాజకీయ జీవిత విశేషాలతో చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

**తిరుమలకు సినీ నిర్మాత**

## బండ్ల గణేశ్ పాదయాత్ర



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** సినీ నిర్మాత బండ్ల గణేశ్ తిరుమలకు పాదయాత్ర చేపట్టనున్నారు. వైకాపా హయాంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ఏపీ సీఎం చంద్రబాబు అరెస్టైన సమయంలో మొక్కుకున్న మొక్కును తీర్చుకుంటానని ఆయన తెలిపారు. ఈనెల 19న ఉదయం 9 గంటలకు షాద్‌నగర్‌లోని తన నివాసం నుంచి 'సంకల్ప యాత్ర' ప్రారంభిస్తానని బండ్ల గణేశ్ వెల్లడించారు. "మన నాయకుడు, దేశం గర్వించే దార్శనికుడు చంద్రబాబుపై వేసిన అభాండాలు తొలగిపోవాలని.. జైలు నుంచి ఆయన బయటకు రావాలని సుప్రీంకోర్టు గడపపై నిలుచుని శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించా. 'నా గడప నుంచి నీ కొండ దాకా పాదయాత్ర' చేస్తానని మొక్కుకున్నా. ప్రతి తెలుగువాడి ప్రార్థనలతో మిగతా .. 2లో..

**ఆంధ్రప్రదేశ్ ఆర్టీఐ చీఫ్ కమిషనర్‌గా**

## వజ్జా శ్రీనివాసరావు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ సమాచార కమిషన్‌కు చీఫ్ కమిషనర్ సహా నలుగురు కమిషనర్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. చీఫ్ కమిషనర్‌గా వజ్జా శ్రీనివాసరావు నియమితులయ్యారు. కమిషనర్లుగా వి.శరత్‌చంద్ర కల్యాణ చక్రవర్తి, గాజుల ఆదెన్న, ఒంటేరు రవిబాబు, పరవాడ సింహాచలం నాయుడును ప్రభుత్వం నియమించింది. మూడేళ్ల సర్వీస్ లేదా 65 ఏళ్లు వచ్చే వరకు ఆర్టీఐ కమిషనర్లుగా పదవిలో కొనసాగుతారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

**ఏపీ జెన్‌కో ఎండీగా**

## పొగాకు పుల్లారెడ్డి

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ జెన్‌కో ఎండీగా పొగాకు పుల్లారెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఏపీసీపీడీసీఎల్ ఛైర్మన్ అండ్ ఎండీగా ఉన్న పొగాకు పుల్లారెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఏపీ స్టేట్ ఎనర్జీ ఎఫిషియన్సీ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండీ, సీఈవో సహా ఏపీ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ సీఈవోగానూ పుల్లారెడ్డి కొనసాగనున్నారు. ఏపీ జెన్‌కో ప్రస్తుత ఎండీ ఎస్.నాగలక్ష్మి 180 రోజులు సెలవు పెట్టడంతో మిగతా .. 2లో..

**కట్టు కథలకు భయపడి**

## లొంగిపోయే వ్యక్తిని కాదు

**భట్టి విక్రమార్క**



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వ ఆస్తులు, ఆత్మను కాపాడటమే తన లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆస్తుల సంపాదన కోసమో.. వ్యాపారాన్ని విస్తరించుకునేందుకో రాజకీయాల్లోకి రాలేదని చెప్పారు. నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో ఓ పత్రికలో అడ్డగోలు రాతలు రాశారన్నారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "రాష్ట్ర ఆస్తులు, వనరులను సంరక్షించి పేదలకు సమానంగా పంచడమే నా లక్ష్యం. సింగరేణి సంస్థ.. నైనీ బొగ్గు బ్లాక్ టెండర్లను పిలిచింది. దీనిపై కట్టుకథ, పిట్టకథలు అల్లి ప్రజలను మభ్యపెట్టేలా కథనం రాశారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారమే టెండర్లు పిలవాలని మిగతా .. 2లో..

**భారత్‌లో ఏఐ సేవలకు**

## అమెరికన్లు ఎందుకు చెల్లిస్తున్నారు?

**ట్రంప్ సలహాదారు**



**విశ్వం వాయిస్ న్యూస్ :** భారత్ వంటి ఇతర దేశాల్లో కృత్రిమ మేధ సేవల కోసం అమెరికన్ వనరులను ఉపయోగించడాన్ని ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో విమర్శించారు. చాట్‌జీపీటీ వంటి ప్లాట్‌ఫామ్‌లు అమెరికా భూభాగంపై ఇక్కడి విద్యుత్తును ఉపయోగించి పనిచేస్తున్నాయని.. కానీ, భారత్ వంటి దేశాల్లో పెద్ద సంఖ్యలో వినియోగదారులకు సేవలందిస్తున్నాయని పేర్కొన్నారు. ఓ అమెరికన్ ఛానల్‌లో వైట్ హౌస్ మాజీ ప్రధాన వ్యూహకర్త స్టీవ్ బానన్‌తో జరిగిన ఇంటర్వ్యూలో నవారో ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్‌లో ఏఐ సేవల కోసం అమెరికన్లు ఎందుకు డబ్బులు చెల్లిస్తున్నారు? చాట్‌జీపీటీ అమెరికా గడ్డపై పనిచేస్తోంది. ఇక్కడి విద్యుత్తును ఉపయోగిస్తోంది. కానీ, భారత్, చైనా ఇలా ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాల్లో పెద్దఎత్తున వినియోగదారులకు సేవలు అందిస్తోంది" అని నవారో వ్యాఖ్యానించారు. అదే విధంగా అమెరికాలో వ్యవసాయ భూముల కొనుగోళ్లపై కూడా ఆయన ఆందోళన మిగతా .. 2లో..

**బ్రిటీషర్ల కంటే ఎక్కువ ప్రమాదం**

# భాజాపాతోనే..

**తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి**




**ఖమ్మం, విశ్వం వాయిస్ న్యూస్ :** కమ్యూనిస్టు మిత్రులను స్ఫూర్తిగా తీసుకొని గత అసెంబ్లీ ఎన్నికల్లో పోరాడి.. పాశవికంగా వ్యవహరించిన ప్రభుత్వాలను పడగొట్టామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న పాశవిక శక్తులను ఓడించడానికి ప్రతిజ్ఞ చేయాల్సిన అవసరముందన్నారు. సీపీఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలు ఖమ్మంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఖమ్మంలోని ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, సీపీఐ అగ్రనేతలు హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన సీపీఐ శ్రేణులతో ఖమ్మం నగరం ఎరుపెక్కింది. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "కాంగ్రెస్, కమ్యూనిస్టు సోదరులు కొట్లాడితేనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. దున్నేవాడిదే భూమి అని కమ్యూనిస్టు పార్టీ నినాదం ఇస్తే.. దానికి చట్టరూపం కల్పించింది కాంగ్రెస్ సర్కారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చింది. రజాకార్లకు, నిజాంకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాడారు. ఆనాడు జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో 4 వేల మంది వీరులు అమరులయ్యారు. మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా ఎర్రజెండా తలెత్తి నిలబడుతుంది. కమ్యూనిస్టుల కంచుకోట ఖమ్మంలో ఈ సభ జరగడం హర్షణీయం. బ్రిటీషర్ల కంటే ఎక్కువ ప్రమాదం భాజపాతోనే. భాజపా అంటే మిగతా .. 2లో..

**నేతలారా.. ఏం జరగబోతోందో**

## ఇప్పటికైనా గుర్తించండి

**మాజీ ఎంపీ విజయసాయి**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఎక్స్‌లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "అమ్ముడుపోయిన కోటరీల మధ్య బందీలుగా ఉన్న ఓ ప్రజా నాయకులారా ఆలోచించుకోండి. భవిష్యత్తులో ఇక్కడ మీకూ ఏం జరగబోతోందో ఇప్పటికైనా గుర్తించండి. వెనిజువెలాలో భారీ ప్రజాదరణతో ఎన్నికైన తర్వాత.. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, ఇంటెలిజెన్స్ అధిపతులు చుట్టూ ఉన్నా.. మిసైళ్లు, యుద్ధ విమానాలు, భారీ సైన్యం ఎంత ఉన్నా.. ఆ దేశ అధ్యక్షుడిని, మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## రౌడీయిజం చేస్తామంటే కుదరదు.. ఇక్కడ ఉన్నది సీబీఎన్

700 అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నాం. ఉగాది రోజున మరో 5లక్షల గృహప్రవేశాలు ఉంటాయి. ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలను అమలు చేస్తున్నాం. మన పూర్వీకులు ఇచ్చిన భూమికి.. గత పాలకులు ఫొటోలు పెట్టుకున్నారు. ఎక్కడికి వెళ్లినా 80 శాతం ఫిర్యాదులు భూములపైనే వస్తున్నాయి. గత ప్రభుత్వంలో రూ.700 కోట్లు ఖర్చు పెట్టి సర్వే రాళ్లపై వాళ్ల ఫొటోలు వేయించుకున్నారు. ఉద్యోగుల బకాయిలు చెల్లించి నిజమైన సంక్రాంతి కానుక ఇచ్చాం. దేశంలోకి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం రాష్ట్రానికి వచ్చాయి. ప్రధాని మోదీ నాయకత్వానికి పూర్తిగా సహకరిస్తూ కీలకపాత్ర పోషిస్తున్నాం.

**తెదేపా పని అయిపోయిందన్న ప్రతి ఒక్కరి పని అయిపోయింది**

ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదు. దేశం, రాష్ట్రం బాగుండాలనే కోరుకున్నాం. నన్ను నడిపిస్తున్న తెదేపా కుటుంబసభ్యులకు ధన్యవాదాలు. గొంతుమీద కత్తిపెట్టి పార్టీని విడిచిపెట్టమంటే.. ప్రాణాలు వదిలే కార్యకర్తలు ఉన్నారు. తెదేపా పని అయిపోయిందన్న ప్రతి ఒక్కరి పని అయిపోయింది. శాంతిభద్రతలు బాగుంటేనే రాష్ట్రం ప్రశాంతంగా ఉంటుంది. నాపై దాడి జరిగినా భయపడకుండా ప్రజలు సురక్షితంగా ఉండాలని పోరాటం చేశా. రౌడీలకు రాష్ట్రంలో చోటు లేదని చెప్పిన పార్టీ తెదేపా. కొంతమంది రాజకీయ పార్టీల ముసుగులో రౌడీయిజం చేస్తున్నారు. రాష్ట్రంలో రౌడీయిజం చేస్తామంటే ఊరుకోం. ఇక్కడ ఉన్నది ఎన్డీఏ ప్రభుత్వం.. సీబీఎన్ అని గుర్తుంచుకోవాలి. కక్ష సాధించుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదు. ఈ రాష్ట్రం ఏమవుతుందన్న వాళ్లకు 18 నెలల్లో సమాధానం చెప్పాం.

**ఇంగితం లేకుండా జగన్ వ్యాఖ్యలు**

అవినీతి సొమ్ముతో మీడియా సంస్థ పెట్టిన పార్టీతో పోరాడాల్సి రావడం మన దౌర్భాగ్యం. క్రెడిట్ చోరీ అంటూ గ్రీన్ కో, భోగాపురం ఎయిర్‌పోర్టుపై సొంత మీడియాలో విషం కక్కుతున్నారు. ల్యాండ్, శాండ్, వైన్ వైకాపా క్రెడిట్. సైబరాబాద్, అమరావతి, కియా, భోగాపురం ఎయిర్‌పోర్ట్ మన క్రెడిట్. రెండింటికీ పొంతనే లేనప్పుడు క్రెడిట్ చోరీకి అవకాశం ఎక్కడుంది? సీఎం ఎక్కడుంటే అక్కడ రాజధాని అంటూ ఇంగితం లేకుండా జగన్ మాట్లాడుతున్నారు. బెంగళూరు, ఇడుపులపాయలో ఉంటే అది రాజధాని అవుతుందా?మూడు ముక్కలాటను ప్రజలు నమ్మలేదు కాబట్టే మూడు ప్రాంతాల్లో విజయం అందించారు. ఏపీ రాజధాని అమరావతి అని సగర్వంగా నినదిద్దాం" అని చంద్రబాబు అన్నారు.

**'మహా జంగిల్ రాజ్'కు**

## ముగింపు పలుకుతాం : ప్రధాని మోదీ

కావాలన్నారు. బెంగాల్‌లో తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను ఆపుతామని.. అక్రమ వలసదారులను బెంగాల్ నుంచి తరిమికొడతామని హామీ ఇచ్చారు.

డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే మహిళలకు భద్రత

బెంగాల్‌లోని బహిరంగ ప్రదేశాలు, విద్యాసంస్థల్లో మహిళలపై లైంగిక వేధింపుల ఘటనలు తరచుగా వెలుగులోకి వస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే రాష్ట్రంలో మహిళలకు, చిన్నారులకు భద్రత అవసరమని పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం మాత్రమే ప్రజలకు రక్షణ, న్యాయం అందిస్తుందని అన్నారు.

## ఎవరినీ బాధ పెట్టాలనుకోలేదు..: ఏఆర్ రెహమాన్

ఎల్లప్పుడూ దేశ సంస్కృతిని అనుసంధానించేందుకు, వేడుకగా చేసుకునేందుకు, గౌరవించేందుకు ఒక మార్గంగా ఉందని తెలిపారు. "భారత్ నాకు స్ఫూర్తి. ఈ దేశం నా గురువు, ఇల్లు కూడా. భారతీయుడిగా ఉండటం అదృష్టంగా భావిస్తున్నాను. నా భావాలను స్వేచ్ఛగా ప్రకటించే, భిన్న స్వరాలతో పనిచేసే అవకాశాన్ని ఈ దేశం కల్పించింది. కొన్నిసార్లు ఒకరి ఉద్దేశాలను ఇతరులు తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉందని తెలుసుకున్నాను. సంగీతం ద్వారా ఉత్తేజపరచడం, గౌరవించడం, సేవ చేయడమే నా లక్ష్యం. ఎప్పుడూ ఎవరికీ బాధ కలిగించాలని కోరుకోలేదు. నా నిజాయతీని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను.

బాలీవుడ్‌పై రెహమాన్ కామెంట్స్.. స్పందించిన ప్రముఖులు

వేవ్స్ సమిట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఎదుట ప్రదర్శించిన 'ఝూలా' సంగీతం నుంచి.. యువ నాగా సంగీతకారులతో కలసి పనిచేయడం వరకు, దేశంలో మొట్టమొదటి మల్టీకల్చరల్ వర్చువల్ బ్యాండ్‌ను సృష్టించడం నుంచి.. హాన్స్ జిమ్మర్‌తో కలసి 'రామాయణం' సినిమాకు సంగీతం అందించడం వరకు.. ప్రతి ప్రయాణం నా లక్ష్యాలను బలపర్చింది" అని ఏఆర్ రెహమాన్ పేర్కొన్నారు.

అసలేం జరిగింది?

రెహమాన్ ఇటీవల ఓ మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో "బాలీవుడ్‌లో తమిళ్ లేదా మహారాష్ట్రేతరులపై పక్షపాతం ఉంటుందా?" అని ప్రశ్నించగా.. వ్యక్తిగతంగా తానెప్పుడూ ఎలాంటి వివక్షను ఎదుర్కొలేదని తెలిపారు. "ఎనిమిదేళ్లుగా ఇండస్ట్రీలో 'పవర్ షిఫ్ట్' నెలకొంది. సృజనాత్మకత లేని వారే కీలకంగా వ్యవహరిస్తున్నారు. దీనికి మతపరమైన అంశం ఓ కారణమై ఉండొచ్చు. అది నాకు నేరుగా ఎదురుకాలేదు గానీ.. గుసగుసలు వినిపించాయి. నేను పని కోసం వెతకను. చిత్తశుద్ధి ఉంటే పనే మన వద్దకు వస్తుందని విశ్వసిస్తా" అని రెహమాన్ అన్నారు.

## 25న తిరుమలలో రథసప్తమి

వెలుగు ప్రసాదించాడని వేదాల ద్వారా తెలుస్తోంది. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని భారీ సంఖ్యలో తిరుమశ్రీలకు వచ్చే భక్తుల కోసం తితిదే విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఆలయంలో నిర్వహించే కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను తితిదే రద్దు చేసింది. సుప్రభాతం, తోమాల, అర్చన ఏకాంతంగా నిర్వహిస్తారు.

వాహన సేవల వివరాలు

ఉదయం 5.30 నుంచి 8 గంటల వరకు – సూర్యప్రభ వాహనం
ఉదయం 9 నుంచి 10 గంటల వరకు – చిన్నశేష వాహనం
ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు – గరుడ వాహనం
మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు -- హనుమంత వాహనం
మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు -- చక్రస్నానం
సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు -- కల్పవృక్ష వాహనం
సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు -- సర్వభూపాల వాహనం
రాత్రి 8 నుంచి 9 గంటల వరకు -- చంద్రప్రభ వాహనం

**కట్టు కథలకు భయపడి**

## లొంగిపోయే వ్యక్తిని కాదు

సింగరేణి సంస్థకు సూచించాం. నేను వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి సన్నిహితుడిని కాబట్టి.. ఆయనపై ఉన్న కోపం నామీద చూపిస్తున్నారు. ఆ పత్రికలో వచ్చిన కథనం వెనుక రాజకీయ ఉద్దేశం ఏమిటో తెలిశాక పూర్తి వివరాలు వెల్లడిస్తా. గద్దలు, దోపిడీదారులు, వ్యవస్థీకృత నేరగాళ్ల నుంచి తెలంగాణ ఆస్తులను కాపాడతాను. ఒకరి వ్యక్తిత్వాన్ని హననం చేసే కథనాలు రాసే అధికారం ఎవరికీ లేదు. నాయకుల మధ్య విభేదాలు సృష్టించేందుకు కట్టుకథలు రాశారు. దీనికి భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదు. సింగరేణి ప్రజల ఆస్తి.. బొగ్గుగనులు ప్రజల ఆత్మగౌరవం. పదవుల కోసం కాదు.. ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చాను. టెండర్లను పిలిచింది సింగరేణి సంస్థే.. మంత్రి కాదు. క్లిష్ట ప్రాంతాల్లో గనులున్నందున ఫీల్డ్ విజిట్ నిబంధన తప్పనిసరి. ఇలాంటి నిబంధనలు కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోనూ ఉన్నాయి. ఓ ఛానల్ కథనంలో నా పేరును అనవసరంగా తీసుకువచ్చారు. మీడియా సంస్థల మధ్య ఉన్న విషయాల్లోకి ప్రజాప్రతినిధులను లాగొద్దు. వ్యక్తిగత వ్యవహారాల జోలికి వెళ్లడం తగదు" అని భట్టి విక్రమార్క అన్నారు.

**తిరుమలకు సినీ నిర్మాత**

## బండ్ల గణేశ్ పాదయాత్ర

చంద్రబాబు మళ్లీ అఖండ విజయంతో పూర్వ వైభవాన్ని సాధించుకున్నారు. ఇటీవలే కేసులన్నీ కొట్టేశారు. దీంతో నా మనసు కుదుటపడింది. నా కుటుంబం మొక్కు గుర్తు తెచ్చుకుంది. అందుకే అమ్మానాన్నల ఆశీర్వాదాలతో షాద్‌నగర్‌లోని మా ఇంటి గడప ముందు కొబ్బరికాయ కొట్టి పాదయాత్ర ప్రారంభిస్తాను. ఆ శ్రీనివాసుని అనుగ్రహంతో కొండకు చేరి దర్శనం చేసుకుంటాను. ఇది రాజకీయ యాత్ర కాదు. నా మనోవేదన తీర్చిన, నా కోరిక నెరవేర్చిన, నా మాట ఆలకించిన ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామికి నా మొక్కుబడి చెల్లింపు" అని బండ్ల గణేశ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

**ఏపీ జెన్‌కో ఎండీగా**

## పొగాకు పుల్లారెడ్డి

పుల్లారెడ్డికి బాధ్యతలు అప్పగించారు. సెలవులు ముగిసిన అనంతరం ఏపీజెన్‌కో ఎండీగా ఎస్ .నాగలక్ష్మి కొనసాగుతారని ఆదేశాల్లో స్పష్టం చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

**నేతల్లారా.. ఏం జరగబోతోందో**

## ఇప్పటికైనా గుర్తించండి

అతడి భార్యని ప్రెసిడెన్షియల్ ప్యాలెస్ నుంచి అమెరికా ఎలాంటి ప్రతిఘటనా లేకుండా తీసుకెళ్లిందంటే కారణం ఏమిటి? వారంతా అమ్ముడు పోవటమే కదా!' అని పేర్కొన్నారు. విజయసాయి వ్యాఖ్యలపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**భారత్‌లో ఏఐ సేవలకు**

## అమెరికన్లు ఎందుకు చెల్లిస్తున్నారు?

వ్యక్తం చేశారు. విదేశీ సంస్థలు స్థానిక వ్యవసాయ భూములను వాస్తవ ధర కంటే పది రెట్లు ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నాయని ఆరోపించారు. ఇటువంటి ధోరణులు అమెరికాలో ఆహార ధరల పెంపునకు కారణం కావొచ్చన్నారు.

'చైనా, రష్యాలు పండగ చేసుకుంటున్నాయి'.. ట్రంప్ సుంకాలపై ఈయూ ఖండన

అమెరికాతో వాణిజ్యం, రష్యాతో కొనసాగిస్తున్న విధానాలపై భారత్‌ను లక్ష్యంగా చేసుకుని నవారో గతంలోనూ పలు సందర్భాల్లో విమర్శలు గుప్పించారు. భారత్ అత్యధిక సుంకాలు విధించడం వల్ల అమెరికాలో ఉద్యోగావకాశాలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. లాభం కోసమే ఆ దేశం రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందని, ఉక్రెయిన్‌తో మాస్కో చేస్తున్న యుద్ధాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. అయితే, భారత్ ఈ వ్యాఖ్యలను కొట్టిపారేసింది. రష్యా నుంచి తాము చమురు కొనుగోలు చేస్తోంది కేవలం ఇంధన భద్రత కోసమేనని పేర్కొంది.

**బ్రిటీషర్ల కంటే ఎక్కువ ప్రమాదం**

## భాజాపాతోనే..

బ్రిటీష్ జనతా పార్టీ. విభజించు, పాలించు, పేదవాళ్లను అణగదొక్కాలని బ్రిటీషర్ల నుంచి వచ్చిన ఆలోచనతోనే... ఇవాళ మనల్ని అణచివేయాలని చూస్తోంది. ఆనాడు కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీ కలిసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొస్తే.. ఇవాళ ఆ పథకాన్ని రద్దు చేశారు. నరేంద్ర మోదీ కార్పొరేట్ కంపెనీల చేతిలో కీలుబొమ్మగా మారి ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచి.. మల్టీ నేషనల్ కంపెనీలకు మన హక్కులను తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఉపాధి హామీ పథకం రద్దుతో మళ్లీ వలసలు మొదలవుతాయి. రాజ్యాంగాన్ని సమూలంగా మార్చడానికి, పేదల హక్కులు కొల్లగొట్టడానికి భాజపా 400 సీట్లు అడిగింది. కానీ, రాహుల్ గాంధీ, కమ్యూనిస్టులు ప్రజల దగ్గరకు వెళ్లి చెప్పడంతో.. 240 సీట్ల వద్దే ఆ పార్టీ ఆగింది. రాజ్యాంగాన్ని దెబ్బ తీసేందుకు మళ్లీ ఎస్ఐఆర్ తీసుకొచ్చారు. ఎస్ఐఆర్ ద్వారా పేదల ఓటు హక్కును కేంద్రం రద్దు చేస్తోంది" అని సీఎం ఆరోపించారు.

# రాక రాక విశాఖకు రాహుల్... టూర్ ఇంట్రెస్టింగ్



కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ విశాఖ టూర్ కి వస్తున్నారు. ఆయన లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు అయిన తరువాత విశాఖకు రావడం ఇదే తొలిసారి. ఆ మాటకు వస్తే 2022 తరువాత రాహుల్ గాంధీ ఏపీకి కూడా వచ్చింది లేదు. ఇక అప్పట్లో భారత్ జోడో యాత్ర పేరుతో రాహుల్ దేశమంతా పర్యటించారు. అందులో భాగంగా ఆయన అనంతపురం కర్నూలు జిల్లాలో కొంత భాగంలో పాదయాత్ర చేశారు. ఇక రాహుల్ గాంధీ గాడచిన మూడున్నరేళ్ళలో ఏపీ వైపు చూసింది లేదు, అదిగో ఇదిగో అని అంటున్నారు కానీ రావడం లేదు అని ప్రచారంలో ఉంది.

**స్టీల్ ప్లాంట్ విషయంలో :**

విశాఖ ఉక్కు కర్మాగారం బలిపీఠం మీద ఉందని అంటున్నారు. 2021 జనవరి నెలాఖరులో ఈ ప్లాంట్ లో పెట్టుబడులు నూరు శాతం ఉప సంహరించాలని కేంద్ర ఆర్థిక శాఖ కేబినెట్ కమిటీ నిర్ణయించింది అని చెబుతున్నారు. ఆ తరువాత నుంచి స్టీల్ ప్లాంట్ విషయంలో ఆందోళనలు పెద్ద ఎత్తున సాగుతున్నాయి. అయిదేళ్ళు దాటుతోంది, ప్లాంట్ ని ప్రైవేట్ పరం చేయమని చెబుతున్నారు కానీ ఆనాడి కేబినెట్ తీర్మానాన్ని వెనక్కి తీసుకోవడం జరగలేదని గుర్తు చేస్తున్నారు. దాంతో వామపక్షాలు ప్రజా సంఘాలు అన్నీ కలసి ఆందోళన చేస్తున్నాయి. కాంగ్రెస్ కూడా ఈ ఆందోళనలో కీలకం అవుతుందని రాహుల్ గాంధీ స్వయంగా విశాఖ వచ్చి భారీ బహిరంగ సభ నిర్వహిస్తారని చెప్పుకున్నారు కానీ అది ఇప్పటిదాకా జరగలేదు, ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ విశాఖ వస్తున్నారు అన్న వార్తలు అయితే చర్చనీయాంశంగా మారాయి.

**అధికారిక పర్యటన :** అయితే రాహుల్ గాంధీ విశాఖ వస్తున్నది అధికారిక పర్యటనలో భాగంగా అని అంటున్నారు. ఆయన ఈ నెల 19 నుంచి మూడు రోజుల పాటు విశాఖలో పర్యటిస్తున్నారు అని చెబుతున్నారు. కేంద్ర పార్లమెంటరీ రక్షణ కమిటీ విశాఖలో మూడు రోజుల పాటు పర్యటించనుంది. ఆ కమిటీలో మొత్తం ఎంపీలు వస్తున్నారు. రాధా మోహన్ నేతృత్వంలో విశాఖ వస్తున్న ఈ బృందంలో రాహుల్ గాంధీ కూడా ఉన్నారని అధికార వర్గాలు తెలిపాయి. విశాఖలో పరిశీలన : ఇక కేంద్ర కేంద్ర పార్లమెంటరీ రక్షణ కమిటీ విశాఖలో మూడు రోజుల పర్యటనలో అనేక కేంద్ర ప్రభుత్వ సంస్థలను సందర్శిస్తుంది అని భోగట్టా. విశాఖలో పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వ రక్షణ రంగ సంస్థలు ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి డీఆర్డీ అలాగే ఎనచవతీతీచస్ టీఎల్ వంటివి ఉన్నాయి. వీటిలో రక్షణ పరమైన అంశాలను కేంద్ర కమిటీ పరిశీలిస్తుంది అని చెబుతున్నారు. అలాగే విశాఖలో అతి పెద్ద తీర ప్రాంతం ఉంది. కోస్ట్ గార్డు పరిధిలోని ఈ ప్రాంతం భద్రత కూడా కేంద్రానికి ఎంతో అవసరం. కేంద్రం నిఘాలో ఉంటుంది. దాంతో అక్కడ భద్రతకు తీసుకుంటున్న చర్యలను కూడా ఈ కమిటీ పరిశీలిస్తుంది అని అంటున్నారు.

**స్టీల్ ప్లాంట్ సందర్శన :** కేంద్ర పార్లమెంటరీ రక్షణ కమిటీతో కలిసి వస్తున్న రాహుల్ గాంధీ అనధికార కార్యక్రమాలలో పాల్గొంటారా అన్నది చర్చగా ఉంది. ఆయన రాక కోసం అయితే స్టీల్ ప్లాంట్ ఎదురుచూస్తోంది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ మీద రాహుల్ పార్లమెంట్ లో గళమెత్తాలని అంతా కోరుతున్నారు. అయితే రాహుల్ వస్తున్నది కాంగ్రెస్ నేత హోదాలో కాదని అధికారిక కార్యక్రమం అని చెబుతున్నారు. కానీ రాహుల్ గాంధీ స్థానికంగా కాంగ్రెస్ నేతలను కూడా కల్సుతారని అంటున్నారు. అలాగే ఉక్కు ఉద్యమ కారులు కూడా ఆయనతో భేటీ అయి వినతిపత్రం అందిస్తారు అని చెబుతున్నారు కేంద్రంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్ గాంధీ ఉన్నారు కాబట్టి ఆయన ద్వారా ఉక్కు పోరాటాన్ని మరింతగా జాతీయ స్థాయిలో చర్చకు పెట్టాలని చూస్తున్నారు. ఏది ఏమైనా చాలా కాలానికి రాహుల్ విశాఖ రావడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు అయితే ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.

# సచివాలయ సిబ్బంది ఫేస్ చూపించాల్సిందే..!

ఏపీలో గ్రామ వార్డు సచివాలయాలలో పనిచేసే లక్షా పాతిక వేల మంది సిబ్బంది పనితీరుని పూర్తిగా మధింపు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. వారి సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని చూస్తోంది. అలసత్వం నిర్లక్ష్యం ఉదాశీనత వంటివి ఎక్కడా లేకుండా రాకుండా చూసేందుకు గట్టి చర్యలను తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో సచివాలయ సిబ్బందికి షాక్ ఇచ్చేలా కొత్త విధానాన్ని అమలు చేస్తోంది మాన్యువల్ గా హాజరు పట్టీతో ఇదివరకు జరిగినది అంతా గతం అని గుర్తు చేస్తూ ఇపుడు ఫేస్ రికగ్నిషన్ యాప్ ని ప్రవేశపెడుతోంది.

**యాప్ లోనే హాజరు :**

సచివాలయ సిబ్బంది ఎన్నింటికి వస్తున్నారు, ఎన్నింటి వరకూ ఉంటున్నారు, ఏమేమి విధులు నిర్వహిస్తున్నారు అన్నది కూడా ప్రత్యేకంగా మోనిటరింగ్ చేయనున్నారు. దాని కంటే ముందు ఆఫీసుకు వచ్చే సమయం వెళ్ళే సమయం ఈ రెండూ కూడా ఫేస్ రికగ్నిషన్ యాప్ ద్వారానే జరగాలని కచ్చితమైన ఆదేశాలను జారీ చేసింది. వెల్లువెత్తిన ఫిర్యాదులతో : సచివాలయ వ్యవస్థను గత వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కానీ వారి మీద పర్యవేక్షణ పనితీరు విషయంలో మోనిటరింగ్ వంటి వాటిని పెద్దగా పట్టించుకోలేదు అన్న విమర్శలు ఉన్నాయి. దాంతో చాలా మంది ఇది అలుసుగా తీసుకుని ఆఫీసులలో సరైన టైం లలో ఉండడం లేదు అని ఫిర్యాదులు ఉన్నాయి. సచివాలయాలతోనే పని చేయించాలని పథకాలు కానీ అభివృద్ధి కానీ ఏ పని అయినా అక్కడ నుంచే జరిపించాలని ప్రభుత్వం చూస్తున్న నేపథ్యంలో జనాలు ఎక్కి గుమ్మం దిగి గుమ్మంగా ఉందని సిబ్బంది అయితే టైం కి ఉండడం లేదని ఆరోపణలు ఫిర్యాదులు వెళ్తున్నాయి. దాంతో ప్రభుత్వం ఇక మీదట కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది.

**హాజరు అతి ముఖ్యం :**

ఎవరైనా ఫేస్ రికగ్నిషన్ యాప్ ద్వారా హాజరు వేసుకోకపోతే దానిని క్రమశిక్షణ చర్యగానే భావిస్తారు అని అంటున్నారు. అంతే కాకుండా ఆఫీసు వేళలను తప్పనిసరిగా పాటించాలని కూడా ఆదేశించారు. ఎవరైనా లేట్ గా వచ్చినా లేక విధులకు డుమ్మా కొట్టినా ఇక మీదట ఉపేక్షించేది లేదని కూడా స్పష్టం చేస్తున్నారు. ఫీల్డ్ మీద వర్క్ ఉన్న వారికి ప్రస్తుతం ఫేస్ రికగ్నిషన్ యాప్ నుంచి కొంత మినహాయింపు ఇచ్చినా రానున్న రోజులలో అందరూ కూడా యాప్ ని ఫాలో కావాల్సిందే అని ఆదేశిస్తున్నారు.

**పర్యవేక్షణ పక్కా :**

గ్రామాలలో అయితే పంచాయతీ స్థాయి అధికారులు వార్డులలో అయితే మున్సిపాలిటీ కార్పోరేషన్ స్థాయి అధికారులు తమ పరిధిలోని సచివాలయంలో సిబ్బంది పని తీరు వారి విధులను పూర్తిగా సమీక్షిస్తారు అని అంటున్నారు. అదే విధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ఏ మాత్రం అలసత్వం లేకుండా చేసేలా కూడా చర్యలు తీసుకుంటారు అని అంటున్నారు. ఈ యాప్ తో పాటు మోనిటరింగ్ సిస్టం ని అమలు చేయడం ద్వార గ్రామ వార్డు సచివాలయాలలో పనితీరుని మరింత సమర్ధంగా పారదర్శకంగా అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది అని చెబుతున్నారు.

# ఎడిటర్ వాయిస్

## ఏపీ టు హైదరాబాద్

### తిరుగుప్రయాణం నరకం

సంక్రాంతి సెలవులు ముగియడంతో నగరవాసులు తిరిగి హైదరాబాద్ బాట పట్టారు. పల్లెల్లో పండగ జరుపుకుని తిరుగు ప్రయాణమైన జనంతో జాతీయ రహదారులు కిక్కిరిసిపోయాయి. ముఖ్యంగా విజయవాడ-హైదరాబాద్ హైవేపై వాహనాల రద్దీ రికార్డు స్థాయిలో పెరగడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ క్రమంలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు.. పోలీసులు చేపట్టిన చర్యలు ట్రాఫిక్ రద్దీని తగ్గించలేకపోతున్నాయి.. కనుమ పండగ ముగియడంతో భాగ్యనగరవాసులు తిరుగు ప్రయాణమయ్యారు. సంక్రాంతి సంబరాల కోసం సొంతూళ్లకు వెళ్లిన లక్షలాది మంది ఒక్కసారిగా హైదరాబాద్ వైపు కదలడంతో జాతీయ రహదారులు వాహన సముద్రాన్ని తలపిస్తున్నాయి. ముఖ్యంగా విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి మరియు అద్దంకి-నార్కట్‌పల్లి రహదారులపై రద్దీ అదుపు తప్పింది.

స్తంభించిన రహదారులు.. నత్తనడకన వాహనాలు విజయవాడ వైపు నుంచి వచ్చే వాహనాలతో గుంటుపల్లి, ఇబ్రహీంపట్నం రింగ్ రోడ్డు ప్రాంతాలు పూర్తిగా స్తంభించిపోయాయి. కేవలం 5 కిలోమీటర్ల దూరం ప్రయాణించడానికి వాహనదారులకు దాదాపు గంటన్నర సమయం పట్టిందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పొందుగుల బ్రిడ్జి, దామరచర్ల, మిర్యాలగూడ, చిట్యాల, చౌటుప్పల్ వంటి ప్రధాన కూడళ్ల వద్ద కార్లు, బస్సులు కిలోమీటర్ల మేర బారులు తీరాయి. పంతంగి, కొర్లపహాడ్ , కీసర టోల్‌ప్లాజాల వద్ద ఫాస్టాగ్ స్కానింగ్‌లో సాంకేతిక ఆలస్యం కావడంతో వాహనాలు గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చింది. కీసర టోల్‌ప్లాజా వద్ద ఒక్క రోజే దాదాపు 20 వేల వాహనాలు రాకపోకలు సాగించినట్లు అధికారులు వెల్లడించారు.

రంగంలోకి పోలీసులు: భారీగా దారి మళ్లింపులు ట్రాఫిక్ ఉధృతిని గమనించిన పోలీసులు అప్రమత్తమై పలు చోట్ల వాహనాలను దారి మళ్లించారు. రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సూచించారు. విజయవాడ నుంచి వచ్చే వాహనాలను కోదాడ వద్దే మళ్లిస్తున్నారు. భారీ వాహనాలను కోదాడ , హుజూర్‌నగర్ , మిర్యాలగూడ మార్గంలో పంపిస్తున్నారు. అద్దంకి నార్కట్‌పల్లి రోడ్డుపై వచ్చే వాహనాలను మిర్యాలగూడ వద్ద మళ్లిస్తున్నారు. మిర్యాలగూడ , హాలియా , మల్లేపల్లి మీదుగా హైదరాబాద్‌కు మళ్లిస్తున్నారు. పరిస్థితిని బట్టి చిట్యాల నుంచి భువనగిరి వైపు మళ్లిస్తున్నారు. డ్రోన్‌లు, సీసీ కెమెరాలతో ట్రాఫిక్ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు..

గంటన్నరలో 5 కిలోమీటర్లు గుంటుపల్లి నుంచి ఇబ్రహీంపట్నం రింగ్ కూడలి వరకు కేవలం 5 కిలోమీటర్ల దూరాన్ని దాటేందుకు గంటన్నర సమయం పట్టింది. రింగ్ కూడలిలో హైదరాబాద్ వైపు వెళ్లేవారు, మైలవరం--తిరువూరు వైపు మలుపు తిరిగేవారు కలవడంతో రద్దీ ఉధృతమైంది. గొల్లపూడి నుంచి నందిగామ వరకు సరైన సర్వీస్ రోడ్లు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కీసర, నందిగామలోనూ అదే పరిస్థితి కంచికచర్ల మండలం కీసర టోల్‌ప్లాజా వద్ద ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు సుమారు 20 వేల వాహనాలు రాకపోకలు సాగించినట్లు అధికారులు తెలిపారు. ఎనిమిది కౌంటర్లు తెరిచినా ఫాస్టాగ్ స్కానింగ్ ఆలస్యం వల్ల వాహనాలు బారులు తీరాయి. నందిగామ వై జంక్షన్ వద్ద సర్వీస్ రోడ్డు మీదుగా వాహనాలు వెళ్లడంతో ఆలస్యం తప్పలేదు. రద్దీ ఎక్కువైన సమయంలో ఫ్లైఓవర్‌పై కార్లకే అనుమతి ఇచ్చారు.

పోలీసుల కట్టుదిట్టమైన చర్యలు సాయంత్రం 5 నుంచి రాత్రి 7 గంటల మధ్య ట్రాఫిక్ అత్యధికంగా ఉండటంతో కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి వచ్చే భారీ వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఉన్నతాధికారులు నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అవసరమైన చోట స్టాపర్లు, వేగ



నియంత్రికలు ఏర్పాటు చేసి వాహనాలు సాఫీగా సాగేలా చర్యలు చేపట్టారు. సంక్రాంతి సంబరాల అనంతరం తిరుగు ప్రయాణాల ప్రభావంతో విజయవాడ--హైదరాబాద్ జాతీయ రహదారిపై రద్దీ తారాస్థాయికి చేరింది. పోలీసుల సమన్వయ చర్యలతో పరిస్థితి క్రమంగా అదుపులోకి వస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# క్రైం వాయిస్

### అనుమానాస్పద స్థితిలో

## ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల మృతి



**పీలేరు గ్రామీణం, విశ్వం వాయిస్ న్యూస్ :** సంక్రాంతి సెలవులకు స్వగ్రామానికి వచ్చిన ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన అన్నమయ్య జిల్లా కంభంవారిపల్లె మండలంలో కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బండవంటిపల్లెకి చెందిన ఆరుగురు యువకులు శనివారం మద్యం తాగేందుకు గ్రామశివారుకు వెళ్లారు. ఈ క్రమంలో ఇద్దరు యువకులు మణి (35), పుష్పరాజ్ (27) అస్వస్థతకు గురయ్యారు. అనంతరం వీరిని పీలేరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మణి చెన్నైలో, పుష్పరాజ్ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. మణికి భార్య, కుమారుడు ఉన్నారు. పుష్పరాజ్‌కి ఇంకా వివాహం కాలేదు. కుటుంబసభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## రూ.5 వేలతో ఆశపెట్టి.. రూ.2.9 కోట్లు స్వాహా

### ఐటీ ఉద్యోగిని మోసగించిన సైబర్ నేరగాళ్లు



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెడితే 300 శాతం లాభం వస్తుందని ఆశపెట్టిన సైబర్ నేరగాళ్లు.. ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నుంచి రూ.2.9 కోట్లు కొట్టేశారు. తొలిసారి పెట్టుబడికి అదనంగా రూ.5 వేలు ఇవ్వడంతో.. నిజంగానే లాభాలు వస్తాయని నమ్మిన ఉద్యోగి అప్పులు చేసి పలు దఫాలుగా డబ్బు బదిలీ చేశారు. చివరకు మోసపోయినట్లు గ్రహించి సైబరాబాద్ సైబర్‌క్రైమ్ ఠాణాలో ఫిర్యాదివ్వగా కేసు నమోదైంది. హైదరాబాద్ శేరిలింగంపల్లికి చెందిన ఐటీ నిపుణుడి(45)కి గతేడాది నవంబరు 12న వాట్సప్‌లో ఒక వెబ్‌లింక్ వచ్చింది. స్టాక్ మార్కెట్లో పెట్టుబడులకు సలహాలిస్తామని లింకులో ఉంది. లింకును క్లిక్ చేసి వాట్సప్ గ్రూపులో చేరారు. అనిల్ గోయల్ అనే వ్యక్తి ఈయన్ను పరిచయం చేసుకున్నాడు. షేర్ల గురించి సలహాలు తీసుకుని ఎంతోమంది డబ్బు సంపాదించారంటూ స్క్రీన్‌షాట్లు పోస్టు చేసేవాడు. గ్రూపులోని ప్రతి ఒక్కరూ 300 శాతం లాభాలు పొందవచ్చని నమ్మించాడు. ఇది నిజమేనని సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నమ్మి.. వారు చెప్పినట్లుగా యాప్ డౌన్‌లోడ్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. డిసెంబరు 15న తొలిసారి రూ.50 వేలు పెట్టుబడి పెట్టగా.. రూ.5 వేలు లాభం వచ్చింది. దీంతో పలుమార్లు మొత్తం రూ.2.9 కోట్లు బదిలీ చేశారు. పెట్టుబడి, లాభం కలిపి రూ.3.47 కోట్లకు చేరినట్లు యాప్‌లో వర్చువల్‌గా కనిపించేది. అప్పటికే రుణభారం పెరగడంతో షేర్లలో కొన్నింటిని విక్రయించి అప్పు తీర్చాలనుకున్నారు. ఈ విషయమై వాట్సప్ గ్రూపులో సలహాలిచ్చిన అనిల్‌ను ఫోన్‌లో సంప్రదించగా.. విక్రయించడం సాధ్యం కాదని చెప్పాడు. అదనంగా డబ్బు చెల్లించాలనడంతో.. తాను మోసపోయానని సాఫ్ట్‌వేర్ ఉద్యోగి గుర్తించి పోలీసులను ఆశ్రయించారు.

## విజయవాడ-హైదరాబాద్ హైవేపై రోడ్డు ప్రమాదం

### భార్య మృతి.. భర్త, కుమారుడికి గాయాలు

**చౌటుప్పల్, విశ్వం వాయిస్ న్యూస్ :** దైవ దర్శనానికి వెళ్లివస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్య మృతిచెందగా.. భర్త, కుమారుడికి స్వల్ప గాయాలయ్యాయి. నల్గొండ జిల్లాల్లో విజయవాడ–హైదరాబాద్ హైవేపై మల్కాపురం వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని గుర్రంగూడకు చెందిన దంపతులు పి.దుర్గ (25), ఆమె భర్త, కుమారుడు స్కూటీపై చెరువుగట్టులోని శ్రీపార్వతి జడల రామలింగేశ్వరస్వామి దర్శనానికి వెళ్లారు. ఆదివారం ఉదయం తిరిగి వస్తుండగా గుర్తుతెలియని వాహనం వెనుకనుంచి స్కూటీని ఢీకొట్టడంతో వారు కింద పడిపోయారు. దీంతో దుర్గ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందారు. గాయాలపాలైన ఆమె భర్త, కుమారుడిని ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

## 'క్షమించండమ్మా.. వేధింపులు తట్టుకోలేక ఇలా చేస్తున్నా'



**నంద్యాల నేరవిభాగం, విశ్వం వాయిస్ న్యూస్ :** భర్త, ఇంట్లోని కుటుంబసభ్యుల వేధింపులు తాళలేక తన ఇద్దరు పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాద ఘటన నంద్యాలలో చోటుచేసుకుంది. పోలీసులు, బాధితురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని లలితానగర్‌కు చెందిన ఉదయ్‌కిరణ్‌కు, ఎన్జీవో కాలనీకి చెందిన మల్లిక(27)కు ఏడేళ్ల కిందట వివాహమైంది. వీరికి కుమారుడు ఇషాంత్‌సాయి(5), కుమార్తె పరిణిత(7 నెలలు) సంతానం. కొన్నేళ్లపాటు ఈ దంపతుల సంసారం సజావుగా సాగింది. గత రెండేళ్ల నుంచి భర్త ఉదయ్‌కిరణ్, తోటికోడలు ప్రసన్న, ఆడపడుచు గీత సూటిపోటి మాటలతో మల్లికను నిత్యం వేధించేవారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం మల్లికపై భర్త దాడి చేశాడు. మల్లిక అన్న కార్తిక్ ఇంటికి చేరుకుని అందరికీ సర్దిచెప్పి వెళ్లిపోయారు. మల్లిక శనివారం ఉదయం గదిలోకి వెళ్లి తలుపులు తీయడం లేదని ఉదయ్‌కిరణ్ ఆమె కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి చెప్పాడు. కార్తిక్ వచ్చి ఇంటి తలుపులు తీయగా మల్లిక ఉరి వేసుకుని కనిపించారు. ఇద్దరు పిల్లలు మృతిచెంది ఉన్నారు. కొన ఊపిరితో ఉన్న మల్లికను ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. మల్లికను ఉదయ్‌కిరణ్, ఆడపడుచు, తోటికోడలు తరచూ వేధించేవారని, పిల్లలను, తల్లిని భర్తే హత్య చేసి ఉంటాడని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపించారు. నిందితులపై హత్య కేసు నమోదు చేయాలని కోరారు. ఉదయ్‌కిరణ్, ఆయన కుటుంబసభ్యులు పరారీలో ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నీటి గుంతలో పడ్డ 'టెకీ' కారు..

### ఆర్తనాదాలు చేసినా దక్కని ప్రాణాలు

**విశ్వం వాయిస్ న్యూస్ :** అర్ధరాత్రి.. దట్టంగా కమ్ముకున్న పొగమంచు.. అంతలోనే ఊహించని ప్రమాదం. ఓ యువ టెకీ కారు అదుపుతప్పి లోతైన నీటి గుంతలోకి దూసుకెళ్లింది. ఎలాగోలా కారు పైకెక్కి అతడు.. తనను రక్షించాలంటూ తండ్రికి ఫోన్ చేశాడు. ఆయన సమాచారంతో యంత్రాంగమంతా అక్కడికి చేరుకుంది. అతడి గొంతు వినిపిస్తున్నా.. సహాయక చర్యలు ఆలస్యమయ్యాయి. చివరకు అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని గ్రేటర్ నొయిడాలో ఈ విషాదం వెలుగుచూసింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రేటర్ నొయిడా సెక్టార్ 150కి చెందిన యువరాజ్ మెహతా (27) సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. విధులు ముగించుకుని శుక్రవారం అర్ధరాత్రి తన కారులో ఇంటికి బయల్దేరాడు. దట్టమైన పొగమంచు కారణంగా సెక్టార్ 150 సమీపంలో అతడి కారు అదుపుతప్పి.. భవన నిర్మాణం కోసం తవ్విన 20 అడుగుల లోతైన నీటి గుంతలో పడిపోయింది. అతడు తన తండ్రికి ఫోన్ చేసి కాపాడాలంటూ వేడుకున్నట్లూ జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి.

## హెరిటేజ్ లోగోతో లింకులు.. సైబర్ మోసగాళ్ల కొత్త ఎత్తుగడ

### హెరిటేజ్ గణతంత్ర దినోత్సవ బహుమతి రూ.50 వేలు గెలుచుకున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వచ్చిన లింక్

**కాకినాడ(గాంధీనగర్), విశ్వం వాయిస్ న్యూస్ :** సైబర్ మోసగాళ్లు కొత్త ఎత్తుగడలు వేస్తూ సామాన్యులకు వల విసురుతున్నారు. పండుగ ఆఫర్లు అంటూ ప్రముఖ కంపెనీల లోగోలతో సామాజిక మాధ్యమాల్లో లింకులు పంపిస్తున్నారు. వాటిపై క్లిక్ చేయగానే ఫోన్‌లోని డేటా లాగేస్తున్నారు. కాకినాడకు చెందిన కొందరికి శుక్రవారం అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్ పే లోగోతో లింక్‌లు వచ్చాయి. వాటిలో 'మొదట నేను ఇది నకిలీ అనుకున్నా. కానీ నిజంగా నాకు రూ.5 వేలు వచ్చాయి. మీరు కూడా ప్రయత్నించి చూడండి' అని ఉంది. ఆ లింక్ ఓపెన్ చేయగానే.. ఈ లింక్‌ను 5 గ్రూపులు, 15 మంది వ్యక్తులకు పంపితే మీ ఖాతాలో రూ.5 వేలు జమవుతాయని మెసేజ్ వచ్చింది. అది నమ్మిన కొందరు ఆ లింక్‌ను తెలిసిన వారికి పంపించారు. వాటిని ఓపెన్ చేసిన వారి ఫోన్‌లు హ్యాక్ అయినట్లు ఫిర్యాదులు వచ్చాయి. అదే క్రమంలో శనివారం హెరిటేజ్ సంస్థ గణతంత్ర దినోత్సవ ప్రత్యేక బహుమతులు అంటూ ఆ సంస్థ లోగోతో కూడిన ఓ లింక్ సర్క్యులేట్ అయ్యింది. అందులో 4 ప్రశ్నలు వేసిన హ్యాకర్లు.. వాటిని పూర్తిచేస్తే ఏకంగా రూ.50 వేలు పొందవచ్చని ఎర వేశారు. 'మీ వయసు ఎంత? మీరు పురుషుడా, స్త్రీనా? మీకు హెరిటేజ్ ఉత్పత్తులు తెలుసా? అవి బాగున్నాయా?' వంటి ప్రశ్నలు వేశారు. వాటికి సమాధానాలు ఇవ్వగానే ప్రత్యేక బహుమతులు స్క్రీన్‌పై ప్రత్యక్షమయ్యాయి. వాటిపై క్లిక్ చేస్తే, ఫోన్ హ్యాకర్ల చేతుల్లోకి వెళ్లేలా చేశారు. అధీకృతం కాని ఇలాంటి ప్రకటనలు నమ్మొద్దని పోలీసులు హెచ్చరించారు. ఎవరైనా లింక్‌పై క్లిక్ చేసి, డబ్బులు పోగొట్టుకుంటే 1930కి ఫిర్యాదు చేయాలని సూచించారు.

# హెల్త్ వాయిస్

## అవిసె గింజల పొడి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు..



కొన్ని గింజలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇప్పుడున్న రోజుల్లో రకరకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి. అయితే అవిసె గింజల పొడితో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని చెబుతన్నారు నిపుణులు. అవిసె గింజల పొడితే ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో తెలుసుకుందాం.. అవిసె గింజలు ఒమేగా-3 కొవ్వులు, ఫైబర్, లిగ్నన్‌లను కలిగి ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. విత్తనాలను రుబ్బుకోవడం వల్ల బయటి పొర విచ్ఛిన్నమవుతుంది. తద్వారా శరీరం పోషకాలను బాగా గ్రహించగలుగుతుంది. ప్రతిరోజూ 1 నుండి 2 టీస్పూన్లు తీసుకోవడం జీర్ణక్రియ, గుండె ఆరోగ్యం, రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడుతుంది. గ్రౌండ్ ఫ్లాక్స్ సీడ్ లోని ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. రోజుకు 30 గ్రాములు తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లు తగ్గుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. లిగ్నన్లు మంటను తగ్గిస్తాయి. రక్త నాళాలలో ఫలకం ఏర్పడకుండా నిరోధిస్తాయి. అవిసె గింజల్లోని ఫైబర్ కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియను నెమ్మదిస్తుంది. రక్తంలో చక్కెరలో ఆకస్మిక హెచ్చుతగ్గులను నివారిస్తుంది. ప్రతిరోజూ రెండు టేబుల్ స్పూన్లు తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుందని పరిశోధనలో తేలింది. లిగ్నన్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. గ్రౌండ్ ఫ్లాక్స్ సీడ్‌లోని ఫైబర్ మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అలాగే గట్ బాక్టీరియాను సమతుల్యం చేస్తుంది. ఇది ఉబ్బరం, IBSతో సంబంధం ఉన్న నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. రోజువారీ వినియోగం ప్రేగు కదలికలను సులభతరం చేయడానికి, పెద్దప్రేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. గ్రౌండ్ ఫ్లాక్స్ సీడ్ ఆకలి హార్మోన్లను తగ్గిస్తుంది. ఇది అతిగా తినకుండా నిరోధించడానికి సహాయపడుతుంది. రోజువారీ వినియోగం కేలరీల తీసుకోవడం తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

దీని కొవ్వు, ప్రోటీన్, ఫైబర్ రక్తంలో చక్కెరను స్థిరీకరించడానికి సహాయపడతాయి. అవిసె గింజల్లోని లిగ్నన్లు హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. మొటిమలు, పొడి చర్మాన్ని తగ్గిస్తాయి. ఒమేగా-3లు చర్మాన్ని లోపలి నుండి హైడ్రేట్ చేస్తాయి. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మం వృద్ధాప్యం, ఫ్రీ రాడికల్స్ ప్రభావాలను తగ్గిస్తుంది. పరిశోధన ప్రకారం.. అవిసె గింజలలోని లిగ్నన్లు అదనపు ఈస్ట్రోజెన్‌తో బంధించి రొమ్ము, ప్రోస్టేట్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఫైబర్ శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఇది క్యాన్సర్‌కు నివారణ కానప్పటికీ, ఇది ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అవిసె గింజల్లోని ఫైటోఈస్ట్రోజెన్లు ఎముక సాంద్రతను కాపాడుకోవడానికి సహాయపడతాయి. అవిసె గింజల్లోని ఖనిజాలు విటమిన్ డి ప్రభావాలను పెంచుతాయి. అవిసె గింజలను తీసుకోవడం వల్ల ఎముక ఖనిజ సాంద్రత పెరుగుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి.



## సాంప్రదాయ మత్తులో
# మధ్య తరగతి బ్రతుకులు చిద్రం



**కోడిపందాల ఆకర్షణ మాటున జూద క్రీడలతో జేబులు గుల్ల**
**రాజకీయ దళారులు కనుసన్నల్లో కోడి పందాల బరులు**
**రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు బేఖాతరు**
**ప్రజా ప్రతినిధుల ఒత్తిడితో అధికారులు అరకొర విధులకే పరిమితం**
**కష్టమైనా విధులు నిర్వహించిన పోలీసులు, పలువురి అరెస్ట్**
**సంతోషంగా కొందరు, శోకంతో మరికొందరు గ్రామాల నుండి తిరుగు ప్రయాణం**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో సంక్రాంతి వేడుకల నిమిత్తం కుటుంబాలతో కలసి పట్టణాల నుండి పల్లెటూర్ల కు చేరిన ప్రజలు ఆదివారం తో శెలవులు ముగిసిపోవడంతో కుటుంబాలను విడిచి పల్లె ప్రాంతాల నుండి భారమైన హృదయాలతో జీవన పోరాటం నిమిత్తం పట్టణ ప్రాంతాలకు కుటుంబాలు,సన్నిహితులకు వీడ్కోలు పలుకుతూ పయనమయ్యారు. వారందరిలో సంక్రాంతి సంబరాలలో భాగంగా కుటుంబాలతో సంతోషంగా గడిపిన వారు కొందరైతే, ప్రభుత్వాలు, న్యాయస్థానాలు వద్దని హెచ్చరిస్తున్నా, సంస్కృతి, సాంప్రదాయాలలో భాగమని పనిగట్టుకుని బరుల వద్దకు వెళ్లి జేబులు గుల్ల చేసుకున్న వారు మరికొందరు.

**సంక్రాంతి వేడుకలలో కోళ్ళ పందేలు జుజుబి .. ఆకర్షించే 'ఎర' మాత్రమే..**

సాంప్రదాయంలో భాగమని, సంస్కృతితో ముడిపడిన అంశమని కోళ్ల పందాల విషయంలో పలువురు ప్రజా ప్రతినిధులు వత్తాసు పలుకుతూ సంబరాలు చేపట్టి, కోడి పందాలకు తోడ్పడడం చూస్తుంటే.. కేవలం సంస్కృతిపై ప్రేమతోనే కాకుండా, జేబులు నింపుకునే కార్యక్రమాలు చేపట్టారనేది పరిశీలన ద్వారా అర్థం అవుతుంది. కోడిపందాల మాటున కోట్ల రూపాయల చేతుల మార్పిడి గమనిస్తే, సంక్రాంతిలో కోడిపందాలు కేవలం జనాలను ఆకర్షించే ఒక ఎర మాత్రమేనని ఆ కోడి పందాల పేరుతో బరులు ఏర్పాటు చేసి, జనాలను ఆకర్షించి బరుల వద్దకు వచ్చిన వారి దృష్టి గుండాట, పేకాట వంటి జూద క్రీడలపై పడేలా ఏర్పాటు చేయడమే నిర్వహకుల ఎత్తుగడ. కోడిపందాల ద్వారా నిర్వాహకులు కు వచ్చేది అంతంత మాత్రమేనని, దాని మాటున ఏర్పాటు చేసే జూద క్రీడల ద్వారా లక్షల నుండి కోట్ల రూపాయలు సంపాదిస్తారని పలువురు చెప్పడం గమనార్హం. కేవలం ఈ బరుల నిమిత్తమే వారు ప్రజాప్రతినిధులు, అధికారులకు లక్షల రూపాయలు ముట్ట చెబుతారని వారు చెప్పడం మరింత ఆశ్చర్యం కలిగించే అంశం. ఎంత ఖర్చయినా సరే బరులు సంపాదించడానికి నిర్వాహకులు పోటీ పడుతున్నారు అంటే దాని నుండి వచ్చే ఆదాయం ఏ మేరకు ఉందో అర్థం అవుతుంది. రెండు రోజులకు నిర్వహణ నిమిత్తం సుమారు లక్షల రూపాయలు ఖర్చుచేసి, దానికి రెండు, మూడింతలుగా కోట్లలో సంపాదిస్తారనేది మరికొంతమంది చెప్పే సమాచారం. ప్రజలను కోడిపందాల పేర బరుల వద్దకు ఆకర్షించి జూద క్రీడల ద్వారా వారి జేబులు గుల్ల చేయడమే ముఖ్య ఉద్దేశంగా కనపడుతుండగా, కోడిపందాలు కేవలం ఎరలో భాగమని స్పష్టమవుతుంది.

**ప్రజా ప్రతినిధుల ముసుగులో రాజకీయ దళారుల దందా..!**

రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కోడిపందాల నిర్వహణపై నిషేధం విధిస్తూ , ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరించారని పలువురు ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తుండగా, పోలీసులు ,అధికారులపై స్థానిక నాయకులు అధికార బలంతో బెదిరిస్తూ, వారి విధులను అడ్డుకున్నారన్నది కూడా గ్రహించాలని మరికొందరు వాదిస్తున్నారు. ముఖ్యంగా కోడిపందాలు, జూద క్రీడల నిర్వహణ లో స్థానిక ప్రజాప్రతినిధులు ప్రముఖ పాత్ర పోషించి జూద క్రీడల నిర్వహణకు సహకరించారు అంటే ఆశ్చర్యపోనక్కర్లేదు. జూద క్రీడల నిర్వహణను అడ్డుకునే అధికారులు, మీడియా ప్రతినిధుల నుండి ఒత్తిడి ఎదురుకాకుండా, జూద క్రీడల నిర్వహకులకు అండగా నిలిచే నెపంతో వారి వద్ద నుండి అధిక మొత్తం లో వసూలు చేసి ప్రజా ప్రతినిధులుగా పిలవబడుతున్న రాజకీయ దళారులు ముడుపులతో చేతులు తడిపుతూ మద్య వర్తిత్వం వహించి మీడియా, అధికారులతో పాటు, అధిష్టానం ను శాంతింపచేసే ప్రయత్నాలలో భాగంగా ముడుపులతో పాటు పందేలలో వచ్చే కోడి మాంసం ( కోస మాంసం) ను అందించి తమ చేతులకు మట్టి అంటకుండానే, అన్ని విధాలైన మార్గాలలో తమ జేబులు మాత్రం నిండుగా నింపుకుని, మద్య తరగతి ప్రజల ఇళ్ళు మాత్రం గుల్ల చేసిన పరిస్థితులు ఎన్నో వెలుగు చూసాయి. మండల కేంద్రమైన రాయవరం, మారుమూల గ్రామమైన కూర్మాపురం గ్రామాలలో బహిరంగంగా రహదారులను ఆనుకుని మరీ, నిర్వాహకులు ఏర్పాటుచేసిన బరులకు రాజకీయ దళారులు దగ్గర ఉండి రక్షణ కల్పించారంటే జూద క్రీడల నిర్వహణలో వారి పాత్రను అంచనా వేయొచ్చు. ఈ ప్రక్రియలో భాగంగా అధికారులు నిర్వర్తించే విధులకు ప్రజాప్రతినిధులు గా పిలవబడే రాజకీయ దళారులు అడ్డు తగులుతుండంటంతో, అధికారుల విధులకు అడ్డంకులు ఏర్పడి పోలీసులు, సంబంధిత అధికారులు నిశ్చేస్టులుగా, మౌనం వహిస్తూ, చూస్తూ ఉండిపోవడం తప్ప ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడడం చూస్తే ఆందోళన కలిగిస్తుందనేది పలువురి అభిప్రాయం. అప్పటికి సైతం పోలీస్ శాఖ విధులు నిర్వర్తిస్తూ, కోడిపందాలు విషయంలో మండల కేంద్రమైన రాయవరం లోనే సుమారుగా 32 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేసి, సుమారుగా 20వేల నగదు, పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. రాజకీయ దళారుల తీవ్ర ఒత్తిడిలోనూ వారు నిర్వర్తించిన విధులను బట్టి పోలీస్ వారిని అభినందించక తప్పదు. ఏది ఏమైనప్పటికీ సంక్రాంతి సంబరాలు రాజకీయ దళారులు, స్వార్థ పూరిత వ్యక్తులకు జేబులు నిండుగా నింపితే, ఇంటి యజమాని వస్తారని తమ అవసరాలు తీర్చి, సంతోషంగా గడుపుతారని ఆశపడి, భంగపడిన మద్య తరగతి కుటుంబాలు ఆవేదనతోను, ఆందోళనతోనూ, సంక్రాంతి పండుగ ముగించారని స్పష్టం అవుతుంది.

**పట్టని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిల హితవు**

సంక్రాంతి సంబరాలలో ముఖ్యంగా కోడిపందాలకు అడ్డంకి లేదని కాని వాటి మాటున జరిగే జూద క్రీడలను మాత్రం జరిగించొద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మండల కేంద్రమైన రాయవరంలో నిర్వహించిన సభలో వివరించినప్పటికీ, సంక్రాంతి అంటే జూద క్రీడలకు కాక సంతోషాలకు నిలయంగా ఉండాలి అని పిఠాపురం సభలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేసినప్పటికీ ఈ క్రీడలు నిర్వహించడంలో ప్రజా ప్రతినిధుల పాత్రలో రాజకీయ దళారులు ముఖ్యపాత్ర పోషిస్తూ కోట్ల రూపాయలు చేతులు మారడంలో సహకరించారు అంటే ఈ కార్యక్రమం ద్వారా వాళ్ల జేబులు ఏ విధంగా నిండుతున్నాయో అర్థం చేసుకోవచ్చు.. ఏది ఏమైనా సంక్రాంతి పండుగ రంగవల్లులు, హరిదాస కీర్తనలు, గంగిరెద్దుల నాట్యాలు, పచ్చని పొలాలు, వెచ్చని భోగి మంటలతో కొందరికి సంతోషాన్ని పంచితే.. పండుగలో వచ్చే ఆదాయం మొత్తం జూద క్రీడల కోసం వెచ్చించి, అవి సరిపోక అధిక వడ్డీలకు అక్కడే అధిక వడ్డీకి అప్పులు చేసి మరీ జూద క్రీడలో పోగొట్టుకుని కుటుంబాలను ఉసూరుమనిపిస్తూ, సంవత్సరానికి సరిపడా శోకాన్ని మూటగట్టుకున్న వారు ఎందరో.....

---

### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన
## మట్ట వెంకటేశ్వరరావు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం, పంచాయతీ శాఖ మినిస్టర్ పవన్ కళ్యాణ్‌ను సీతానగరం మండల సొసైటీ బ్యాంక్ ప్రెసిడెంట్ సీతానగరం మండల జనసేన పార్టీ ఇంచార్జ్ మట్ట వెంకటేశ్వరరావు మధురపూడి విమానాశ్రయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

---

భర్త వేధింపులతో
## యువతి ఆత్మహత్య
### పోలీసు కేసు నమోదు



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట పట్టణంలో భర్త వేధింపులతో యువతి ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడింది. దీంతో భర్త భయపడి రైలు పట్టాల వద్ద ఆత్మహత్యకు ప్రయత్నించగా రైల్వే పోలీసులు అతన్ని అడ్డు కొని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యువతి తల్లిదండ్రులు పిఠాపురం నుండి మండపేట వచ్చి టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆదివారం తెల్లవారుజాము రెండు గంటలకు మండపేట పట్టణం లోని సైదులుపేటకు చెందిన కానూరి సత్య భారతి (26) చీర తో ఉరి పోసుకొని ఆత్మహత్య చేసుకుంది. భర్త ఫణీంద్ర వేధింపులు తాళలేక తమ బిడ్డ ఆత్మ హత్య చేసుకుందని తల్లి పోలీసులు కు ఫిర్యాదు చేశారు. భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా, ఆమె ఇంటిలో ఉరివేసుకొని చనిపోయినట్లుగా సమాచారం తెలిసి మండపేట టౌన్ ఎస్ఐ రాము సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్ళారు.ఆమె మృతదేహాన్ని మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలిసి ఆమె భర్త వీరేంద్ర ద్వారపూడి రైల్వే స్టేషన్ లో ఆత్మహత్యకు ప్రయత్నించగా, అతనిని రైల్వే పోలీసులు కాపాడారు. అతను ప్రస్తుతం కాకినాడ జిజిహెచ్ నందు చికిత్స పొందుతున్నాడు. మృతురాలి బంధువులు పిఠాపురం నుంచి ఇక్కడికి చేరుకున్నారు. తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

---

## వాడ వాడలా ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ మండలం లోని పలు గ్రామాల్లో వాడవాడలా స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను పరిష్కరించుకొని, పలు గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున నివాళులు అర్పించారు. గాదరాడ గ్రామంలో సర్పంచ్, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ దూది కాంతారావు, శ్రీరంగపట్నం గ్రామంలో తనకాల నాగేశ్వరరావు, బూరుగుపూడి గ్రామంలో కంటే నాగ కేశవరావు, దోసకాయల పల్లి గ్రామంలో మార్ని రాము, సూదిన గంగాధర్, కాపవరం గ్రామంలో తేలగంశెట్టి శ్రీనివాస్ తదితరుల ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడుతూ తెలుగు జాతి గౌరవాన్ని యావత్ ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తిగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

---

# కడియంలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



**కడియం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా కడియం మండలంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మునుపెన్నడూ లేనివిధంగా కడియపులంకలో భారీ కోడిపందాల బరులు ఏర్పాటు చేశారు. ఈ మండలంలో ఇటువంటి పెద్ద బరులు ఏర్పాటు చేయడం ఇప్పటి వరకు సాధ్యం కాలేదు. ఎందుకంటే ఇక్కడ నర్సరీ లు విస్తరించి ఉంటాయి. అందువల్ల నర్సరీ మొక్కలను ఖాళీ చేయడం అంటే మామూలు విషయం కాదు. అయితే ఓ రైతు సుమారు ఆరు ఎకరాల భూమిని మెరక చేయడంతో అక్కడ ఈ సంక్రాంతి సంబరాలకు ఏర్పాట్లు చేశారు. అవి ఏ స్థాయిలో జరిగాయంటే జిల్లాలోనే ఒకటి లేదా రెండో స్థానంలో ఉండే విధంగా. రాజమహేంద్రవరం నగరానికి దగ్గరగా ఉండడం వల్ల పెద్ద సంఖ్యలో ఇక్కడికి తరలివచ్చారు. అలాగే తెలుగు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ఇక్కడ జరిగే కోడిపందాలు, గుండాట, పేకాట వంటివి తిలకించడానికి ఉత్సాహం చూపారు. కేవలం పురుషులే కాకుండా మహిళలలు కూడా ఇక్కడ జరిగే కోడిపందాలు, గుండాట,బొమ్మా బొరుసు,బాల్ ఆటలు వంటి వాటిల్లో పాల్గొని ఆనందం వ్యక్తం చేసారు. అంటే ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలను సమర్ధించడం కాదు. గోదావరి జిల్లాల్లో ప్రభుత్వం ఇటువంటి వాటికి మూడు రోజులు అనుమతులు ఇచ్చింది.దీంతో ఎవరి స్థాయిలో వాళ్ళు ఈ సంక్రాంతి వైభవాన్ని అనుభవించారు. అందుకనే ఎవరూ ఈ మూడు రోజులు డబ్బులు లెక్క చేయలేదు. ఈ జూదాలలో పాల్గొని ఆనందపడ్డారు. సాధారణంగా జూదమంటే డబ్బులు రాబట్టుకోవడం కోసం ఆడుతుంటారు. కానీ ఈ మూడు రోజులు అలా భావించరు. డబ్బులు వచ్చినా రాకపోయినా ఈ పండగ పండగలాగే చేసుకోవాలని పట్టుదలతో చాలామంది ఉంటారు. అందుకనే ఇక్కడ జరిగిన ఏర్పాట్లు వేలాది మందిని ఆకట్టుకోగలిగాయి. భారీ కోడిపందాలతో పాటు పేకాట, గుండాట, బొమ్మ బొరుసు వంటివెన్నో



ఇక్కడ జరిగాయి. అన్నిటికంటే ముఖ్యంగా లోపల బయట పేకాటలో లక్షలాది రూపాయలు.. కాదు కాదు కోట్లాది రూపాయలు చేతులు మారాయని చెప్పాలి. రూ.5వేలు పైబడి మాత్రమే ఇక్కడ పందాల్లో పాల్గోవడానికి అర్హత ఉంది. లోన బయట పేరుతో జరిగిన ఈ పేకాట కేవలం క్షణాల వ్యవధిలో పేకముక్క తిరగేస్తే చాలు ఒకరు నుంచి మరొకరికి డబ్బులు చేతులు మారిపోయాయి. ఈ మూడు రోజుల ఈ పేకాటలో అయిదారు లక్షల రూపాయలు పోగొట్టుకున్న వారు అనేక మంది ఉంటే వచ్చినారు కూడా అంతేమంది ఉన్నారు. మొత్తానికి సంక్రాంతి మూడు రోజులు అన్ లిమిటెడ్ ఆనందోత్సాహాలతో గడిపారు.

---

## పోలమ్మ తల్లి జాతర సాంప్రదాయ బద్ధంగా నిర్వహించాలి

**జనవరి 20 మధ్యాహ్నం నుంచి 21 ఉదయం వరకూ రహదారి మళ్ళింపు**
**అశ్లీల, అసభ్య కార్యక్రమాలు నిర్వహించరాదు : రాయవరం ఎస్సై సురేష్ బాబు**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎటువంటి అశ్లీల నృత్యాలు , అసభ్యకర కార్యక్రమాలకు తావులేకుండా సాంప్రదాయ బద్ధమైన కార్యక్రమాల ఏర్పాటు ద్వారా శ్రీ పోలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను సాంప్రదాయ బద్దంగా నిర్వహించాలని, పోలమ్మ అమ్మవారి జాతర కమిటీ సభ్యులకు సమావేశం ద్వారా రాయవరం ఎస్సై డి సురేష్ బాబు ఆదివారం హెచ్చరించారు. జనవరి 20వ తేదీన రాయవరంలో శ్రీ పోలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవాలను నిర్వహించినున్న నేపథ్యం లో కమిటీ సభ్యులతో ఆదివారం ఎస్సై ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ పోలమ్మ అమ్మవారి జాతరలో ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని, జాతరలో ఎటువంటి అశ్లీల నృత్యాలు , అసభ్యకర కార్యక్రమాలు లేకుండా సాంప్రదాయ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుని జాతర మహోత్సవాలను నిర్వహించాలని ఆయన కమిటీ సభ్యులకు సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని సోమేశ్వరం-మాచవరం సెంటర్, లొల్ల-రామవరం రోడ్డు, తొస్సిపూడి -అనపర్తి వంటి ప్రధాన కూడళ్ళ వద్ద ట్రాఫిక్ డైవర్షన్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 20వ తేదీ మధ్యాహ్నం నుండి 21వ తేదీ ఉదయం వరకు రాయవరం మీదుగా వెళ్లే వాహనాలు పోలీసు వారు సూచించే మార్గాలలో వెళ్ళాలని ఆయన వాహన దారులకు సూచించారు. ప్రజలంతా సహకరించాలని పత్రికా ముఖంగా ఆయన కోరారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు నౌడు వెంకటరమణ, కొల్లి రాంబాబు, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# పేదవారి కన్నీరు తుడిచేది కూటమి ప్రభుత్వం

## రూ. 24.61 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు 39 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** పేదల కష్టకాలంలో భరోసాగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదుకుంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ఆదివారం మంత్రి సుభాష్ క్యాంపు కార్యాలయంలో 39 మంది లబ్ధిదారులకు రూ. 24 లక్షల 61 వేల 387 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను మంత్రి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ, కాజులూరు మండల అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి ( డాక్టర్ బాబు) స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, కే గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, రామచంద్రపురం రూరల్ మండలం అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు పెంకే సాంబశివరావు, సిర్రా సురేష్, వనుం వీరబ్రహ్మం తదితరుల సమక్షంలో అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ, ప్రజల కష్టాలను అర్థం చేసుకుని తక్షణ సాయం అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తీవ్రమైన అనారోగ్యాలు, ప్రమాదాలు, అత్యవసర వైద్య ఖర్చుల సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల జీవితాలకు ఆర్థిక ఊరటగా నిలుస్తోందని పేర్కొన్నారు. పేదవాడి కన్నీరు తుడిచే బాధ్యత ప్రజా ప్రభుత్వానిదే అని మంత్రి పేర్కొంటూ, ఎలాంటి ఆర్థిక పరిస్థితుల్లో ఉన్నా అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయ నిధి ద్వారా న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజలు దళారుల మాటలు నమ్మకుండా నేరుగా ప్రజాప్రతినిధులు, అధికారులను సంప్రదించాలని సూచించారు. సీఎంఆర్ఎఫ్ నిధుల పంపిణీ పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని, ప్రభుత్వ సంక్షేమ విధానాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి చరిత్రలో ఎన్టీఆర్ కీర్తి అజరామరం

### చరిత్ర సృష్టించడం కోసమే పుట్టిన మహానేత ఎన్టీఆర్



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, మకుటం లేని మహారాజు స్వర్గీయ ఎన్టీఆర్ కీర్తి తెలుగుజాతి ఉన్నంతవరకూ అజరామరంగా నిల్చి ఉంటుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మహానుభావులు కొందరే ఉంటారని, చరిత్ర సృష్టించడం కోసమే ఎన్టీఆర్ వంటి మహనీయులు పుడతారని ఆయన అన్నారు. నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా కొత్తపేట బస్టాండ్ సెంటర్ లో, వాడపాలెంలో ఎన్టీఆర్ విగ్రహాలకు ఆయన, ఆకుల రామకృష్ణ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు వస్త్రదానం, అన్నదానం చేశారు. గవర్నమెంట్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, జ్యూస్ లతో కూడిన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుల్లో చిరస్మరణీయుడు నందమూరి తారక రామారావని ఎమ్మెల్యే బండారు అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించడం, తొమ్మిది నెలల కాలంలోనే చరిత్ర సృష్టించి అధికారంలోకి తీసుకురావడం ఆయనకే చెల్లిందని, తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని పెంపొందించిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. కనీస అవసరాలు, కనీస సౌకర్యాలు పేద ప్రజలకు అందాలని రాజకీయాల్లోకి వచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. భూస్వాముల పాలన, జమీందారుల పాలనను ప్రజా పరిపాలనగా మార్చిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ప్రజా ప్రతినిధులు అంటే హైదరాబాదులోనే ఉంటారు, ప్రజలకు కనపడరు, ఎన్నికలు ఎప్పుడు వస్తే అప్పుడు మాత్రమే కనపడతారు అనే నానుడి ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రాకముందు ఉండేదని, దానిని మార్చి సామాన్యులను ఎందరినో రాజకీయాల్లోకి తీసుకువచ్చి, విద్యావంతులు ఎందరినో రాజకీయాల్లోకి తీసుకువచ్చి, రాజకీయాల్లో ఓనమాలు తెలియని వారిని ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా చేసిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందన్నారు. సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడంలో ఎన్టీ రామారావుకు ఎన్టీరామారావే సాటి అని కీర్తించారు. ఆనాడు ఆయన తీసుకున్న నిర్ణయాలు ఈనాటికి మన రాష్ట్రానికే కాదు దేశానికి ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, పేదలకు పక్కా గృహాల నిర్మాణం, సగం నరికే చీర, ధోవతీ పథకం,రూ.50కే హార్స్ పవర్ విద్యుత్తు అందించడం, సింగిల్ విండో విధానంలో సహకార పరపతి సంఘాల్లో తక్కువ వడ్డీకే రుణాలు అందజేత, కరణం, మున్సబ్ వ్యవస్థల రద్దు, మండల వ్యవస్థ ఏర్పాటు, మహిళలకు ఆస్తి హక్కు కల్పించడం వంటి అనేక నిర్ణయాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయన్నారు. మహిళలకంటూ గుర్తింపు వచ్చింది అంటే ఎన్టీ రామారావు తీసుకున్న నిర్ణయాలే కారణమన్నారు. ఆనాడు ఆయన తీసుకున్న నిర్ణయాలే నేటికీ శిరోధార్యంగా ఉన్నాయని అన్నారు. నాడు ఎన్టీఆర్ వృద్ధులకు, వితంతువులకు పింఛన్ అందించే పథకం తీసుకొచ్చారని, నాడు ఆయన ఇచ్చిన రూ.30ల పింఛన్ నేడు రూ.4వేలకు చేరిందన్నారు. పింఛన్ అయినా, పేదలకు బియ్యం పంపిణీ అయినా, జనతా వస్త్రాలైన, తెలుగు గ్రామీణ క్రాంతిపథం అయినా పేద ప్రజలే దేవుళ్ళగా పరిపాలన చేసిన వ్యక్తి ఎన్టీ రామారావు అని కొనియాడారు. ఆయన పరిపాలించింది కేవలం 7 ఏళ్ల 8నెలల కాలం అయినా అది ఒక చరిత్రగా నిలిచిందని, ఎన్టీ రామారావు పరిపాలన అంటే చరిత్రలో సువర్ణాక్షరాలుగా నిలిచిందన్నారు. నదుల అనుసంధానం కోసం తమిళనాడుకు తెలుగు గంగతో నీళ్ల ఇచ్చినా, నేడు జరుగుతున్న ప్రాజెక్టులకు సంకల్పం చేసినా ఎన్టీఆర్ తీసుకున్న నిర్ణయాలే అన్నారు. సూర్య చంద్రులు ఉన్నంతవరకు ఎన్టీఆర్ పేద ప్రజలకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు.కొత్తపేటలో 2019 ముందు అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు రూ. 5లకే భోజనం అందించే వాళ్ళమని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అన్నా క్యాంటీన్లు రద్దుచేసి, పేదల చేతుల్లో అన్నం ముద్ద నేలపాలయ్యేలా చేశారని, తిరిగి త్వరలోనే కొత్తపేటలో అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే ఆనందరావు

### బండారులంకలో పేదలకు వస్త్ర దానం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ప్రజాహృదయ సామ్రాట్, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకుని అమలాపురం నియోజకవర్గంలో ఘన నివాళి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు నాయకత్వం వహించి ఎన్టీఆర్ ఆశయాలకు అద్దం పట్టారు. ముందుగా అమలాపురంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఎమ్మెల్యే ఆనందరావు, టి డి పి నాయుకులు, బండారులంకలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడ స్థానికుల సహకారంతో ఏర్పాటు చేసిన దుప్పట్లు, వస్త్రాలను గ్రామంలోని పేదలు, నిరుపేద ప్రజలకు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ పేదల సంక్షేమాన్ని ముఖ్య లక్ష్యంగా పెట్టుకున్న మహానేత అని, ఆయన బాటలోనే ప్రజాసేవ కొనసాగించడమే నిజమైన నివాళి అన్న భావనతో ఈ కార్యక్రమం నిర్వహించామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక అని, పేదల పాలనకు కొత్త దిశ చూపిన నాయకుడని కొనియాడారు. ఆయన ఆశయాలను కార్యరూపంలో పెట్టడమే తెలుగుదేశం పార్టీ బాధ్యత అని స్పష్టం చేశారు. పేదలకు అవసరమైన వస్త్రాలను నేరుగా అందజేయడం ద్వారా వారి ముఖాల్లో చిరునవ్వులు వెల్లివిరిశాయని, ఎమ్మెల్యే చేపట్టిన సేవా కార్యక్రమాన్ని గ్రామస్తులు హర్షాతిరేకంగా అభినందించారు. అమలాపురం నియోజకవర్గంలో అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తున్న ఎమ్మెల్యే ఆనందరావు నాయకత్వం మరోసారి ప్రజలకు దగ్గరైంది. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న టిడిపి నేతలు, కార్యకర్తలు ఎన్టీఆర్ బాటలోనే ప్రజాసేవ కొనసాగిస్తామని, పేదల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# పుల్లేటికుర్రులో ఘనంగా ఎన్టీఆర్ 31 వర్ధంతి వేడుకలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు 31 వ వర్ధంతి అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు లో ఆదివారం అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పుల్లేటికుర్రు పంచాయతీ వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన సర్పంచ్ జల్లి బాలరాజు,పాలకవర్గ సభ్యులు, ఎన్టీఆర్ అభిమాని వక్కలంక బుల్లియ్య ఎన్టీఆర్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం 15 మంది మహిళలకు చీరలు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయగా పంచాయితీ వార్డు సభ్యులు కత్తుల బాలస్వామి స్టీల్ బిందులు బహుకరించారు.తొలుత సర్పంచ్ జల్లి బాలరాజు మాట్లాడుతూ ఎన్టీఆర్ నందమూరి తారక రామారావు చేసిన విశిష్ట సేవలను గుర్తు చేశారు అలాగే ఉప సర్పంచ్ వీరా రవి మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమానికి అహర్నిశలు ఎన్టీ రామారావు పాటుపడ్డారని అన్నారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎన్ఎస్వి వర్మ మాట్లాడుతూ బుల్లియ్య పార్టీని స్థాపించిన దగ్గర నుండి నేటి వరకు ఎన్టీఆర్‌కు చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమానికి వార్డు సభ్యులు ఆకేళ్ళ సూరిబాబు, కత్తుల బాలస్వామి ఎన్.సత్యనారాయణ వర్మ, బొట్టు బంగారం, జొన్నాడు శ్రీను, గుండా బత్తుల భాస్కరరావు, నెల్లి శ్రీనుతోపాటు ఎన్టీఆర్ వీరాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెటూరు బ్యూటీ నుంచి పట్నం డ్యూటీకి..



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** సంక్రాంతి అంటే ముందుగా గుర్తు వచ్చేది మన కోనసీమ ఎన్నో సంప్రదాయాలకు నెలవు ఎన్నెన్నో సంతోషాలకు నిలయం మన పచ్చని కోనసీమ. ఎప్పటిలాగే మన సంక్రాంతి పండుగ మన జీవితాల్లో మరిచిపోలేని జ్ఞాపకాలను నింపింది. కుటుంబాలకు, బంధుమిత్రులకు ఆనందం మాత్రమే కాదొ మనసుకు ప్రశాంతతను, హృదయానికి తృప్తిని కూడా ఇచ్చింది. సంవత్సరం అంతా ఉద్యోగాలు, బాధ్యతలు, ఒత్తిడుల మధ్య గడిపిన మనకు ఈ మూడు రోజులు ఊపిరి పీల్చుకున్నట్లుగా అనిపించాయి. సొంత ఊరిలో తల్లిదండ్రుల చెంత, చిన్ననాటి మిత్రుల మధ్య గడిపిన ప్రతి క్షణం అమూల్యంగా మారింది. భోగి పండుగ రోజు పిల్లలను తీసుకుని వెళ్లి పిడకల దండ మంటలో వేయడంతో మొదలైన సంబరాలు, చివరి రోజు రథం ముగ్గు వరకు ఊరంతా కోలాహలంగా మారాయి. సంక్రాంతి పండుగకు సొంత ఊరికి వచ్చి, ఊరిలో జరిగిన కోడి పందేలు, రకరకాల ఆటలు, ముగ్గుల పోటీలు ఇవన్నీ మన బాల్యాన్ని మళ్లీ మన ముందుకు తీసుకొచ్చాయి. ఫోన్‌ను పూర్తిగా పక్కన పెట్టి, మూడు రోజులు ప్రపంచం మర్చిపోయి జీవించామంటో అది నిజంగా మన జీవితంలో అరుదైన అనుభూతి. అమ్మ చేతి వంటలో ఉన్న ప్రేమ రుచి, ఆరుబయట అందరూ కలిసి కూర్చుని నవ్వుతూ మాట్లాడిన ఆ క్షణాలు డబ్బుతో కొనలేని సంపదగా మన మనసుల్లో నిలిచిపోయాయి. పిల్లలు తాతయ్యగారితో కలిసి పంట పొలాలకు వెళ్లి, ప్రకృతితో మాట్లాడినట్లుగా గడిపిన ఆ సమయం వారి జీవితాల్లో ఒక మధురమైన జ్ఞాపకంగా మారుతుంది. ఆ ప్రశాంత వాతావరణంలో వాళ్ల ముఖాల్లో కనిపించిన చిరునవ్వొ మన పండుగల గొప్పతనానికి నిదర్శనం. కానీ ఆనందం ఎంత తీపిగా ఉంటుందో, ఊరిని వదిలి వెళ్లే క్షణం అంతే బాధగా ఉంటుంది. మళ్లీ ఉద్యోగాల కోసం ఊరు విడిచి బయలుదేరేటప్పుడు, పిల్లల కళ్లల్లో నీళ్లొ తల్లిదండ్రుల కళ్లల్లో మాటలకందని వేదన కనిపించింది. ఆ చూపులే మన హృదయాన్ని బరువెక్కించాయి. ఇంకో సంవత్సరం దాకా సొంత ఊరి జ్ఞాపకాలే మనకు తోడుగా ఉండబోతున్నాయన్న నిజం మరింత బాధను కలిగించింది.

మీ కోసం ఊరిలో తల్లిదండ్రులు ప్రతి రోజూ ఎదురు చూపులతో గడుపుతూనే ఉంటారు. మళ్లీ వచ్చే సంక్రాంతి కోసం ఆశగా ఎదురుచూస్తూ ఉంటారు. మీరు ఎక్కడ ఉన్నా, ఏ దేశంలో ఉన్నా మన సొంత ఊరు, మన తల్లిదండ్రుల ప్రేమ ఎప్పటికీ మారదు. ఆ ప్రేమను మర్చిపోకుండా, వారి క్షేమ సమాచారాన్ని తెలుసుకుంటూ, ప్రతి సంక్రాంతి పండుగకు ఆనందంగా ఊరికి రావాలని కోరుకుంటూ

*చివరి మాటగా..*

*ఊరు దూరమయ్యే ప్రతి అడుగులో*
*తల్లిదండ్రుల చూపులు వెంట వస్తాయొ*
*పిల్లల కళ్లలో కన్నీళ్లు*
*మన గుండెల్లో మౌనంగా మాటలవుతాయి..*

*నగరాల్లో జీవితం సాగినా*
*మన ఊపిరికి ఊరు గుర్తే బలం..*
*డబ్బు సంపాదన అవసరం కావచ్చు*
*కానీ మనసుకు అమ్మ ఒడే లోకరొ*

*మళ్లీ వచ్చే సంక్రాంతి వరకు*
*ఈ జ్ఞాపకాలే మనకు తోడు..*
*ఊరిని మర్చిపోకుండా*
*తల్లిదండ్రుల ప్రేమను గుండెల్లో దాచుకుందాం. మళ్లీ సంక్రాంతికి కలుద్దాం.*

# అక్షయ ఆర్థిక సేవలు



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం అక్షయ సమాజ సేవలో భాగంగా రాయవరం మండలం మాచవరం గ్రామానికి చెందిన కొవ్వూరి కిరణ్ కుమార్ రెడ్డి వాళ్ళ అమ్మచనిపోయిన వార్త వినగానే బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి కోమాలోకి వెళ్లి పెరాల్సిస్ వచ్చి కాలు చేయి లాగేసింది ఆయన తమ్ముడు కూడా హ్యాండీక్యాప్డ్ వీళ్ళకి తల్లిదండ్రులు లేరు కిరణ్ కుమార్ రెడ్డి అక్షయ సేవా సంస్థను సహాయం కోరగా మూడు నెలల నుంచి మన అక్షయ సేవా సంస్థ సభ్యులు కొవ్వూరి దుర్గ రెడ్డి సత్తి ఆంజనేయ రెడ్డి నెలకు 15000 వసతి వైద్య ఖర్చులకు ఇస్తున్నారు అలాగే ఈరోజు అక్షయ సేవా సంస్థ నుండి10000. రూపాయలు సంస్థ సభ్యురాలు కే.పావని 1000. మొత్తం .11000 రూపాయలు సంస్థ సభ్యులు చేతుల మీదుగా కిరణ్ కుమార్ రెడ్డికి ఇవ్వడం జరిగింది. దీనికి సహకరించిన సభ్యులందరికీ ధన్యవాదములు తెలియజేసారు.

### ఎవరెస్ట్ బేస్ క్యాంపుకు ఎంపికైన

# దివ్యాంగ విద్యార్థులకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అండ

### రూ.20 వేలు ఆర్థిక సాయం అందించి, ప్రోత్సాహం



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు భవిత కేంద్రంలో చదువుకుంటూ ఎవరెస్టు శిఖరం బేస్ క్యాంప్ శిక్షణకు ఎంపికైన విద్యార్థులకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం అండగా నిలిచారు. శిక్షణకు రూ. 20 వేల 600/- ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించారు. వివరాల్లోకెళితే కాజులూరు భవితా కేంద్రంలో చదువుతున్న ముగ్గురు దివ్యాంగులు పితాని రూపాసాయి, సిహెచ్ వేణు శ్రీ,(ఓపెన్ ఇంటర్) దాసరి శివ శేషాద్రిలు సమగ్ర శిక్షా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎవరెస్ట్ బేస్ క్యాంపునకు సెలెక్ట్ అయ్యారు. ఈ విషయాన్ని వీరికి శిక్షణ అందిస్తున్న కోచ్ ఎం.జయ ప్రకాష్ రెడ్డి మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి దృష్టికి తీసుకువచ్చారు. వీరికి గండికోటలో నెల రోజుల శిక్షణ అనంతరం లడఖ్ లో అడ్వెంచర్ క్యాంప్ జరుగుతుందని తెలిపారు. దీనికి స్పందించిన మంత్రి సుభాష్ అభినందనలు తెలియజేసి, వీరి రవాణా, ఇతర ఖర్చుల నిమిత్తం సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం ద్వారా రూ. 20,600/- ఆర్థిక సహాయం అందించారు. దివ్యాంగులైన భవిత కేంద్రాల విద్యార్థులను ప్రోత్సహించడం పట్ల విద్యార్థులు, కోచ్ జయ ప్రకాష్ లు కృతజ్ఞతలు తెలిపారు. రామచంద్రపురం నియోజకవర్గం నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం విశేషం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ పెంకె అన్నపూర్ణ, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



### అగ్ని ప్రమాద బాధితులకు

# ఆర్థిక సహాయం పంపిణీ




**రౌతులపూడి, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం సార్లంక గ్రామంల ఇటీవల అగ్నికి ఇళ్ళు ఆహుతి కాగా ఆ అగ్ని ప్రమాద బాధితులు 34 కుటుంబాల సభ్యులను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి రూ. 10,000 చొప్పున మొత్తం రూ. 3,40,000 లను కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షులు దాడిశెట్టి రాజా ఆదివారం అందచేసారు.? అలాగే ఇవే కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 5,000లు చొప్పున మొత్తం రూ. 1,70,000 లను, నగదుతో పాటు బట్టలనూ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, వైసిపి నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు, శ్రేణులు ఉన్నారు.

**అన్నవరంలో....**

శంఖవరం మండలం అన్నవరం కొత్తపేటలోని బుధవారం రాత్రి 3 గంటలకు జరిగిన అగ్ని బాధిత కుటుంబాన్ని పంచాయతీ ఉప సర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు ఇతోధిక సహాయం చేసి ఆదుకున్నారు. 24 కేజీల గిద్దమసూరి బియ్యం మూటను, అవసరమైన కూరగాయలు, కొంత ఆర్ధిక సహాయం తన వంతు నైతిక బాధ్యతగా అందించారు. వారికి ధైర్యం చెప్పారు. ఇదే కుటుంబానికి అన్నవరం తెలుగుదేశం పార్టీ నాయకులు, శంఖవరం మండలం మాజీ ఎంపీపీ బొమ్మిడి సత్యన్నారాయణ, ప్రభుత్వ అడ్వకేట్ రాజాల చిట్టిబాబు, అన్నవరం మాజీ ఎంపిటిసీ సభ్యులు మద్దు వీరబాబు, రాయవరపు శ్రీను, కందిపలి నేరుబాబు, పలివెల సతీష్, కడుపుకుట్ల కృష్ణ సమిష్టిగా బాధిత కుటుంబానికి తమ వంతు తక్షణ ఆర్ధిక సాయంగా రూ. 5,000 ల నగదును అందజేసి తమ మానవత్వానికి మారుపేరుగా నిలిచారు.

# ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు.. ఒక వ్యవస్థ

**మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు**

**ఇందుకూరుపేటలో ఎన్టీఆర్ 30వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన తెలుగు తమ్ముళ్లు**



**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాలతో దేవీపట్నం మండలం ఇందుకూరుపేట తెలుగుదేశం పార్టీ మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చంటిబాబు మాట్లాడుతూ కిలో బియ్యం రూ.2కే అందించి, పేదలకు పక్కా ఇళ్ళు నిర్మించడం, పటేల్ -పట్వారీ వ్యవస్థ ను రద్దు చేసి మండల వ్యవస్థను తీసుకు రావడం వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవడం తో పాటు కూడు గూడ గుడ్డ అనే నినాదం తో పార్టీని ప్రజలకు చేరువ చేసి అప్పటి ప్రధాని ఇందిరాగాంధీని ఎదురించి పార్టీని స్థాపించిన తొమ్మిది నెలలకే అధికారం లోకి రావడం ఆయనకే సాధ్యం అయిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు, క్లస్టర్ ఇంచార్జ్ ముచ్చు వీర వెంకట సత్యనారాయణ, అరకు పార్లమెంటు అధికార ప్రతినిధి కారం పోశమ్మ, గండి పోచమ్మ ఆలయ చైర్మన్ మలుగుల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కీర్తి గంగాధర్, సొసైటీ డైరెక్టర్ పల్లపాటి నాగేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు, మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జొన్నల రాంబాబు, ఎస్టీ సెల్ అధ్యక్షులు సోదే వెంకన్న దొర, బీసీ సెల్ అధ్యక్షులు ముచ్చు త్రిమూర్తులు, తెలుగు యువత అధ్యక్షులు జొన్నల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పేరుగాని ఏసుబాబు, సీనియర్ నాయకులు రేలంగి రాంబాబు, సీనియర్ నాయకులు మట్ట నరసింహమూర్తి, సొసైటీ డైరెక్టర్ కాళ్ళ సత్యం రాజు, ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి కుటుంబ రెడ్డి, బూరుగు చిన్ని, పుట్టపల్లి మల్లేశ్వరరావు, పాతాళ వీర పండు, రాజారెడ్డి, కొణతల చిట్టిబాబు, ఈత శివాజీ, కామిశెట్టి శ్రీనివాస్, సత్తిబాబు, చిక్కల బూరయ్య , జోగి కాసు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

### కోనసీమలో రౌడీ షీటర్లకు

# పోలీస్ కౌన్సిలింగ్

**జిల్లా ఎస్పి రాహుల్ మీనా ఆదేశాలు**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) రాహుల్ మీనా ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లను సంబంధిత స్టేషన్లకు పిలిపించి ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షించడం, నేర ప్రవృత్తులను నియంత్రించడం, రౌడీయిజం, గూండాయిజానికి పూర్తిగా అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ కౌన్సిలింగ్‌లో భాగంగా రౌడీ షీటర్లకు చట్ట పరిమితులు, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించి, పాత నేర చరిత్రను విడిచిపెట్టి సమాజంలో మంచి పౌరులుగా జీవించాల్సిందిగా మార్గనిర్దేశం చేశారు. అలాగే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టంగా హెచ్చరించారు. నేరాలకు దూరంగా ఉంటూ గౌరవప్రదమైన జీవనోపాధి మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్ మాట్లాడుతూ, జిల్లాలో అసాంఘిక శక్తులకు తావు లేదని, రౌడీయిజం, గూండాయిజాన్ని పూర్తిగా నియంత్రిస్తామని తెలిపారు. నేరాలకు పాల్పడే వారిపై, పాత నేరాలను పునరావృతం చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం ద్వారా రౌడీ షీటర్లు తమ ప్రవర్తనను మార్చుకుని శాంతియుత జీవనం గడుపుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఆటో తగిలిందని..

# స్థంబానికి కట్టేసి బీర్ బాటిళ్లతో దాడి

అలాంటి ఉదంతమే ఒకటి ఆంధ్రప్రదేశ్ లోని పామూరు మండలంలో చోటు చేసుకుంది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఉదంతం.. తాజాగా ఆ దుర్మార్గ ఘటనకు సంబంధించిన వీడియో బయటకురావటంతోనే సాధ్యమైంది. చిన్న ఉదంతాలకు సైతం దుర్మార్గంగా వ్యవహరించటం.. చదివినంతనే ఒళ్లు వణికేలా దౌర్జన్యాలకు పాల్పడే వైనాల్ని చూసినప్పుడు.. ఇలాంటి వారి విషయంలో పోలీసులు మరింత కఠినంగా వ్యవహరించాలన్న మాట బలంగా వినిపిస్తూ ఉంటుంది. అలాంటి ఉదంతమే ఒకటి ఆంధ్రప్రదేశ్ లోని పామూరు మండలంలో చోటు చేసుకుంది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఉదంతం.. తాజాగా ఆ దుర్మార్గ ఘటనకు సంబంధించిన వీడియో బయటకురావటంతోనే సాధ్యమైంది. అసలేం జరిగిందంటే.. ప్రకాశం జిల్లా పామూరు మండలంలోని గుంటుపల్లికి చెందిన మహర్షి ఆటో నడుపుతూ ఉంటాడు. నిమ్మకాయల లోడ్ తో తమ మండలానికి చెందిన బొట్లగూడురుకు బయలుదేరాడు. మార్గమధ్యంలో తన ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించే క్రమంలో.. నడిచి వెళుతున్న తిరుపతయ్య అనే వ్యక్తికి తన ఆటోను తాకించాడు. దీంతో.. స్వల్ప గాయాలయ్యాయి. దీంతో ఆగ్రహానికి గురైన తిరుపతయ్య స్నేహితులు, బంధువులు పలువురు కలిసి మహర్షి జుట్టు పట్టుకొని అతడి చొక్కా విప్పేసి.. అక్కడున్న ఒక రాడ్ కు కట్టేశారు. ఆ తర్వాత నుంచి అతడిపై దారుణ రీతిలో దాడి చేయటం మొదలుపెట్టారు. బీరు సీసాలు.. కర్రలతో దాడులకు దిగారు. వీరి ఆరాచకాన్ని అక్కడే ఉన్న ఒక యువకుడు తన సెల్ ఫోన్ లో రికార్డు చేశాడు. దీన్ని సోషల్ మీడియాలో పోస్టు చేయటంతో పెను సంచలనంగా మారింది. తమ దాడికి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసిన యువకుడి ఇంటికి వెళ్లి అతడిపై దాడికి పాల్పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం వీడియోలో ఉన్న ఆటో డ్రైవర్ ను సంప్రదించిన పోలీసులు అతడి వద్ద నుంచి కంప్లైంట్ తీసుకొని.. కేసు నమోదు చేశారు. మొత్తం పది మంది నిందితుల్లో ఇప్పటివరకు ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. మిగిలిన వారి కోసం గాలింపు చేపట్టారు. ఎంత ఆటో తగిలితే మాత్రం.. మరీ అంత దారుణంగా దాడి చేయటమా?

# గ్రీన్ హైడ్రోజన్, అమోనియా ఉత్పత్తికి కాకినాడే కేంద్రం

**అనుమతిచ్చిన ఏడాదిలో ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చడం సంతోషం - చరిత్ర తిరగరాయటం తెలుగువాళ్లతోనే సాధ్యం**

**దేశంలోనే అత్యుత్తమంగా ఏపీ క్లీన్-గ్రీన్ ఎనర్జీ పాలసీ - గ్లోబల్ సంస్థలు ఏపీ నుంచి కార్యకలాపాలు నిర్వహించాలి**

**విద్యుత్ కొనుగోలు ధరను రూ.1.19 మేర తగ్గించేలా కృషి**

**కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టు శంకుస్థాపనలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రీన్ హైడ్రోజన్-గ్రీన్ అమోనియా ఉత్పత్తికి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ కీలకమైన రాష్ట్రంగా అవతరిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా ప్రాజెక్టును కాకినాడలో ఏర్పాటు చేయటం సంతోషకరమని అన్నారు. ఈ ప్రాజెక్టుతో కాకినాడవైపు ప్రపంచం మొత్తం చూస్తుందని వ్యాఖ్యానించారు. 2029-30 నాటికి ఏఎమ్ గ్రీన్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అత్యుత్తమంగా మారాలని ఆకాంక్షించారు. శనివారం కాకినాడలో గ్రీన్ కో అనుబంధ సంస్థ ఏమ్ గ్రీన్? ఏర్పాటు చేస్తోన్న గ్రీన్ అమోనియా ప్లాంటుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్?తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన ప్లాంట్ నమూనాను పరిశీలించారు. 495 ఎకరాల్లో, 2 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తోన్న ఈ ప్లాంట్ పూర్తైతే ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల అమోనియా ఉత్పత్తి కానుందని సంస్థ ప్రతినిధులు వివరించారు.

**2027 జూన్‌కు 1.5వీమీ గ్రీన్ అమోనియా ఉత్పత్తి ప్రారంభం**

ఈ ఏడాది సంక్రాంతి పండుగను ప్రజలు అద్భుతంగా జరుపుకున్నారని, ఇదే సమయంలో ప్రపంచం మొత్తం చూసే ఈ ప్లాంట్ శంకుస్థాపన జరగడం సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...'30 లక్షల మందికిపైగా ఆంధ్రప్రదేశ్?లోని తమ స్వస్థలాలకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చారు. హైదరాబాద్ నుంచి 3 లక్షల వాహనాల్లో పండగ కోసం ఏపీకి వచ్చారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా జగ్గన్నతోట ప్రభల తీర్థం ఉత్సవాలు అత్యద్భుతంగా నిర్వహించారు. ఇదే సమయంలో ఏఎం గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రమోటర్లకు అభినందనలు. గత ఏడాది గ్రీన్ అమోనియా ప్రాజెక్టు ఏర్పాటుకు అనుమతి ఇచ్చాం. సరిగ్గా ఏడాదిలో కార్యరూపం దాల్చింది. 2027 జూన్ కల్లా గ్రీన్ అమోనియా ఉత్పత్తి ప్రారంభం అవుతుంది. చరిత్ర తిరగ రాయటం తెలుగువాళ్ల వల్లే సాధ్యం అవుతుంది. కాకినాడ నుంచి జర్మనీకి గ్రీన్ అమోనియా సరఫరా అవుతుంది. గతంలో గ్రే అమోనియా తయారీని నాగార్జునా ఫెర్టిలైజర్స్ చేపట్టింది. ఇప్పుడు అదే ప్రాంతంలో గ్రీన్ అమోనియా తయారు చేసి పర్యావరణహిత ఉత్పత్తులు తయారవుతాయి. పర్యావరణ సమతుల్యత సాధించటమే ప్రస్తుతం ఉన్న లక్ష్యం. అందుకు అనుగుణంగా ప్రణాళికలు జరుగుతున్నాయి' అని సీఎం అన్నారు.

**ప్రధాని మోదీ లక్ష్యాలకు అనుగుణంగా...**

'ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. ఆయన నిర్దేశించిన లక్ష్యాన్ని అందిపుచ్చుకుని ఏపీలో 160 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని తయారు చేయాలని నిర్ణయించుకున్నాం. సోలార్ ప్యానెళు ఇళ్లపై ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఉత్పత్తి చేస్తూ వినియోగదారులు ప్రోజ్యూమర్లుగా మారారు. ఏపీ తీర ప్రాంతంలో 20 పోర్టులు రాబోతున్నాయి. సౌర, పవన, జల విద్యుత్, పంప్డ్ స్టోరేజీ లాంటి విద్యుత్ ఉత్పత్తికి, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా ఉత్పత్తికి ఏపీ అనుకూలమైన రాష్ట్రం. కాకినాడలో నిర్మిస్తున్న ఈ ప్లాంట్ ద్వారా గ్రీన్ హైడ్రోజన్, అమోనియా, ఇథనాల్, గ్రీన్ మాలిక్యూల్స్ లాంటి ఉత్పత్తులు వస్తాయి. ఇకపై ప్రపంచంలో ఎక్కడైనా సరే గ్రీన్ ఎనర్జీ గురించి చర్చ వస్తే కాకినాడ పేరే వినిపిస్తుంది. గ్రీన్ హైడ్రోజన్, అమోనియా ద్వారా ప్రపంచ పటంలో కాకినాడ నిలుస్తుంది' అని ముఖ్యమంత్రి అన్నారు.



**ఏపీ క్లీన్-గ్రీన్ ఎనర్జీ పాలసీ దేశంలోనే భేష్**

'కాకినాడలోనే 2 గిగావాట్ల సామర్థ్యం ఉన్న ఎలక్ట్రోలైజర్స్ తయారీకి ఏఎమ్ గ్రీన్ నిర్ణయించటం అభినందనీయం. ఏపీ క్లీన్, గ్రీన్ ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ పాలసీ-2024 దేశంలోనే అత్యుత్తమంగా ఉంది. పారిశ్రామిక రంగానికి అనుకూలమైన విధానాల ద్వారా పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకురావటమే మా ప్రభుత్వ లక్ష్యం. ఒక్క నిమిషం కూడా ఆలస్యం చేయకుండా పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నాం. గ్రీన్ అమోనియా ద్వారా ప్రకృతి సేద్యానికి కూడా ఎంతో ఉపయోగం ఉంటుంది. తద్వారా పర్యావరణానికి మేలు, ప్రజల ఆరోగ్యానికి రక్షణ. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా అభివృద్ధి జరిగి సంపద రావాలి. తద్వారా సంక్షేమం జరగాలి' అని సీఎం అన్నారు.

**ట్రాన్స్ మిషన్ నష్టాలు తగ్గించే ప్రయత్నం**

'దేశానికి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం మన రాష్ట్రానికే వచ్చాయి...దీనికి కారణం ఆంధ్రప్రదేశ్?పై ఉన్న నమ్మకం. రాష్ట్రంలో విద్యుత్ కొనుగోలు భారాన్ని రూ.1.19 మేర తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇప్పటికే యూనిట్?కు 29 పైసల మేర కొనుగోలు భారాన్ని తగ్గించాం. ట్రాన్స్ మిషన్ నష్టాలు కూడా తగ్గిస్తాం. విశాఖకు 1 గిగావాట్ సామర్థ్యంతో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ ముందుకు వచ్చింది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, క్వాంటం వంటి రంగాలపై దృష్టి సారించి భవిష్యత్‌కు నాంది పలికాం. ఈ ఏడాదిలోనే అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు ప్రారంభం అవుతాయి. రాష్ట్రంలో స్పేస్ టెక్నాలజీ లాంటి సాంకేతికతపై కూడా పెద్ద ఎత్తున పురోగతి సాధిస్తాం. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ నాలెడ్జ్ ఎకానమీకి కేంద్రంగా మారుతుంది. గ్లోబల్ సంస్థలు ఏపీ నుంచి కార్యకలాపాలు నిర్వహించాలని పిలుపునిస్తున్నాను. రాష్ట్రంలోకి వచ్చే పెట్టుబడులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది' అని పెట్టుబడిదారులకు ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

# వైఎస్సార్ కే నో చెప్పాను... అయ్యన్న ఇంట్రెస్టింగ్ ఫ్లాష్ బ్యాక్!

టీడీపీలో అత్యంత సీనియర్ నాయకులు అతి కొద్ది మంది ఉంటే అందులో ప్రస్తుత శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఒకరు. ఆయన స్వయంగా ఎన్టీఆర్ నుంచి టికెట్ ని పొందిన వారు, 1983లో అన్న గారితో పాటే రాజకీయ రంగ ప్రవేశం చేసిన వారు. పాతికేళ్ళ వయసులోనే ఎమ్మెల్యే అయిపోయారు. ఆ తరువాత రెండేళ్ళకే మంత్రి కూడా అయిపోయారు. తన కెరీర్ లో అనేక మంత్రిత్వ శాఖలను చేపట్టిన అయ్యన్న విశాఖ జిల్లా నర్సీపట్నం నుంచి మొత్తం ఏడుసార్లు గెలిచి రికార్డు బ్రేక్ చేశారు.

కాంగ్రెస్ పిలుపు వస్తే :

తన నియోజకవర్గంలో అన్న గారి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ తో తన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తాను టీడీపీలోనే పుట్టాను, అందులోనే ఉన్నతమైన రాజకీయ జీవితాన్ని పొందాను అన్నారు. చివరికి తాను టీడీపీ జెండా కప్పుకునే పోతాను అని ఎమోషనల్ అయ్యారు. తన జీవితం మొత్తం టీడీపీదే అని చెప్పారు. తాను పార్టీ మారేది అన్నది ఎపుడూ లేదని ఎప్పటికీ ఉండదని స్పష్టం చేశారు. తనను ఒకసారి వైఎస్సార్ కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు అని అయ్యన్న ఫ్లాష్ బ్యాక్ స్టోరీని చెప్పారు. అయితే తాను కాంగ్రెస్ లో చేరేది లేదని వైఎస్సార్ కి కూడా స్పష్టంగా చెప్పాను అని అన్నారు. తాను టీడీపీ మనిషిని అని అదే తన ఏకైక పార్టీ అని అయ్యన్న చెప్పారు.

నీకు డెబ్బై... నాకు ఎనభై : ఇదిలా ఉంటే ఈ సభలో పాల్గొన్న రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే



గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడికి డెబ్బై ఏళ్ళు అయితే తనకు ఎనభై ఏళ్ళు అని అన్నారు తామిద్దరం 95 ఏళ్ళు పైగా జీవిస్తామని చెప్పారు. తాము చివరి దాకా టీడీపీ కోసమే పనిచేస్తామని చెప్పారు. టీడీపీకి అయ్యన్నపాత్రుడు తన అవసరం ఇంకా ఎంతో ఉందని అన్నారు. అయ్యన్న రాజకీయాల్లో కొనసాగాలని కోరారు. తమ ఇద్దరూ అంటే అన్న గారికి ఎంతో ప్రేమ అన్నారు, దగ్గరుండి మిరపకాయ బజ్జీలు తినిపించారు అని గోరంట్ల గుర్తు చేసుకున్నారు.

నిజాయితీయే బలం : ఇక టీడీపీలో తాము దశాబ్దాలుగా కొనసాగుతున్నామంటే నిజాయితీయే తమ బలం అన్నారు. అయ్యన్న తానూ ముక్కు సూటిగా ఉంటామని అందుకే తాము చెప్పే మాటలకు పార్టీలో ఎంతో విలువ ఉంటుందని అన్నారు. అయ్యన్న స్పీకర్ గా ఉన్నందువల్ల తనకు సభలో మాట్లాడేందుకు అధిక సమయం ఇవ్వాలని ఈ సందర్భంగా గోరంట్ల కోరడం మరో విశేషం. ఇక తెలుగుదేశం పార్టీ ఖ్యాతిని ఎన్టీఆర్ ఎంతో ఎత్తుకు తీసుకుని వెళ్ళారని ఆయన ఖండాంతరాలకు తెలుగు వాడి ఘనతను తీసుకెళ్ళారని చెప్పారు. టీడీపీతోనే అభివృద్ధి ఉందని టీడీపీతోనే ఏపీ అన్ని విధాలుగా ముందుకు సాగుతోందని గోరంట్ల అన్నారు. మొత్తానికి చూస్తే కనుక టీడీపీ పెట్టాక అన్న గారి చేతుల మీదుగా తొలి టికెట్లు పొందిన ఇద్దరు సీనియర్ నేతలు అయ్యన్న గోరంట్ల ఈ రోజుకీ టీడీపీలో కొనసాగుతూ పార్టీ నాలుగున్నర దశాబ్దాల చరిత్రలో భాగం అయ్యారని తమ్ముళ్ళు అంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.





తెలుగు వారి ఖ్యాతిని

# ప్రపంచానికి తెలిపిన మహా నేత ఎన్టీఆర్

**అవినీతి రహిత పాలనే ఆయనకు నిజమైన నివాళి - ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో గన్ని కృష్ణ**
**- పారిశుద్ధ్య సిబ్బందికి దుప్పట్లు, పండ్లు పంపిణీ**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహనేత అన్న నందమూరి తారక రామారావు అని,ఆయన ఆశయ సాధనలో భాగంగా అవినీతి రహిత పాలన అందించడమే ఆయనకు నిజమైన ఘన నివాళి అవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ఆదివారం శ్రీరామనగర్ లోని వారి నివాసం వద్ద కార్యక్రమం నిర్వహించారు. తొలిత ఎన్టీఆర్ విగ్రహానికి గన్ని కృష్ణ,తానా ప్రతినిధి చంద్రు సతీష్,తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్ ఆవిష్కరించారు. ఆ తరువాత పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు.అనంతరం గన్ని కృష్ణ మాట్లాడుతూ ఢిల్లీ పెద్దల చేతుల్లో తెలుగు ప్రజలు బానిసల్లా బ్రతుకుతున్న సమయంలో చలనచిత్ర రంగంలో వెలుగొందుతున్న ఎన్టీఆర్ రాజకీయ పార్టీని స్థాపించి 9 నెలల కాలంలోనే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని అన్నారు.అభివృద్ధి, సంక్షేమంతో పాటు అవినీతి మరక లేని సుపరిపాలన అందించారని పేర్కొన్నారు. పేద వాడికి కూడు,గూడు,గుడ్డ కల్పించడమే లక్ష్యంగా పనిచేశారన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా తన మంత్రివర్గంలో ఒక మంత్రి పదవేలు లంచం తీసుకున్నాడు అన్న కారణంతో ఆయనను మంత్రివర్గం నుండి తొలగించి పార్టీ నుండి కూడా బహిష్కరించి తన నీతివంతమైన పాలనను ఎన్టీఆర్ నిరూపించుకున్నారని గుర్తు చేశారు.ప్రజల కోసమే తెలుగుదేశం ఏర్పాటైందని,అందుకే ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా పార్టీ బలంగా ఉంటుందన్నారు.ప్రతి ఒక్కరూ ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. మహనీయులకు మరణం ఉండదనడానికి ఎన్టీఆర్ నిదర్శనమని అన్నారు.

ఈ కార్యక్రమంలో పందిరి మహదేవుడు సత్రం చైర్మన్ రెడ్డి మణేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు గంగిన హనుమంతరావు, ఉప్పులూరి జానకి రామయ్య ,నిమ్మలపూడి గోవింద్,గొర్రెల రమణ,కంటిపూడి శ్రీనివాస్,జక్కంపూడి అర్జున్,కొయ్యాన కుమారి,ఆర్యాపురం అర్బన్ బ్యాంకు డైరెక్టర్ ఎం.శ్రీనివాస్( కాపు),మరుకుర్తి రవియాదవ్, మాజీ కార్పొరేటర్లు జవ్వాది మురళీకృష్ణ,బొమ్మనమైన శ్రీనివాస్, రాచపల్లి ప్రసాద్, కోసూరి చండీప్రియ,పెనుగొండ రామకృష్ణ,ఉర్లంకల లోకేష్, మళ్ల వెంకటరాజు, కెవి శ్రీనివాస్, వానపల్లి శ్రీనివాస్, సింహాద్రి కోటిలింగేశ్వరరావు, కంచిపాటి గోవింద్ బెజవాడ వెంకటస్వామి చాన్ భాష వానపల్లి సాయిబాబా సింహాద్రి లోకేష్ మెహబూబ్ ఖాన్,కొత్తల కిషోర్,సయ్యద్ ఫయాజ్,చించినాడ తాతాజీ,కవులూరి వెంకట్రావు,ఎవి సత్యనారాయణ,జాలెం నాని,అప్పలరాజు ,మోత నాగలక్ష్మి,కెవిడి భాస్కర్,బిజెపి ఆచారి,యాదల వెంకటరత్నం,పువ్వల జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

**కోటిపల్లి బస్టాండ్ వద్ద.....**

తెలుగుదేశం పార్టీ నాయకులు నిమ్మలపూడి గోవింద్ ఆధ్వర్యంలో కోటిపల్లి బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి గన్ని కృష్ణ,పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ సేవలను స్మరించారు

**ఇన్నీసుపేటలో....**

తెలుగుదేశం పార్టీ నాయకులు,దివంగత బొదిరెడ్ల ఏడుకొండలు ఆధ్వర్యంలో ఇన్నీసుపేటలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. గన్ని కృష్ణ పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి,చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**ఎన్టీఆర్ మోమోరియల్ పార్కులో...**

తెలుగుదేశం పార్టీ నాయకులు చెన్నుపాటి భానుప్రకాష్ ఆధ్వర్యంలో ఎకెసి కళాశాల పక్కన ఉన్న ఎన్టీఆర్ మోమోరియల్ పార్కులో వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి గన్ని కృష్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి వీర్రాజు,మార్ని బుజ్జి,రెడ్డి వెంకన్నదొర,సజ్జా సుబ్బారావు చిట్టూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కళాకారులను పోషించాల్సిన

# బాధ్యత మన అందరిది : కంబాల

**4.80లక్షల రూపాయలు విరాళం**





**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం శ్రీరంగపట్నంలో ఎంతో వైభవోపేతంగా నిర్వహించిన చెరువుగట్టు శ్రీ దేవి గౌరీశంకరుల రథోత్సవం, గౌరీచౌక్ వద్ద కొలువైన శ్రీ గౌరీ శంకరుల రథోత్సవం సందర్భంగా శనివారం రాత్రి నిర్వహించిన పలు ఈవెంట్స్ కార్యక్రమాలకు సుమారు 4.80 లక్షల రూపాయలు విరాళాన్ని అందజేసినట్లు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. చెరువుగట్టు గౌరీచౌక్ సెంటర్లోని జబర్దస్త్ టీం బుల్లెట్ భాస్కర్ కార్యక్రమాన్ని తిలకించి, 2.30 లక్షల రూపాయలు, కళాకారులకు 20వేలు రూపాయలు విరాళం అందించారు. అదేవిధంగా దేవిచౌక్ సెంటర్లోని ఐజీ ఈవెంట్ కార్యక్రమాన్ని తిలకించి,1.50లక్ష లు కళాకారులకు 20వేలు రూపాయలు విరాళం అందించారు. అనంతరం శివాలయం వద్ద నిర్వహిస్తున్న హరిచంద్ర నాటకాన్ని తిలకించి,12మంది కళాకారులకు ఒక్కొక్కరికి 5వేల రూపాయలు చొప్పున 60వేల రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రాతికగా నిలుస్తున్న కళాలను, కళాకారులను ప్రోత్సహించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆపదలో ఉన్నవారికి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, కళాకారులకు ఏ సహకారం కావలసిన తాను ముందు ఉంటానన్నారు. అనంతరం శ్రీరంగపట్నం గ్రామ తరఫున కంబాలకు పూలమాలలు వేసి,సాల్వో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, పలువురు ఎన్డీఏ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నాయకులు పిట్టాను పరామర్శించిన కంటే



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలోని బూరుగుపూడి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు పిట్టా కృష్ణ మాతృమూర్తి సూరమ్మ ఇటీవల మృతి చెందారు. ఆదివారం వైయస్సార్సీపి జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యులు కంటే వినయ్ తేజ తదితరులు పిట్టాను పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం స్వర్గీయ సూరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదే గ్రామానికి చెందిన పెనుగుల శుభకరరావు తండ్రి ఇటీవల మృతి చెందారు. శుభకరరావును పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు వైసిపి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 1984-85 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలియక

**పదవ తరగతి ఉత్తీర్ణతలో ఉత్తమ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం - నిరుపేదలకు చీరలు పంపిణీ**



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట ఎస్ వి ఎస్ ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1984-85 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక కాపు భవన్ లో ఆదివారం జరిగింది. ఆనాటి విద్యార్థుల సమావేశం లో ఈ బ్యాచ్ లో కలిసి చదువుకున్న ఇనప కోళ్ల గణేష్ చౌదరి, విజయలక్ష్మి ఫైనాన్స్ అధినేత కర్రి వెంకట రమణ, టిడిపి నాయకులు సూరంపూడి గని రాజు లు ముఖ్య అతిథులు గా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, నిర్వాహకులు వాద్రేవు శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది ఎస్ వి ఎస్ ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి లో 573 మార్కులు సాధించిన ముమ్మసాని దయా సాగర్ కు రూ 8 వేలు, 563 మార్కులు సాధించిన కోసూరి వరుణ్ సంతోష్ కు రూ 4 వేలు నగదు బహుమతులు అందజేశారు.సుమారు 50 మంది కి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో ఆనాటి పదవ తరగతి ఏ బి సి సెక్షన్ లకు సంబంధించిన సుమారు 80 మంది పాల్గొన్నారు. విద్యార్థులు తమ అనుభవాలు పంచుకున్నారు. ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎఫ్ ఎస్ గౌరవ సలహా కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ సయ్యద్ హుస్సేన్, కార్యనిర్వహక కమిటీ సభ్యులు యేలేటి శ్రీనివాస్(డిస్కో), అవసరాల ధర్మరాజు,దూలం నాగేశ్వరరావు, శెట్టి నాగేశ్వరరావు, చింతల శ్రీనివాస్, గ్రంథి నమశ్శివాయ, నామాల సత్యనారాయణ, ఎండి అల్తాఫ్, సిరా జోజీబాబు, సయ్యద్ రబ్బానీ, ఎండి ఖాజా, షా హస్తే హుస్సేన్, యలమంచిలి శ్రీనివాస్, అంగర శ్రీనివాస్, సుంకర బాలాజీ, గుణ్ణం సత్యనారాయణ, పాంద్రంకి శ్రీనివాస్, పున్నంరాజు శ్రీహరి, కందుల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడిన వ్యక్తులను

# పరామర్శించిన ఎమ్మెల్యే బలరామకృష్ణ



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలంలోని మునికూడలి గ్రామానికి చెందిన నాత్రి శ్రీను, ఈలి నాగేంద్ర కారు ప్రమాదంలో గాయపడి రాజమహేంద్రవరం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలుసుకుని వారిని పలుకరించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలనికోరారు.

# ఎన్టీఆర్ ఆత్మ గౌరవానికి ప్రతీక : కాండ్రు శేఖర్



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలంలోని రఘుదేవపురం గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. చిన కొండేపూడి సొసైటీ చైర్మన్ కాండ్రు శేఖర్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రత్యేక అని ప్రజల హృదయాలలో ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు గ్రామ ప్రముఖులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానాయకుడి సేవలను స్మరించుకున్నారు.

# పిన్నెల్లిలో దళిత యువకుడి హత్యను తీవ్రంగా ఖండించిన

# రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పలివెల



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** పల్నాడు జిల్లా పిన్నెల్లిలో దళిత యువకుడు మందా సాల్మన్‌ను పాశవికంగా హత్య చేయడం దారుణమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల సుధాకర్ అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో దళితులకు రక్షణ కరువైందని మండిపడ్డారు. సాల్మన్ హత్య అత్యంత దారుణమని, రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని విమర్శించారు. బాధితుడి కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు దళితులపై జరుగుతున్న దాడులపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దళితుల హక్కులను కాలరాస్తున్నారని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు.

తెదేపాను స్థాపించిన తొమ్మిది నెలల్లోనే

# అధికారం చేపట్టిన నాయకులు ఎన్టీఆర్

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు**
**రాయవరంలో ఘనంగా నివాళులర్పించిన టిడిపి శ్రేణులు**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ వుండవిల్లి రాంబాబు సూచనల మేరకు, తెలుగు దేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోటా రమణ ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకులంతా కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీని స్థాపించిన కేవలం 9 నెలల్లోనే అధికారం చేపట్టన ఘనత ఎన్టీఆర్‌కే చెందుతున్నారు. భారతదేశ చరిత్రలో మరే ఇతర ముఖ్యమంత్రిలు, ప్రధానమంత్రులు సైతం ఎన్నడూ అవలంభించని సంక్షేమ పథకాలతో, పాలనా పరమైన సంస్కరణలతో మహిళలకు ఆస్తి హక్కు, రెండు రూపాయలకే కిలో బియ్యం, వృద్ధాప్య పింఛన్ వంటి సంక్షేమ పథకాలను ప్రారంభించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పరిపాలనలో విసిగెత్తి పోయిన నాయకులను ఒక తాటి మీదకు తీసుకురావడంలో ఎన్టీఆర్ ముఖ్య పాత్ర పోషించారని వివరిస్తూ ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వల్లూరి శ్రీనివాస్ చౌదరి, మల్లిపూడి చిన్న, చల్లా సత్యనారాయణ, ఐ టిడిపి నాయకులు దొంతంశెట్టి బాల కేదారీశ్వరుడు, వెలుగుబంట్ల గోపి, ఎస్సీ సెల్ నాయకులు కందుకూరి గంగరాజు, చంద్రమళ్ళ రాజు, మచ్చా సూర్యారావు, ఇండుగమెల్లి అరుణ్ కుమార్, నేతల సురేష్, వెదురుపాక కార్యకర్తలు కొవ్వూరి చంటిరెడ్డి, సత్తి శ్రీనివాసరెడ్డి, వడ్డాది చిన్న కృష్ణమరాజు స్థానిక టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ధ్యాన శిక్షణ తరగతులను

# సద్వినియోగం చేసుకోవాలి

**ప్రతినెలా అమావాస్య రోజున ధ్యాన గురువులచే శిక్షణ**
**2019 నుండి కార్యక్రమాలు చేట్టిన కాశీ విశ్వనాథ్, ఫణి కృష్ణారెడ్డిలు**
**35వ ధ్యాన శిక్షణలో పాల్గొన్న గురువు భాస్కర రెడ్డి**



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సర్వరోగ నివారిణి, ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితి కి తీసుకెళ్ళే ఈ అద్భుత ఉచిత ఆధ్యాత్మిక కార్యక్రమంను ప్రజలు వినియోగించుకోవాలని యోగా గురువు వెలగల ఫణికృష్ణారెడ్డి పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలో గల శ్రీవెలగల వెంకటరెడ్డి ధ్యాన మందిరంలో గ్రామ పెద్దలు కాశీ విశ్వనాథ్, ఫణి కృష్ణారెడ్డి ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి నెలలోనూ అమావాస్య రోజున పలు ప్రాంతాల నుండి ధ్యాన గురువులను తీసుకుని వచ్చి ధ్యాన మందిరంలో 2019 సంవత్సరం నుండి ఉచిత ధ్యాన శిక్షణ ఆత్మ జ్ఞాన తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా అమావాస్య, ఆదివారం నిర్వహించిన 35 వ ధ్యాన శిక్షణ శిబిరంలో మాచవరం ధ్యాన గురువు భాస్కర్ రెడ్డి పాల్గొని ధ్యాన శిక్షణ అందించగా,ఈ కార్యక్రమానికి సుమారు 50,60 మంది హాజరై ధ్యాన శిక్షణ పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం ధ్యాన గురువు భాస్కర రెడ్డి ని నిర్వాహకులు కాశీ విశ్వనాథ్, యోగా గురువు ఫణికృష్ణారెడ్డి లు సన్మానించి జ్ఞాపిక ను అందచేసారు. ఈ సందర్భంగా ఫణి కృష్ణారెడ్డి మాట్లాడుతూ సర్వరోగ నివారిణి, ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకెళ్ళే ఈ అద్భుత ఉచిత ఆధ్యాత్మిక కార్యక్రమంను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి, రాజ్యలక్ష్మి, యోగా సభ్యులు సునీత,రామతులశమ్మ తదితర గ్రామాలనుండి వచ్చిన ధ్యానులు పాల్గొన్నారు.

కేశవరం పోతురాజు ఉత్సవంలో

# స్వామి వారిని దర్శించిన ఎమ్మెల్సీ తోట



**కేశవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట మండలం కేశవరం లో ప్రసిద్ధి చెందిన శ్రీ గని పోతురాజు జాతర మహోత్సవంలో భాగంగా ఉత్సవాలు నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఆదివారం రాష్ట్ర సబ్ ఆర్డినేటరీ కమిటి చైర్మన్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు , స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సేవకు సెలవులు ఉండవని చాటిచెప్పిన స్ఫూర్తి ట్రస్ట్

**స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్‌లో నిత్యాఅన్నదాన ఐదవ వార్షికోత్సవం - వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన ముత్యాల దంపతులు**



**ధవలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదివారం ఉదయం స్థానిక ధవలేశ్వరం స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం వద్ద నిత్య అన్నదాన 5వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ట్రస్ట్ అధ్యక్షుడు పోసికుమార్, సత్య దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దాతలు జి జై కుమార్,జి జయప్రద గార్ల మనవడుజి నాగార్జున, జి.శ్రావ్య దంపతుల తనయుడు జి అర్చిష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు, బిస్కెట్లు, స్వీట్లు చాక్లెట్లు, ముత్యాల పోసి కుమార్ సత్యా దంపతులు అందజేశారు.ఈ సందర్భంగా పోసి కుమార్ మాట్లాడుతూ నిత్య అన్నదాన కార్యక్రమం నేటికీ ఐదు సంవత్సరములు పూర్తి చేసుకున్నందుకు. దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్ని వడిదుడుకులు ఎదురైనా, ప్రతినిత్యం గత ఐదు సంవత్సరములుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, సెలవు లేకుండా చేసేదాన్నే సేవా అంటారని,అలాంటి సేవ చేసే భాగ్యాన్ని కలగచేసిన ఆ భగవంతుడు కు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కె.వి.ఆర్ సాగర్, వాసవి,వృద్ధులు దివ్యాంగులు, నిరాశ్రయులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద శివలింగం ఎక్కడ ఉందో తెలుసా..?




బీహార్‌లోని తూర్పు చంపారన్ జిల్లాలోని మోతిహారిలోని కైత్వాలియా గ్రామంలో ప్రపంచంలోనే అతిపెద్ద శివలింగాన్ని ప్రతిష్టించారు. ఈ స్థాపన కోసం ఒక క్రేన్‌ను ఉపయోగించారు. వారణాసి, అయోధ్య నుండి వచ్చిన పండితులు మంత్రోచ్చారణల మధ్య శివలింగానికి ప్రాణప్రతిష్ట చేశారు. ప్రత్యేక పూజలు చేసి, హెలికాప్టర్ నుండి పూల వర్షం కురిపించారు. బీహార్‌లోని తూర్పు చంపారన్ జిల్లాలోని మోతిహారిలోని కైత్వాలియా గ్రామంలో ప్రపంచంలోనే అతిపెద్ద శివలింగాన్ని ప్రతిష్టించారు. ఈ స్థాపన కోసం ఒక క్రేన్‌ను ఉపయోగించారు. వారణాసి, అయోధ్య నుండి వచ్చిన పండితులు మంత్రోచ్చారణల మధ్య శివలింగానికి ప్రాణప్రతిష్ట చేశారు. ప్రత్యేక పూజలు చేసి, హెలికాప్టర్ నుండి పూల వర్షం కురిపించారు. ఈ సందర్భాన్ని వీక్షించడానికి అనేక మంది సాధువులు, ఋషులు సహా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. అంతకు ముందే అతి పెద్ద శివలింగాన్ని తమిళనాడులోని మహాబలిపురంలో సహస్ర శివలింగాన్ని సృష్టించారు. ప్రపంచంలోనే అతిపెద్ద శివలింగం 210 మెట్రిక్ టన్నుల బరువు ఉంటుంది. విరాట్ రామాయణ ఆలయంలో శివలింగ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. భారీ శివలింగాన్ని ఎత్తడానికి రెండు పెద్ద క్రేన్లను తీసుకువచ్చారు. భారీ క్రేన్ల సహాయంతో, శివలింగాన్ని ప్రతిష్టించారు. శివలింగ ప్రతిష్టాపన తర్వాత, హెలికాప్టర్ నుండి పూల వర్షం కురిపించారు. భోలేనాథ్‌పై దేశంలోని అనేక పవిత్ర నదుల నీటితో అభిషేకం చేశారు. ఈ 33 అడుగుల పొడవైన శివలింగం పూర్తిగా గ్రానైట్‌తో రూపొందించడం జరిగింది. దాదాపు 210 మెట్రిక్ టన్నుల బరువు ఉంటుంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద సింగిల్ శివలింగంగా భావిస్తున్నారు. ఇందులో 1008 చిన్న శివలింగాలు కూడా ఉన్నాయి దీని పేరు సహస్ర లింగంగా నామకరణం చేశారు. బీహార్‌లోని తూర్పు చంపారన్‌లో ఒక గొప్ప రామాయణ ఆలయాన్ని నిర్మిస్తున్నారు. పూర్తయిన తర్వాత, దాని ప్రధాన శిఖరం 270 అడుగులు పెరుగుతుంది. ఇది అయోధ్యలోని రామాలయం, ఢిల్లీలోని కుతుబ్ మినార్ కంటే ఎత్తుగా ఉంటుంది. రామాయణ ఆలయాన్ని 120 ఎకరాల్లో నిర్మిస్తున్నారు. నిర్మాణ పనులు పూర్తైతే, విరాట్ రామాయణ ఆలయం చరిత్రలో నిలిచిపోనుంది.

# భిక్షాటనతో కోట్లు కూడబెట్టిన కాస్ట్లీ బిచ్చగాడు..

## ఇతగాడి ఆస్తులు తెలిస్తే మైండ్ బ్లాక్..!





మధ్యప్రదేశ్‌లో భిక్షాటనకు సంబంధించి ఒక షాకింగ్ నిజం వెలుగులోకి వచ్చింది. ఇండోర్ వీధుల్లోని సరాఫా ప్రాంతంలో సంవత్సరాలుగా భిక్షాటన చేస్తున్న ఒక యాచకుడు ధనవంతుడిగా మారాడు. అతనికి మూడు ఇళ్ళు, ఒక కారు, మూడు ఆటో రిక్షాలు ఉన్నాయని మహిళా, శిశు అభివృద్ధి శాఖ అధికారులు తేల్చారు. ఆ యాచకుడిని మంగీలాల్‌గా గుర్తించారు. మధ్యప్రదేశ్‌లో భిక్షాటనకు సంబంధించి ఒక షాకింగ్ నిజం వెలుగులోకి వచ్చింది. ఇండోర్ వీధుల్లోని సరాఫా ప్రాంతంలో సంవత్సరాలుగా భిక్షాటన చేస్తున్న ఒక యాచకుడు ధనవంతుడిగా మారాడు. అతనికి మూడు ఇళ్ళు, ఒక కారు, మూడు ఆటో రిక్షాలు ఉన్నాయి. ఆ యాచకుడిని మంగీలాల్‌గా గుర్తించారు. మహిళా, శిశు అభివృద్ధి శాఖ నిర్వహిస్తున్న భిక్షాటన నిర్మూలన ప్రచారంలో భాగంగా మంగీలాల్‌ను రక్షించింది. అతని నిజమైన గుర్తింపు తెలుసుకుని అధికారులు షాక్ అయ్యారు. సరఫా వీధుల్లో చెక్క బండి, వీపు మీద బ్యాగు, చేతుల్లో బూట్లు వేసుకుని తిరిగే మంగీలాల్ అందరి సానుభూతిని పొందాడు. అతను రోజుకు 500 నుండి 1000 రూపాయల వరకు సంపాదిస్తాడు. అతను ఒక్క మాట కూడా మాట్లాడకుండా.. ప్రజల వద్దకు వెళ్లేవాడు. ప్రజలు స్వయంగా అతనికి డబ్బు ఇచ్చేవారు. విచారణలో, సరఫా ప్రాంతంలోని కొంతమంది వ్యాపారులకు అప్పుగా డబ్బులు ఇచ్చినట్లు తేలింది. భిక్షాటన చేయడం ద్వారా సంపాదించిన డబ్బులను ఉపయోగించానని మంగీలాల్ అంగీకరించాడు. అతను రోజువారీ, వారపు ఆధారంగా వడ్డీ రేట్లపై డబ్బు అప్పుగా ఇచ్చేవాడు. వడ్డీని వసూలు చేయడానికి ప్రతిరోజూ సరఫా ప్రాంతానికి వస్తున్నట్లు గుర్తించారు. మంగీలాల్ నగరంలోని వివిధ ప్రాంతాలలో మూడు కాంక్రీట్ బంగ్లాలు ఉన్నట్లు రెస్క్యూ టీం నోడల్ ఆఫీసర్ దినేష్ మిశ్రా తెలిపారు. భగత్ సింగ్ నగర్‌లో ఆయనకు 16 బై 45 అడుగుల మూడంతస్తుల ఇల్లు ఉంది. శివనగర్‌లో 600 చదరపు అడుగుల బిల్డింగ్, అల్వాస్‌లో 10 బై 20 అడుగుల దీఎఖ ఇల్లు కూడా ఉన్నాయి. అల్వాస్‌లోని ఇంటిని తన వైకల్యం ఆధారంగా ప్రభుత్వం రెడ్‌క్రాస్ సహాయంతో అందించింది. ఇంకా, మంగీలాల్‌కు మూడు ఆటో-రిక్షాలు ఉన్నాయి, వాటిని అతను అద్దెకు ఇచ్చి డబ్బులు తీసుకుంటాడు. అతనికి డిజైర్ కారు కూడా ఉంది. దానిని నడపడానికి అతను ఒక డ్రైవర్‌ను కూడా నియమించుకున్నట్లు రెస్క్యూ టీం నోడల్ ఆఫీసర్ దినేష్ మిశ్రా వెల్లడించారు. అతను తన తల్లిదండ్రులతో అల్వాస్‌లో నివసిస్తున్నాడు. అతని ఇద్దరు సోదరులు విడివిడిగా నివసిస్తున్నారు. ఇండోర్‌ను భిక్షాటన నుండి విముక్తి చేసే ప్రచారం ఫిబ్రవరి 2024 నుండి ప్రారంభమైందని జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ రజనీష్ సిన్హా తెలిపారు. ప్రాథమిక సర్వేలో 6,500 మంది బిచ్చగాళ్లను గుర్తించారు. వీరిలో 4,500 మందికి కౌన్సెలింగ్ ఇచ్చి భిక్షాటన నుండి విముక్తి కల్పించారు. 1,600 మంది బిచ్చగాళ్లను రక్షించి ఉజ్జయినిలోని సేవాధామ్ ఆశ్రమానికి పంపగా, 172 మంది పిల్లలను పాఠశాలల్లో చేర్పించారు. భిక్షాటనలో పాల్గొన్న, ప్రోత్సహించే వారిపై కఠినమైన చర్యలు కొనసాగుతాయని మధ్యప్రదేశ్ ప్రభుత్వం స్పష్టం చేసింది.

# మరోసారి బయటపడ్డ పాక్ దుష్ట బుద్ధి..

## సాంబా సరిహద్దులో డ్రోన్ల కలకలం.. ఆర్మీ అలర్ట్..!



పాకిస్తాన్ తన దుష్ట కార్యకలాపాలను కొనసాగిస్తోంది. గత కొన్ని రోజులుగా జమ్మూ కాశ్మీర్‌లో పాకిస్తాన్ డ్రోన్‌లు తరచుగా కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, ఆదివారం (జనవరి 18) సాంబాలో భారత్-పాకిస్తాన్ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో మరోసారి అనుమానాస్పద డ్రోన్‌లు కనిపించడం విస్తృత ఆందోళనకు కారణమైంది. గణతంత్ర దినోత్సవానికి కొన్ని రోజుల ముందు డ్రోన్లు కనిపించడం కలకలం సృష్టిస్తోంది. పాకిస్తాన్ తన దుష్ట కార్యకలాపాలను కొనసాగిస్తోంది. గత కొన్ని రోజులుగా జమ్మూ కాశ్మీర్‌లో పాకిస్తాన్ డ్రోన్‌లు తరచుగా కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, ఆదివారం (జనవరి 18) సాంబాలో భారత్-పాకిస్తాన్ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో మరోసారి అనుమానాస్పద డ్రోన్‌లు కనిపించడం విస్తృత ఆందోళనకు కారణమైంది. ఆదివారం ఉదయం 11:30 గంటల ప్రాంతంలో అంతర్జాతీయ సరిహద్దులోని రామ్‌గఢ్ సెక్టార్‌లో డ్రోన్లు కనిపించాయి. ఆ డ్రోన్ భారత భూభాగంపై కొన్ని నిమిషాల పాటు సంచరించినట్లు సమాచారం. గణతంత్ర దినోత్సవానికి కొన్ని రోజుల సమయం మాత్రమే మిగిలి ఉండటంతో, డ్రోన్ కార్యకలాపాలు కొనసాగడం తీవ్రమైన భద్రతా సమస్యగా పరిగణిస్తున్నారు. శనివారం తెల్లవారుజామున, సాంబా జిల్లాలోని రామ్‌గఢ్ సెక్టార్‌లో నియంత్రణ రేఖకు సమీపంలో డ్రోన్ కార్యకలాపాలు కనిపించాయి. సాయంత్రం 7 గంటల ప్రాంతంలో పాకిస్తాన్ వైపు నుండి ఒక డ్రోన్ లాంటి వస్తువు కనిపించింది. రామ్‌గఢ్ ప్రాంతంలోని కాంద్రాల్ గ్రామంపై చాలా సేపు సంచరించింది. డ్రోన్ కార్యకలాపాలను గమనించిన తర్వాత, భద్రతా దళాలు గాలింపు చేపట్టారు. మాదకద్రవ్యాలు, ఆయుధాలు వంటివి గాలి ద్వారా అక్రమంగా రవాణా చేస్తున్నారన్న అనుమానంతో ఆ ప్రాంతంలో సోదాలు ప్రారంభించాయి. అయితే, ఆపరేషన్ సమయంలో నేరారోపణకు సంబంధించిన ఏదీ కనుగొనలేదని ఆర్మీ అధికారులు తెలిపారు. ఇదిలావుంటే, జనవరి 9న, సాంబాలోని ఘగ్వాల్‌లోని పలోరా గ్రామంలో పాకిస్తాన్ నుండి డ్రోన్ ద్వారా జారవిడిచిన ఆయుధాల నిల్వను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. స్వాధీనం చేసుకున్న వాటిలో రెండు పిస్టల్స్, మూడు మ్యాగజైన్‌లు, 16 రౌండ్లు, ఒక గ్రెనేడ్ ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే నిఘా సంస్థలను పూర్తి అప్రమత్తంగా ఉంచారు. డ్రోన్ కార్యకలాపాలను తీవ్రంగా పరిగణించి, ఈ ప్రాంతం అంతటా సెర్చ్ కార్యకలాపాలను ముమ్మరం చేశారు. సరిహద్దు నిఘాను పెంచారు. సున్నితమైన ప్రాంతాలలో అదనపు దళాలను మోహరించారు. మరోవైపు, జమ్మూ కాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో భద్రతా దళాలు ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. సింగ్‌పోరా ప్రాంతంలో సోదాలు నిర్వహిస్తున్న సమయంలో కాల్పులు జరిగాయి. దీంతో భద్రతను కట్టుదిట్టం చేశారు. చత్రులోని సింగ్‌పోరా అడవుల్లో ఈ ఎన్‌కౌంటర్ జరుగుతోంది. ఈ ప్రాంతంలో ముగ్గురు ఉగ్రవాదులు దాక్కున్నట్లు అనుమానిస్తున్నట్లు ఆర్మీ వర్గాలు తెలిపాయి. ఈ ఉగ్రవాదులు జైష్-ఎ-మొహమ్మద్ సంస్థతో అనుబంధంగా ఉండవచ్చని భావిస్తున్నారు.

# భద్రతా దళాలపై ఉగ్రవాదుల కాల్పులు..

## కిష్త్వార్‌లో కొనసాగుతున్న భీకర ఎన్‌కౌంటర్



జమ్మూ కాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో భారత భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. జిల్లాలోని మారుమూల అటవీ ప్రాంతమైన సింగ్‌పూర్‌లో భారత సైన్యం సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా, ఉగ్రవాదులు భద్రతా దళాలపై కాల్పులు జరిపారు. దీంతో వారు ప్రతీకారం తీర్చుకున్నారు. ఆ ప్రాంతంలో ముగ్గురు ఉగ్రవాదులు దాక్కున్నట్లు నిఘా వర్గాలకు సమాచారం అందింది. జమ్మూ కాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో భారత భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. జిల్లాలోని మారుమూల అటవీ ప్రాంతమైన సింగ్‌పూర్‌లో భారత సైన్యం సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా, ఉగ్రవాదులు భద్రతా దళాలపై కాల్పులు జరిపారు. దీంతో వారు ప్రతీకారం తీర్చుకున్నారు. ఆ ప్రాంతంలో ముగ్గురు ఉగ్రవాదులు దాక్కున్నట్లు నిఘా వర్గాలకు సమాచారం అందింది. దీంతో సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. చత్రు ప్రాంతంలోని మాంద్రాల్-సింఘురా సమీపంలోని సోనార్ గ్రామంలో ఆదివారం (జనవరి 18) మధ్యాహ్నం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ సందర్భంగా కాల్పులు ప్రారంభమయ్యాయని ఆర్మీ అధికారులు తెలిపారు. ఆ ప్రాంతానికి అదనపు బలగాలను మోహరించారు. ఇద్దరు లేదా ముగ్గురు ఉగ్రవాదులు ఈ ప్రాంతంలో దాక్కున్నట్లు అనుమానిస్తున్నట్లు భద్రతా వర్గాలు తెలిపాయి. ఈ ఉగ్రవాదులు జైష్-ఎ-మొహమ్మద్ గ్రూపుతో అనుబంధంగా ఉండవచ్చని భావిస్తున్నారు. స్థానిక పోలీసులు, ప్రత్యేక భద్రతా బలగాలతో కలిసి ఉమ్మడి ఆపరేషన్ సమయంలో ఈ ప్రాంతంలో ఉగ్రవాదులు చిక్కుకున్నారని తెలిపారు. ఉగ్రవాదుల ఉనికిని గుర్తించిన తరువాత, వారు తప్పించుకోకుండా నిరోధించడానికి భద్రతా దళాలు మొత్తం ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. జైష్-ఎ-మొహమ్మద్ (జెఎం) ఉగ్రవాదుల బృందం ఈ ప్రాంతంలో చిక్కుకున్నట్లు ఆర్మీ వర్గాలు సూచిస్తున్నాయి. అయితే, ఉగ్రవాదుల గుర్తింపునకు సంబంధించి అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని, ఆపరేషన్ ముందుకు సాగుతున్న కొద్దీ మరిన్ని వివరాలు వెల్లడిస్తామని భద్రతా సంస్థలు తెలిపాయి. స్థానిక పోలీసులు, సైనిక సిబ్బంది జాగ్రత్తగా ముందుకు సాగుతున్నారు. ఎన్‌కౌంటర్ సమయంలో భారీ కాల్పుల శబ్దాలు వినిపిస్తున్నాయి. జైష్-ఎ-మొహమ్మద్ ఉగ్రవాదులు AK-47 రైఫిల్స్, గ్రెనేడ్లు, ఇతర ఆయుధాలతో ఉన్నట్లు అనుమానిస్తున్నారు. భద్రతా దళాలు డ్రోన్లు, హెలికాప్టర్ల సహాయంతో ఈ ప్రాంతంపై నిఘా పెంచాయి. సమీప గ్రామాలలో కూడా హెచ్చరిక జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే కిష్త్వార్ అధికార యంత్రాంగం విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసింది.

# విమానంలో కలకలం సృష్టించిన టిష్యూ పేపర్.. దెబ్బకు లక్నోలో అత్యవసర ల్యాండింగ్



ఆదివారం (జనవరి 18) ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానంలో బాంబు బెదిరింపు కలకలం రేపింది. బాంబు బెదిరింపు తర్వాత, విమానం అత్యవసరంగా ల్యాండ్ అయింది. విమానం తనిఖీ తర్వాత బాంబు లేదని తెలిసి, అధికారులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు వర్గాలు తెలిపాయి. ఈ విషయంపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిజాన్ని నిర్ధారించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆదివారం (జనవరి 18) ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానంలో బాంబు బెదిరింపు కలకలం రేపింది. బాంబు బెదిరింపు తర్వాత, విమానం అత్యవసరంగా ల్యాండ్ అయింది. విమానం తనిఖీ తర్వాత బాంబు లేదని తెలిసి, అధికారులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు వర్గాలు తెలిపాయి. ఈ విషయంపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిజాన్ని నిర్ధారించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. “విమానంలో బాంబు” అని రాసి ఉన్న నోట్ ఉన్న టిష్యూ పేపర్‌పై దర్యాప్తు జరుగుతోంది. ఈ సంఘటన ఢిల్లీ నుండి బాగ్డోగ్రాకు ప్రయాణిస్తున్న ఇండిగో 6ఈ-6650 విమానంలో చోటు చేసుకుంది. ఈ మొత్తం సంఘటనకు సంబంధించి లక్నో కమిషనరేట్ పోలీసులు అధికారిక ప్రకటన విడుదల చేశారు. విమానంలో ప్రయాణిస్తున్న సమయంలో విమానంలో బాంబు బెదిరింపు వచ్చిందని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) ద్వారా సమాచారం అందిందని పోలీసులు తెలిపారు. సమాచారం అందిన వెంటనే, అన్ని భద్రతా ప్రమాణాలు, సూచించిన ప్రోటోకాల్‌లను అనుసరించి విమానాన్ని లక్నో విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఉదయం 9:17 గంటలకు విమానం లక్నో విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. ఆ తర్వాత విమానాన్ని ఐసోలేషన్ బేలో నిలిపి ఉంచారు. ప్రాథమిక దర్యాప్తులో, విమానం లోపల నుండి టిష్యూ పేపర్‌పై చేతితో రాసిన నోట్ దొరికింది. దానిలో “విమానంలో బాంబు” అని రాసి ఉంది. ఈ నోట్ ఆధారంగా, భద్రతా సంస్థలు దర్యాప్తును మరింత తీవ్రతం చేశారు. విమానంలో మొత్తం 222 మంది ప్రయాణికులు, ఎనిమిది మంది శిశువులు ఉన్నారని పోలీసులు తెలిపారు. అదనంగా, ఇద్దరు పైలట్లు, ఐదుగురు సిబ్బంది కూడా విమానంలో ఉన్నారు. భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రయాణికులతోపాటు సిబ్బందిని విమానం నుండి సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఈ సంఘటన గురించి సమాచారం అందిన వెంటనే బాంబు స్క్వాడ్, ఇతర భద్రతా సంస్థలు, విమానాశ్రయ అధికార యంత్రాంగం సంఘటనా స్థలానికి చేరుకుని, విమానంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలను క్షుణ్ణంగా దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు. పోలీసులు, సంబంధిత సంస్థలు మొత్తం సంఘటనను పర్యవేక్షిస్తున్నాయి. ప్రస్తుతం శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా సాధారణంగా నియంత్రణలో ఉందని లక్నో కమిషనరేట్ పోలీసులు స్పష్టం చేశారు. తదుపరి దర్యాప్తు జరుగుతోంది. ఈ సంఘటన కారణంగా లక్నో విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలకు కొద్దిసేపు అంతరాయం కలిగింది. బాంబు బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తి కోసం వెతుకుతున్నామని భద్రతా అధికారులు తెలిపారు. విమానంలో అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదు. బాంబు బెదిరింపు నకిలీదని, త్వరలోనే నిందితులను అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు.

బిజినెస్ వాయిస్

# వెండి ధర భారీగా పడిపోనుందా..?

## రికార్డ్ స్థాయి నుంచి మొదలైన పతనం.. కొనసాగుతుందా?



బలమైన డాలర్, ఫెడ్ వడ్డీ రేటు అంచనాలు, నిరుద్యోగ డేటా మెరుగుదల, అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు తగ్గడంతో గత వారం వెండి ధరలు గణనీయంగా పడిపోయాయి. జూవీజుశలో 5.5 శాతం తగ్గి 88.537 డాలర్ల వద్ద ముగిసింది. జవీజు మార్జిన్లు పెంచడం కూడా దీనికి కారణం.

బలపడుతున్న ఖూ డాలర్, ఫెడ్ వడ్డీ రేటు తగ్గింపు అంచనాలు, మెరుగైన నిరుద్యోగ డేటా, అమెరికా - ఇరాన్ ఉద్రిక్తతలు తగ్గడం గత వారం బంగారం, వెండి అమ్మకాలకు కారణం అయ్యాయి. వెండి ధరలు ఔన్సుకు 93.70 డాలర్ల రికార్డు స్థాయి నుండి దాదాపు 5.5 శాతం తగ్గాయి. శుక్రవారం, జూవీజుశలో వెండి ఔన్సుకు 88.537 డాలర్ల వద్ద ముగిసింది. ఇది దాదాపు ఒకే రోజు 4.15 శాతం తగ్గుదల. వెండి ధరలను నియంత్రించడానికి అమెరికా ప్రభుత్వం మార్జిన్లను పెంచడం వంటి సాంప్రదాయ పద్ధతులను ఆశ్రయించవచ్చని కొందరు వ్యాపారులు భావిస్తున్నారు. చికాగో మర్కంటైల్ ఎక్స్ఛేంజ్ (జవీజు) వెండిపై మార్జిన్లను పెంచినప్పుడు గతంలో అలాగే చేశారు. అవసరమైతే మరిన్ని మార్జిన్ పెంపుదలలు చేయవచ్చు. బలమైన డాలర్, ఫెడ్ పాలసీకి సంబంధించిన అంచనాలు, మెరుగైన నిరుద్యోగ డేటా కారణంగా వెండి ఒత్తిడిలో ఉందని సెబీ-రిజిస్టర్డ్ కమోడిటీ నిపుణుడు అనుజ్ గుప్తా తెలిపారు. ఇంకా, జనవరి, ఫిబ్రవరి 2026 వెండి ఫ్యూచర్స్ కాంట్రాక్టులపై జవీజు మార్జిన్లను 45 శాతానికి పెంచింది, ఇది అధిక స్థాయిలో కొనుగోళ్లను తగ్గించవచ్చు. అంతర్జాతీయ మార్కెట్లో వెండి ఔన్సుకు 82 డాలర్ల కంటే తక్కువగా ఉండి తిరిగి పుంజుకోకపోతే, ధర గరిష్ట స్థాయికి చేరుకుందని భావించవచ్చని పేస్ 360కి చెందిన అమిత్ గోయల్ అంటున్నారు. అదేవిధంగా వీజశలో ధర కిలోకు రూ.2,70,000 కంటే తక్కువగా ఉంటే, లాభాల బుకింగ్ కాలం ప్రారంభమయ్యే అవకాశం ఉంది. బంగారం-వెండి నిష్పత్తి 52 కంటే తక్కువగా ఉంది, అంటే వెండి ప్రస్తుతం బంగారం కంటే ఖరీదైనది. ఇది వెండి ధరలలో సంభావ్య దిద్దుబాటును సూచిస్తుంది, అయినప్పటికీ ఇంకా కొంత పెరుగుదలకు అవకాశం ఉంది. 1980లో హంట్ బ్రదర్స్ కాలంలో వెండి ధర గణనీయంగా పెరిగిందని, కానీ తరువాత ధర 49 డాలర్ల నుండి 11 డాలర్లకి పడిపోయిందని అనుజ్ గుప్తా వివరించారు. 2011లో గరిష్ట స్థాయి తర్వాత దాదాపు 75 శాతం తగ్గుదల కూడా కనిపించింది. అదేవిధంగా గరిష్ట స్థాయి తర్వాత ఈసారి గణనీయమైన తగ్గుదల ఉంటుందని భావిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం అంతర్జాతీయ మార్కెట్లో వెండికి 8,283 డాలర్ల బలమైన మద్దతు. ధర 92 డాలర్ల కంటే ఎక్కువగా పెరిగితే, అది 95.100 డాలర్లకి చేరుకోవచ్చు. వీజశలో మద్దతు రూ. 2,80,000/2,83,000 వద్ద ఉంది మరియు రూ. 2,95,000 కంటే ఎక్కువగా కదులుతే రూ. 3,05,000, రూ. 3,20,000 మధ్య స్థాయిలకు దారితీయవచ్చు. మొత్తంమీద, వెండి హెచ్చుతగ్గులు కొనసాగవచ్చు, కాబట్టి పెట్టుబడిదారులు జాగ్రత్తగా ముందుకు సాగాలని సూచించారు.

# స్విస్ బ్యాంక్‌లో డబ్బు దాచుకుంటే వడ్డీ వస్తుందా?

## ఒక వేళ వస్తే ఎంత వస్తుందంటే..?




స్విస్ బ్యాంకులు ప్రపంచ వ్యాప్తంగా గోప్యత, భద్రతకు ప్రసిద్ధి. చాలా మంది ధనవంతులు తమ డబ్బును ఇక్కడ దాచుకుంటారని నమ్ముతారు. అయితే, స్విస్ బ్యాంకులలో డబ్బు దాచుకుంటే అధిక వడ్డీ రాదు. ఇవి డబ్బు వృద్ధికి కాకుండా భద్రతకు ప్రాధాన్యత ఇస్తాయి. వాస్తవానికి, కొన్నిసార్లు నిర్వహణ ఛార్జీలు కూడా వసూలు చేస్తారు. స్విస్ బ్యాంక్ పేరు వినగానే నల్లధనం గుర్తుకు వస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ధనవంతులు, రాజకీయ నేతలు లెక్కల్లో చూపని కోట్లాది రూపాయలను స్విస్ బ్యాంకులో దాచుకుంటారని చాలా మంది అనుకుంటారు. ఈ బ్యాంక్ గుర్తుకు రాగానే, కోట్ల విలువైన డిపాజిట్లు, భద్రత, గోప్యత అనే అంశాలు ఎక్కువగా చర్చకు వస్తాయి. అయితే స్విస్ బ్యాంక్‌లో డబ్బు దాచుకుంటే దానిపై వడ్డీ వస్తుందా? అనే చాలా మందిలో ఉంటుంది. ఇప్పుడు దాని గురించి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. స్విస్ బ్యాంకు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా వాటి బలమైన బ్యాంకింగ్ వ్యవస్థ, కఠినమైన నిబంధనలు, ప్రైవసీకి ప్రసిద్ధి చెందాయి. ప్రపంచవ్యాప్తంగా చాలా మంది ధనవంతులు ఇక్కడ అనేక బ్యాంకులలో ఖాతాలను కలిగి ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నాయకులు తమ డబ్బును ఇక్కడ దాచిపెడతారని నమ్ముతారు. ఇక్కడి బ్యాంకులలో డబ్బు సురక్షితంగా ఉంటుందని నమ్ముతారు. ఇక్కడి ఆర్థిక వ్యవస్థ రిస్క్ కంటే స్థిరత్వానికి ప్రాధాన్యత ఇస్తుంది. అందుకే స్విస్ బ్యాంకుల్లో మీ డబ్బుపై మీకు ఎక్కువ రాబడి రాదు. ఎందుకంటే ఇక్కడ డబ్బు వృద్ధి కోసం కాదు, భద్రత కోసం జమ చేస్తారు. అందుకే ఇక్కడ డబ్బు పెరగదు. స్విస్ బ్యాంకులు రిటైల్ బ్యాంక్ సేవింగ్స్ ఖాతాలపై దాదాపు 0 శాతం లేదా కొన్నిసార్లు అంతకంటే ఎక్కువ వడ్డీ రేట్లను అందిస్తాయి. కాబట్టి ఇక్కడి బ్యాంకులో డబ్బు జమ చేసినప్పుడు, అది పెద్దగా వడ్డీని సంపాదించదు. దీనికి విరుద్ధంగా, డబ్బును సురక్షితంగా ఉంచడానికి ప్రాసెసింగ్ ఫీజు వసూలు చేస్తారు. భారతీయ బ్యాంకులు డిపాజిట్లు, పొదుపులపై వడ్డీని చెల్లిస్తాయి ఎందుకంటే ఈ బ్యాంకులు డిపాజిట్ చేసిన మొత్తాన్ని అప్పుగా ఇచ్చి దానిపై భారీ లాభాలను ఆర్జిస్తాయి. ఆ మొత్తంలో కొంత భాగాన్ని ఈ డిపాజిటర్లు, పొదుపు ఖాతాదారులకు వడ్డీ రూపంలో ఇస్తారు. కానీ స్విట్జర్లాండ్ బ్యాంకింగ్ నమూనా భిన్నంగా ఉంటుంది. అక్కడి ప్రభుత్వం, కేంద్ర బ్యాంకు ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి, కరెన్సీని బలంగా ఉంచడానికి పనిచేస్తాయి. అందువల్ల, స్విస్ బ్యాంకుల్లోని పొదుపు ఖాతాలు నామమాత్రపు వడ్డీ లేదా అసలు వడ్డీ ఉండదు.

# క్రెడిట్ కార్డ్ రిపోర్ట్‌లో SMA అంటే ఏంటో తెలుసా..?



క్రెడిట్ రిపోర్ట్‌లో కనిపించే **SMA** అనేది బ్యాంకులు ఇచ్చే ముందస్తు హెచ్చరిక సంకేతం. ఇది జరిమానా కాదు, కానీ **EMI** లేదా క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లింపులో జాప్యాన్ని సూచిస్తుంది. **SMA-0, SMA-1, SMA-2** వంటి వివిధ దశలు రుణ జాప్యం తీవ్రతను చూపుతాయి, చివరకు చీూాకి దారితీయవచ్చు. ప్రస్తుతం క్రెడిట్ కార్డ్ వాడకం సర్వసాధారణమైపోయింది. ఈ డిజిటల్ యుగంలో క్రెడిట్ కార్డులు మన రోజువారీ అవసరాలలో భాగమయ్యాయి. అయితే మీరు ఎప్పుడైనా మీ క్రెడిట్ రిపోర్ట్‌ను తెరిచినప్పుడల్లా దానిపై **SMA** అని ఉంటుంది. చాలా మంది దీన్ని ఒక జరిమానా అనుకుంటారు. నిజానికి **SMA** అనేది జరిమానా కాదు, కానీ బ్యాంక్ ఇచ్చిన 'ముందస్తు హెచ్చరిక సంకేతం'. మొబైల్ బ్యాటరీ తక్కువగా ఉన్నప్పుడు నోటిఫికేషన్ వచ్చినట్లే మీ **EMI** లేదా క్రెడిట్ కార్డ్ బిల్లు సకాలంలో చెల్లించనప్పుడు బ్యాంకులు అప్రమత్తమవుతాయి. **SMA** అనేది **NPA** కాదు, కానీ ఫైన్ పడేముందు చివరి హెచ్చరిక. మీరు దానిని సకాలంలో నిర్వహిస్తే, రుణాలు, క్రెడిట్ కార్డులు, తక్కువ వడ్డీ ఆఫర్లు మీ చేతుల్లోకి వస్తాయి. అందుకే ాహీూని తేలికగా తీసుకోవడం చాలా కష్టంగా ఉంటుంది. బిజినెస్ స్టాండర్డ్‌లో ప్రచురితమైన ఒక వార్తా నివేదిక ప్రకారం ాహీూ పూర్తి రూపం 'స్పెషల్ మెన్షన్ అకౌంట్లు. చెల్లింపులతో స్వల్ప సమస్య ఉన్న ఖాతాలను గుర్తించడానికి బ్యాంకులు లేదా **NBFC**లకు ఇది ఒక మార్గం. ఉదాహరణకు, మీ రుణ **EMI** లేదా క్రెడిట్ కార్డ్ కనీస చెల్లింపు 90 రోజులు ఆలస్యమైతే, అది క్రెడిట్ నివేదికలో **SMA**గా కనిపిస్తుంది. మొత్తంమీద ఇది కస్టమర్ సకాలంలో చెల్లించడం లేదని, అతని ఖాతా ప్రమాదంలో ఉందని ఒక రకమైన హెచ్చరిక. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా **SMA**ని మూడు భాగాలుగా విభజించింది. ఇందులో **SMA-0, SMA-1, SMA-2** ఉన్నాయి.

**SMA-0: EMI** 1 నుండి 30 రోజులు ఆలస్యం (చిన్న డిఫాల్ట్)

**SMA-1: 31** నుండి 60 రోజులు ఆలస్యం (కేసు తీవ్రంగా మారుతోంది)

**SMA-2: 61** నుండి 90 రోజుల ఆలస్యం (చాలా ఎక్కువ ప్రమాదం)

**NPA**: ఖాతా 90 రోజుల కంటే ఎక్కువ ఆలస్యం అయితే, ఖాతా **NPA** అవుతుంది.

ప్రతి దశలో బ్యాంక్ పరిస్థితిని క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలకు (**CIC**లు) నివేదిస్తుంది. **SMA** ముఖ్య ఉద్దేశ్యం బ్యాంకుకు ముందస్తు హెచ్చరిక ఇవ్వడం, తద్వారా అది సకాలంలో చర్య తీసుకొని ఖాతా **NPA**గా మారకుండా నిరోధించగలదు. క్రెడిట్ స్కోర్‌పై **SMA** ప్రభావం **SMA** ఖాతాలు క్రెడిట్ స్కోర్‌పై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. ఖాతా **SMA-0** నుండి **SMA-2**కి తరువాత **NPA**కి మారినప్పుడు, క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం కూడా పెరుగుతుంది. ఒకటి కంటే ఎక్కువ ఖాతాలు **SMA**లో ఉంటే, స్కోర్‌పై ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది.

## వినియోగదారులకు అలర్ట్..

# వచ్చే వారంలో బ్యాంకులు భారీగా సెలవులు..!



ప్రతి రోజు చాలా మంది బ్యాంకు పనుల నిమిత్తం వెళుతుంటారు. అయితే వచ్చే వారంలో బ్యాంకులకు సెలవులు ఉండనున్నాయి. బ్యాంకు పనులకు వెళ్లే వారు బ్యాంకులకు ఏయే రోజుల్లో సెలవులు ఉన్నాయో తెలుసుకుని వెళ్లడం చాలా ముఖ్యం. వచ్చే వారంలో.. 19 జనవరి 2026 నుండి ప్రారంభమయ్యే వారంలో మీరు బ్యాంకుకు సంబంధించిన ఏదైనా ముఖ్యమైన పని ఉంటే కొంచెం జాగ్రత్తగా ఉండటం అవసరం. తరచుగా ప్రజలు ఎటువంటి సమాచారం లేకుండా బ్యాంకు శాఖకు చేరుకుంటారు. తరువాత ఆ రోజు బ్యాంకు మూసి ఉంటుంది. అందుకే ముందస్తుగా బ్యాంకులకు ఏయే రోజుల్లో సెలవులు ఉన్నాయో తెలుసుకోవడం చాలా ముఖ్యం. వివిధ రాష్ట్రాలు, నగరాల్లో వేర్వేరు కారణాల వల్ల బ్యాంకు సెలవులు పాటిస్తారు. అందువల్ల మీ విలువైన సమయాన్ని ఆదా చేసుకోవడానికి బ్యాంకుకు వెళ్లే ముందు మీరు ఖచ్చితంగా సెలవుల జాబితాను తనిఖీ చేయాలి.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతి సంవత్సరం బ్యాంకు సెలవుల పూర్తి జాబితాను విడుదల చేస్తుంది. ఏ తేదీన, ఏ నగరంలో బ్యాంకులు మూసివేయబడతాయో, ఏ కారణం చేత అనేది స్పష్టంగా పేర్కొంటుంది. ఎలాంటి అసౌకర్యాన్ని నివారించడానికి ఆర్బీఐ సెలవుల జాబితాను ఒకసారి తనిఖీ చేయండి. రాబోయే వారంలో బ్యాంకులు ఏ రోజుల్లో మూసి ఉంటాయో తెలుసుకుందాం.

**ఈ నగరాల్లోని బ్యాంకులు జనవరి 23న బంద్**

జనవరి 23 శుక్రవారం దేశంలోని ఎంపిక చేసిన నగరాల్లో బ్యాంకులు మూసి ఉంటాయి. అగర్తల, భువనేశ్వర్, కోల్‌కతాలోని బ్యాంకులు ఈ రోజున మూసివేయబడతాయి. వివిధ రాష్ట్రాల్లో జరుపుకునే పండుగలు, ప్రత్యేక రోజులు సెలవుదినానికి కారణం. వీటిలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి, సరస్వతి పూజ, వీర్ సురేంద్ర సాయి జయంతి మరియు బసంత్ పంచమి ఉన్నాయి. అయితే, ఈ మూడు నగరాలు మినహా దేశంలోని అన్ని ఇతర ప్రాంతాలలో బ్యాంకులు యథావిధిగా తెరిచి ఉంటాయి.

**జనవరి 24, 26 తేదీలలో..**

జనవరి 24న దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ సేవలు ఉండవు. ఎందుకంటే జనవరి నెలలో నాల్గవ శనివారం. ప్రతి నెల నియమం ప్రకారం, నాల్గవ శనివారం అన్ని బ్యాంకులు మూసి ఉంటాయి. ఆ రోజున శాఖకు సంబంధించిన ఏ పని కూడా చేయలేము. మరుసటి రోజు ఆదివారం. దేశ వ్యాప్తంగా బ్యాంకులకు సెలవు. దీని తరువాత జనవరి 26 న కూడా దేశవ్యాప్తంగా బ్యాంకులు మూసివేయబడతాయి. ఈ రోజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ సెలవుదినం. మీకు బ్యాంకుకు సంబంధించిన ఏదైనా ముఖ్యమైన పని ఉంటే, ఖచ్చితంగా సెలవు సమాచారాన్ని ముందుగానే తనిఖీ చేయండి.

## కేవలం రూ.1000తో పెట్టుబడి ప్రారంభిస్తే

# చేతికి రూ.11.57 కోట్లు.. కాసులు కురిపించే స్కీమ్!



ఈ పథకం కింద మీరు 20 శాతం వరకు డబ్బును విడ్రా చేసుకునే అవకాశం కూడా ఉంటుంది. మిగతా 80 శాతం డబ్బును అంటే 6.78 లక్షల రూపాయలను యాన్యుటి స్కీం కింద డిపాజిట్ చేసినట్లయితే రిటైర్మెంట్ నాటికి.. ఇటీవలి కాలంలో పెట్టుబడుల ప్రాముఖ్యత పెరిగింది. పెట్టుబడి కోసం వివిధ పథకాలు కూడా అందుబాటులోకి వస్తున్నాయి. ఈ పథకంలో నెలకు కేవలం రూ.1000 తో ప్రారంభించడం వల్ల దీర్ఘకాలంలో పెద్ద మొత్తాన్ని అందుకోవచ్చు. చీూా వాత్సల్య పథకం ద్వారా నవజాత శిశువు నుండి 18 సంవత్సరాల వయస్సు వరకు పిల్లల పేరు మీద ఖాతాలను తెరవవచ్చు. మీ పిల్లల పేరు మీద నెలకు రూ.1000 పెట్టుబడి పెట్టడం వల్ల దీర్ఘకాలంలో రూ.11.57 కోట్ల భారీ నిధిని సృష్టించవచ్చు. ఆర్థికంగా సురక్షితమైన భవిష్యత్తును నిర్ధారిస్తుంది. ఈ పథకంలో చేసిన పెట్టుబడి క్రమంగా కాంపౌండింగ్ ద్వారా పెద్ద నిధిగా మారుతుంది. ఇది మీ పిల్లల ఆర్థికంగా సురక్షితమైన, బలమైన భవిష్యత్తును నిర్ధారిస్తుంది. ఈ పథకంలో 1000 పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు 11.57 కోట్లు కూడబెట్టుకోవచ్చు.

**మీరు 11.57 కోట్లు ఎలా సమీకరిస్తారు?**

మీరు ప్రతి నెలా 1000 డిపాజిట్ చేయడం ద్వారా చీూా వాత్సల్య యోజనలో పెట్టుబడి పెట్టడం ప్రారంభించండి. ఈ పెట్టుబడి బిడ్డ పుట్టిన తర్వాత ప్రారంభించి 60 సంవత్సరాలు కొనసాగితే మొత్తం డిపాజిట్ మొత్తం 7.20 లక్షలు మాత్రమే. కానీ కాంపౌండింగ్ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దీర్ఘకాలిక పెట్టుబడులు సగటున 14 శాతం వార్షిక రాబడిని ఇస్తాయి. అందుకే మీ డబ్బు డిపాజిట్ చేసిన మొత్తంపై మాత్రమే కాకుండా దానిపై వచ్చే వడ్డీపై కూడా పెరుగుతుంది. ప్రారంభ కాలంలో వృద్ధి నెమ్మదిగా కనిపిస్తుంది. కానీ 20 నుండి 25 సంవత్సరాల తర్వాత అది వేగవంతం అవుతుంది. అందుకే 60 సంవత్సరాల వయస్సులో మీ మొత్తం నిధి సుమారు 11.57 కోట్లకు చేరుకుంటుంది.

**సమ్మేళనం ఎలా పని చేస్తుంది?**

కాంపౌండింగ్ అంటే మీరు పెట్టుబడి పెట్టిన డబ్బుపై సంపాదించే వడ్డీ ప్రతి సంవత్సరం పెరుగుతుంది. కాలం గడిచేకొద్దీ వడ్డీ మొత్తం కూడా పెరుగుతుంది. వృద్ధి మొదట నెమ్మదిగా అనిపించవచ్చు. కానీ దీర్ఘకాలంలో ఈ డబ్బు వేగంగా పెరుగుతుంది. మొత్తం 7.20 లక్షల డిపాజిట్ పై రాబడి కారణంగా అది 11.57 కోట్లుగా మారింది. అందుకే బిడ్డ పుట్టిన సమయంలో పెట్టుబడి పెట్టడం ఉత్తమ వ్యూహం. ఎందుకంటే ఎక్కువ సమయం ఉంటే ఆర్థిక వృద్ధి అంత ఎక్కువగా ఉంటుంది. ఈ స్కీం కింద మీరు అప్పుడే పుట్టిన బిడ్డ పేరుతో నెలకు రూ.1000 చొప్పున డబ్బులు ఇన్వెస్ట్ చేసినట్లయితే 18 ఏళ్ల తర్వాత ఆ బిడ్డ పేరు మీద జమ చేసిన మొత్తం రూ.2 లక్షల 16 వేలు డిపాజిట్ అవుతుంది. సంవత్సరానికి 12.86% వడ్డీ కింద జమ చేస్తే వడ్డీ ఆదాయము రూ.6,32,000 జమవుతుంది. వడ్డీతో పాటు మీ డిపాజిట్ మొత్తం కలిపితే 8 లక్షల 48 వేల రూపాయలు అవుతాయి. ఈ పథకం కింద మీరు 20% డబ్బును విడ్రా చేసుకునే అవకాశం కూడా ఉంటుంది. మిగతా 80% డబ్బును అంటే 6.78 లక్షల రూపాయలను యాన్యుటి స్కీం కింద డిపాజిట్ చేసినట్లయితే రిటైర్మెంట్ నాటికి పెద్ద మొత్తంలో మీకు డబ్బు రిటర్న్ వస్తుంది. ఇక మీరు నెలకు 1000 రూపాయల చొప్పున మీరు ఈ స్కీమ్‌లో డబ్బులు పెట్టుబడి పెట్టినట్లయితే రేట్ అఫ్ రిటర్న్ 12.86% వడ్డీగా జమ చేసినట్లయితే పిల్లలకు 60 ఏళ్లు వచ్చేవరకు 11.5 కోట్ల రూపాయలు లభించే అవకాశం ఉంటుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అయితే మీకు వచ్చే రాబడి మీ బిడ్డ వయస్సు, పెట్టుబడి పెట్టే సమయంపై ఆధారపడి ఉంటుందని గుర్తించుకోండి.

# ఏపీకి గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్రం..

## రాష్ట్రంలో భారీ కార్యాలయం ఏర్పాటుకు నిర్ణయం.. భారీగా ఉద్యోగాలు!





విశాఖ వాసులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. విశాఖపట్నంలో కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో ఇమిగ్రేషన్ బ్యూరో కార్యాలయం ఏర్పాటు కానుంది. దీనితో ఉత్తరాంధ్రతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ ప్రజలకు విదేశీ ప్రయాణాలకు హైదరాబాద్, చెన్నైపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. ఈ కార్యాలయం విశాఖ విమానాశ్రయానికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చి, అంతర్జాతీయ విమాన సేవలు, కార్గో కార్యకలాపాలకు మార్గం సుగమం చేస్తుంది. పర్యాటకం, వ్యాపారం, ఉపాధి అవకాశాలు పెరిగి, విశాఖ ప్రపంచ స్థాయి కేంద్రంగా ఎదుగుతుంది. విశాఖపట్నానికి మరో కీలక కేంద్ర ప్రభుత్వ కార్యాలయం రానుంది. కేంద్ర హోంశాఖ పరిధిలో పనిచేసే ఇమిగ్రేషన్ బ్యూరో కార్యాలయాన్ని విశాఖలో ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనితో ఉత్తరాంధ్ర ప్రజలకు విదేశీ ప్రయాణాల విషయంలో పెద్ద ఊరట లభించనుంది. ఇప్పటివరకు ఇమిగ్రేషన్ ప్రక్రియల కోసం హైదరాబాద్, చెన్నై వంటి నగరాలపై ఆధారపడాల్సి వస్తుండగా, ఇకపై విశాఖ నుంచే ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం విశాఖ విమానాశ్రయం దేశీయ ప్రయాణాలకు మాత్రమే పరిమితమై ఉంది. అంతర్జాతీయ విమానాలు ప్రారంభించాలంటే ఇమిగ్రేషన్ సదుపాయాలు తప్పనిసరి. ఈ నేపథ్యంలో విశాఖలో ఇమిగ్రేషన్ బ్యూరో కార్యాలయం ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేంద్ర హోంశాఖ అధికారికంగా ఈ నిర్ణయం తీసుకోవడంతో అవసరమైన ప్రక్రియలను వేగంగా పూర్తి చేయనున్నారు. విమానాశ్రయంలో అవసరమైన మౌలిక సదుపాయాలు, సిబ్బంది నియామకంపై సంబంధిత శాఖలు దృష్టి సారించాయి. ఇమిగ్రేషన్ బ్యూరో కార్యాలయం ఏర్పాటు కావడం వల్ల విశాఖ విమానాశ్రయానికి అంతర్జాతీయ గుర్తింపు లభించే అవకాశాలు పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు. విదేశీ విమానాల నిర్వహణతో పాటు కార్గో సేవలు కూడా విస్తరించే అవకాశం ఉంది. దీని వల్ల వ్యాపారం, పరిశ్రమలు, పర్యాటక రంగానికి కొత్త ఊపొస్తుందని అంచనా. ముఖ్యంగా ఐటీ, ఎగుమతులు, విద్యార్థుల విదేశీ ప్రయాణాలకు ఇది ఎంతో ఉపయోగపడనుంది. ఉత్తరాంధ్రతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల ప్రజలు కూడా విశాఖ విమానాశ్రయాన్ని వినియోగించుకునే అవకాశం ఏర్పడుతుంది. కేంద్ర ప్రభుత్వ కార్యాలయం రావడం వల్ల ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని భావిస్తున్నారు. మొత్తంగా విశాఖను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా ఇది మరో కీలక అడుగుగా అధికారులు పేర్కొంటున్నారు.

### ఒకే రోజు ఏడు వాహనాలపై

# భక్తులను కటాక్షించనున్న మలయప్ప స్వామి





పవిత్రమైన మాఘ మాసంలో శుక్ల పక్ష సప్తమి తిథిని రథ సప్తమి లేదా మాఘ సప్తమి అని పిలుస్తారు. ఈ పవిత్రమైన రోజున శ్రీ సూర్యదేవుడు జన్మించాడని, ప్రపంచం మొత్తానికి జ్ఞానం ప్రసాదించాడని వేదాల ద్వారా తెలుస్తోంది. జనవరి 25న తిరుమలలో రథసప్తమి జరుగనుంది. ఈ పర్వదినం రోజు ఏడు వాహనాలపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. సూర్య జయంతి సందర్భంగా జనవరి 25న తిరుమలలో రథసప్తమి జరుగనుంది. ఈ పర్వదినం రోజు ఏడు వాహనాలపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. పవిత్రమైన మాఘ మాసంలో శుక్ల పక్ష సప్తమి తిథిని రథ సప్తమి లేదా మాఘ సప్తమి అని పిలుస్తారు. ఈ పవిత్రమైన రోజున శ్రీ సూర్యదేవుడు జన్మించాడని, ప్రపంచం మొత్తానికి జ్ఞానం ప్రసాదించాడని వేదాల ద్వారా తెలుస్తోంది. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని భారీ సంఖ్యలో తిరుమ?ల?కు వచ్చే భక్తుల కోసం టీటీడీ విస్తృతమైన ఏర్పాట్లు చేస్తోంది. రథసప్తమిని మినీ బ్రహ్మోత్సవాలు అని కూడా అంటారు.

**వాహన సేవల వివరాలు ఇవే..**

తెల్లవారుజామున? 5.30 నుంచి 8 గంటల వరకు సూర్యోదయం.. ఉదయం 6.45 గంటలకు సూర్యప్రభ వాహనం. ఉదయం 9 నుంచి 10 గంటల వరకు చిన్నశేష వాహనం. ఉదయం 11 నుంచి మ?ధ్యాహ్నం 12 గంటల వరకు గరుడ వాహనం. మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు హనుమంత వాహనం. మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు చక్రస్నానం. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు కల్పవృక్ష వాహనం. సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు సర్వభూపాల వాహనం. రాత్రి 8 నుంచి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనం.

**ఆర్జిత సేవలు రద్దు..**

రథసప్తమి కారణంగా ఆలయంలో నిర్వహించే కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. కాగా, సుప్రబాతం, తోమాల, అర్చన ఏకాంతంలో అర్చకులు నిర్వహిస్తారు.

# గురువులా.. రాక్షసులా.. విద్యార్థి ప్రాణం తీసిన టీచర్లకు కోర్టు బిగ్ షాక్..

గురువులు దైవ సమానం అంటారు.. కానీ అదే గురువులు రాక్షసులుగా మారి పసి ప్రాణాన్ని బలి తీసుకుంటే..? 2014లో నెల్లూరు జిల్లాలో జరిగిన ఒక దారుణ ఘటనపై కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. విద్యార్థిని విచక్షణారహితంగా కొట్టి అతని మృతికి కారణమైన టీచర్ కౌసల్య, హెచచవతీతీచం అయ్యన్నలకు ఐదేళ్ల జైలు శిక్ష పడింది. ఎవరు తప్పు చేసినా శిక్ష తప్పదు.. ఎవరైనా తప్పుగా ప్రవర్తిస్తే జైలు పాలు అవ్వాల్సిందే అంటూ మరోసారి గుర్తు చేసింది కోర్టు. దండించాల్సిన ఉపాధ్యాయులు బెత్తం చేతబట్టి తీవ్రంగా దాడి చేస్తే కఠిన శిక్ష తప్పదని రుజువైంది. హోంవర్క్ చేయలేదని టీచర్లు ఓ బాలుడిని బెత్తంతో కొట్టారు. అయితే ఉపాధ్యాయులు కొట్టిన దెబ్బలకు ఆ బాలుడు మృతి చెందాడు. 2014 జరిగిన ఈ ఘటనకు సంబంధించి 11 ఏళ్ల తర్వాత ఇద్దరు ఉపాధ్యాయులకు తాజాగా జైలు శిక్ష పడింది.. ఇటీవల కాలంలో స్కూల్లో విద్యార్థులు క్రమశిక్షణతో ఉండడం లేదన్న సందర్భాలు అనేకం ఉన్నాయి.. సరిగా చదవకపోవడం.. హోం వర్క్ చేయకపోవడం లాంటి సందర్భాలు ఎక్కువగా ఉన్నాయి. దశాబ్దం క్రితం వరకు విద్యార్థుల పట్ల టీచర్లు కఠినంగా వ్యవహరించాలని తల్లిదండ్రులే చెప్పేవారు. అలా అని విద్యార్థుల ప్రాణాలు తీసే విధంగా వ్యవహరించకూడదనే స్పృహ కొద్ది మంది టీచర్లకు లేదు అన్నది అనేక సందర్భాల్లో నిరూపితమైంది.. నెల్లూరు జిల్లా కావలిలోని శ్రీ విద్యానికేతన్ ప్రైవేట్ స్కూల్లో 2014లోఐదో తరగతి చదువుతున్నాడు వెంకట సాయి కృష్ణ. పరీక్షల సమయంలో కాపీ కొడుతున్నాడని ఒక కారణంతో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని కౌసల్యా అనే ఉపాధ్యాయురాలు అమానుషంగా కొట్టింది. దీంతో సాయి కృష్ణ హెడ్?మాస్టర్?కు చెప్పగా అయన సైతం విద్యార్థిని విచక్షణారహితంగా కొట్టాడు. దీంతో తీవ్ర గాయాలైన వెంకట సాయి కృష్ణ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వారం రోజుల తర్వాత మృతి చెందాడు. ఈ ఘటనపై తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోస్టుమార్టం నివేదిక సైతం ఉపాధ్యాయులు కొట్టిన దెబ్బలకి సాయి కృష్ణ మృతి చెందాడని రావడంతో కేసు నమోదు చేశారు. 12 ఏళ్లుగా విచారణలో ఉన్న కేసులో న్యాయమూర్తి శనివారం తుదితీర్పు ఇచ్చారు. బాలుడిపై అమానుషంగా దాడి చేసిన టీచర్ కౌసల్య, హెచచవతీతీచం అయ్యన్నకు ఐదేళ్లు కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు నిచ్చారు. తమ బిడ్డ మృతికి కారణమైన ఉపాధ్యాయులకు శిక్ష పడటంపై వెంకట సాయి కృష్ణ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. మరో విద్యార్థికి ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలని వారు కోరారు.

# హైదరాబాద్ వస్తున్నారా..?

### ట్రాఫిక్‌లో చిక్కుకోవద్దంటే ఈ రూట్లల్లో వెళ్లండి..



పల్లె జనం చలో హైదరాబాద్ అంటున్నారు. వారం రోజులు సంక్రాంతి సంబరాల్లో మునిగితేలిన జనం మళ్ళీ 'పట్నం బాట పట్టారు. దీంతో పల్లెల్లో సందడి తగ్గి, హైవేలపై రద్దీ పెరిగింది. ఇటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు జనసంద్రంగా మారాయి. ఈ రద్దీని తగ్గించేందుకు ప్రత్యేక ట్రాఫిక్ డైవర్షన్ చేపట్టారు అధికారులు..

సంక్రాంతి రద్దీ మళ్లీ మొదలైంది. వారం రోజుల సెలవులు ముగియడంతో సొంతూళ్లకు వెళ్లిన వారంతా తిరిగి హైదరాబాద్ బయలుదేరారు. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు బయలుదేరడంతో ప్రధాన నగరాల బస్ స్టేషన్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్ కాంప్లెక్స్‌లలో భారీ రద్దీ నెలకొంది. విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఎక్కువైంది. నల్గొండ జిల్లా చిట్యాల వద్ద రద్దీ మరింత ఎక్కువగా కనిపించింది. వేల సంఖ్యలో కార్లు, ఇతర వాహనాలు బారులు తీరడంతో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు పోలీసులు వాహనాలను చిట్యాల నుంచి కుడివైపు సింగిల్ రోడ్డులో భూవనగిరి మీదుగా హైదరాబాద్ వైపుకు మళ్లించారు. వాహనాల సంఖ్య పెరిగినా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు డ్రోన్ కెమెరాలు, సీసీటీవీల సహాయంతో ట్రాఫిక్ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సోమవారం కూడా ఇదే స్థాయిలో వాహనాల రద్దీ ఉండే అవకాశం ఉంది. ఆదివారం అమావాస్య కావడంతో చాలా మంది సొంతూరు విడిచి వచ్చేందుకు ఆసక్తి చూపలేదు. అమావాస్య వేళ ప్రయాణాలు మంచిది కాదని జర్నీని సోమవారానికి పోస్ట్ పోన్ చేసుకున్నారు. దీంతో హైదరాబాద్ వచ్చే వాహనాలను అవసరమైన చోట్ల దారి మళ్లిస్తున్నారు అధికారులు. చిట్యాల, పెద్దకాపర్తి, కొర్లపహాడ్, పంతంగి టోల్ ప్లాజాల దగ్గర ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశాలు అధికంగా ఉండటంతో పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తున్నారు.

**ట్రాఫిక్ డైవర్షన్ రూట్ ఇదిగో..**

గుంటూరు నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు మిర్యాలగూడ, హాలియా, కొండమల్లేపల్లి, చింతపల్లి, మాల్ మీదుగా హైదరాబాద్ వెళ్లాలంటూ డైరెక్షన్ ఇచ్చారు అధికారులు.

మాచర్ల నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు నాగార్జునసాగర్, పెద్దవూర, కొండమల్లేపల్లి, చింతపల్లి, మాల్ మీదుగా హైదరాబాద్‌కు రీచ్ అవ్వాలి.

నల్లగొండ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు మర్రిగూడ బై పాస్, మునుగోడు, నారాయణపూర్, చౌటుప్పల్ మీదుగా హైదరాబాద్ చేరుకుంటే సులభంగా ఉంటుందన్నారు అధికారులు.

ఇక విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే భారీ వాహనాలు కోదాడ, హుజూర్‌నగర్, మిర్యాలగూడ, హాలియా, చింతపల్లి నుంచి మాల్ మీదుగా హైదరాబాద్ చేరుకోవాలని పోలీసులు సూచించారు.

మరోవైపు వాహనదారులకు పొగమంచు చుక్కలు చూపిస్తోంది. విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై దట్టమైన పొగమంచు ముసురుకోవడంతో తిరుగు ప్రయాణం అత్యంత కష్టతరంగా మారింది. పొగమంచుతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వాహనదారులు ఫాగ్ లైట్లు, హెడ్ లైట్లు ఆన్ చేయాలని, హైస్పీడ్‌లో ఓవర్‌టేక్ చేయవద్దని హెచ్చరిస్తున్నారు.

# వక్క కాయలపై అందమైన చిత్రాలు..

### ఆకట్టుకుంటున్న స్టాల్ బొమ్మలు



గుంటూరులో ఏర్పాటు చేసిన జాతీయ డ్వాక్రా బజార్ లో గుజరాత్ మహిళల ప్రత్యేక వక్క కాయల బొమ్మలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. చేతితో తయారు చేసే ఈ దైవ ప్రతిమలు, ముఖ్యంగా వినాయకుడి భార్యలైన రిద్ధి, సిద్ధి బొమ్మలు, ఇంట అలంకరణకు, పూజలకు ఉపయోగిస్తారు. వీటిని ఉంచడం వలన శుభం కలుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. గుజరాత్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ లలో వీటికి అధిక డిమాండ్ ఉంది, జాతీయ సరస్ మేళాలలో కూడా విక్రయిస్తున్నారు. డ్వాక్రా మహిళలు తయారు చేసిన చేతి ఉత్పత్తులను విక్రయించుకునేందుకు జాతీయ స్థాయిలో డ్వాక్రా బజార్ ను గుంటూరులో ఏర్పాటు చేశారు. పది రోజుల క్రితం ఏర్పాటు చేసిన బజార్ లో దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన డ్వాక్రా సంఘాలు తమ స్టాల్స్ ను ఏర్పాటు చేసుకున్నాయి. ఈ స్టాల్స్ లో ఒక దుకాణం ప్రత్యేకంగా అందరిని ఆకట్టుకుంటుంది. గుజరాత్ రాష్ట్రంలోని భావ్ నగర్ జిల్లా గుండాల ప్రాంతానికి చెందిన మహిళల వేసిన కళా క్రుతులు ఆకట్టుకుంటున్నాయి. సాధారణమైన బొమ్మలు కాకుండా వక్క కాయలపై దేవతల బొమ్మలు వేయడం వీరి ప్రత్యేకత.. దేవతల బొమ్మల్లో కూడా వినాయకుడు భార్యలైన రిద్ధి, సిద్ధి బొమ్మలు అధికంగా వేస్తారు. వాటిని తయారు చేసి విక్రయిస్తుంటారు. బొమ్మలు వేయడమే కాకుండా వాటికి స్థానిక ఆభరణాలు కూడా అద్దుతారు. పరదా, కిరీటం వంటి వాటితో ప్రత్యేకంగా రూపొందిస్తారు. దీంతో ఈ బొమ్మలు చూడ చక్కగా ఉంటాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాల్లో ఈ బొమ్మలను చూసేందుకు మహిళలు మక్కువ చూపుతున్నారు. అందంగా తయారు చేసిన దేవతల బొమ్మలను ఇంట్లో అలంకరణ కోసమే కాకుండా పూజల్లో ప్రత్యేకంగా ఉంచుతారని అక్కడి మహిళలు చెప్పారు. గణపతి పూజల్లో వీటిని ఉంచడంతో అంతా శుభమై జరుగుతుందని విశ్వసిస్తారు. దీంతో గుజరాత్ తో పాటు రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ బొమ్మలకు ఎంతో డిమాండ్ ఉంది. ఈ క్రమంలోనే జాతీయ స్థాయిలో జరిగే సరస్ మేళాల్లో ప్రత్రేక స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. చేతితో తయారు చేసిన బొమ్మలు కావడంతో కొనుగోలు చేసేందుకు మహిళలు ముందుకొస్తున్నట్లు హస్త కళాకారిణి రాధ తెలిపారు.

క్రీడా వాయిస్

### ఒకే బ్యాటర్ పై మూడు సార్లు అటాక్..

# హర్షిత్ రాణా అరుదైన హ్యాట్రిక్



ఇండోర్ వన్డేలో హర్షిత్ రాణా అద్భుత ప్రదర్శన చేశాడు. యువ ఆటగాళ్లకు ప్రోత్సాహం ఇస్తే వారు ఎలా రాణిస్తారో హర్షిత్ రాణా నిరూపిస్తున్నాడు. డెవాన్ కాన్వేను వరుసగా మూడు మ్యాచ్‌ల్లో అవుట్ చేసి స్పెషల్ హ్యాట్రిక్ సాధించాడు.టీమిండియా యంగ్ స్పీడ్‌స్టర్ హర్షిత్ రాణా తనపై వస్తున్న విమర్శలన్నింటికీ బంతితోనే సమాధానం చెబుతున్నాడు. జట్టులోకి అతని ఎంపికను కొందరు తప్పుబట్టినప్పటికీ, మైదానంలో మాత్రం హర్షిత్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. తాజాగా న్యూజిలాండ్‌తో ఇండోర్ వేదికగా జరుగుతున్న మూడో వన్డేలో హర్షిత్ రాణా ఒక అరుదైన హ్యాట్రిక్ నమోదు చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఈ హ్యాట్రిక్ వికెట్లకు సంబంధించింది కాదు.. ఒకే బ్యాటర్‌ను వరుసగా మూడు మ్యాచ్‌ల్లో అవుట్ చేయడం ద్వారా సాధించిన రికార్డు.ఇండోర్ లోని హోల్కర్ స్టేడియంలో ఆదివారం (జనవరి 18) జరుగుతున్న నిర్ణయాత్మక వన్డేలో టీమిండియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్‌లో ప్రసిద్ధ్ కృష్ణకు రెస్ట్ ఇచ్చి అర్ష్‌దీప్ సింగ్‌ను జట్టులోకి తీసుకున్నారు. అర్ష్‌దీప్ మొదటి ఓవర్లోనే హెన్రీ నికోల్స్‌ను అవుట్ చేసి భారత్‌కు అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. అయితే అసలు మ్యాజిక్ మాత్రం రెండో ఓవర్లో హర్షిత్ రాణా చేతుల మీదుగా జరిగింది. తను వేసిన మొదటి బంతికే డేంజర్ బ్యాటర్ డెవాన్ కాన్వేను పెవిలియన్ చేర్చాడు హర్షిత్. ఈ వికెట్‌తో హర్షిత్ రాణా ఒక ప్రత్యేకమైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఈ వన్డే సిరీస్‌లో జరిగిన మూడు మ్యాచ్‌ల్లోనూ కివీస్ ఓపెనర్ డెవాన్ కాన్వేను అవుట్ చేసింది హర్షిత్ రాణానే కావడం విశేషం. మొదటి వన్డేలో కాన్వేను క్లీన్ బౌల్డ్ చేసిన హర్షిత్, రెండో వన్డేలో కూడా అదే రీతిలో బోల్తా కొట్టించాడు. ఇక మూడో వన్డేలో కేవలం 5 పరుగులకే కాన్వేను స్లిప్‌లో క్యాచ్ పట్టించి పెవిలియన్ పంపాడు. ఇలా ఒకే సిరీస్‌లో ఒకే బ్యాటర్‌ను వరుసగా మూడు సార్లు అవుట్ చేసి స్పెషల్ హ్యాట్రిక్ పూర్తి చేశాడు. ఆరంభంలోనే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ న్యూజిలాండ్‌ను విల్ యంగ్, డారిల్ మిచెల్ ఆదుకునే ప్రయత్నం చేశారు. వీరిద్దరూ కలిసి అద్భుతమైన పార్టనర్‌షిప్ నమోదు చేసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దుతుండగా, మరోసారి హర్షిత్ రాణా భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. 13వ ఓవర్లో విల్ యంగ్‌ను అవుట్ చేయడం ద్వారా ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని విడదీశాడు. ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు హర్షిత్ మొత్తం 5 వికెట్లు పడగొట్టి తన సెలక్షన్ సరైనదేనని నిరూపించుకున్నాడు. హర్షిత్ రాణాను పదేపదే జట్టులోకి తీసుకోవడంపై సోషల్ మీడియాలో కొంతమంది నెటిజన్లు, నిపుణులు అసహనం వ్యక్తం చేశారు. అతనికి ఎందుకు ఇన్ని అవకాశాలు ఇస్తున్నారని మేనేజ్‌మెంట్‌ను ప్రశ్నించారు. అయితే ఇండోర్ వన్డేలో అతను కీలక సమయంలో వికెట్లు తీసి జట్టును ఆధిక్యంలో నిలపడంతో విమర్శకుల నోళ్లు మూతపడ్డాయి. 24 ఏళ్ల ఈ యువ పేసర్ ఇలాగే రాణిస్తే రాబోయే టీ20 వరల్డ్ కప్ 2026 రేసులో కీలక ఆటగాడిగా మారడం ఖాయం.

### న్యూజిలాండ్‌తో ఆఖరి పోరు..

# ఇండోర్ వన్డే తర్వాత రో-కో మాయం..



టీమిండియా స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను మళ్లీ బ్లూ జెర్సీలో చూడాలంటే అభిమానులు కొన్నాళ్ల పాటు ఎదురుచూడక తప్పదు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్ ముగిసిన తర్వాత, ఈ ఇద్దరు దిగ్గజాలు సుమారు ఆరు నెలల పాటు అంతర్జాతీయ వన్డే క్రికెట్‌కు దూరం కానున్నారు. టీమిండియా స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను మళ్లీ బ్లూ జెర్సీలో చూడాలంటే అభిమానులు కొన్నాళ్ల పాటు ఎదురుచూడక తప్పదు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్ ముగిసిన తర్వాత, ఈ ఇద్దరు దిగ్గజాలు సుమారు ఆరు నెలల పాటు అంతర్జాతీయ వన్డే క్రికెట్‌కు దూరం కానున్నారు. ఆదివారం (జనవరి 18, 2026) ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో జరగనున్న మూడో వన్డే ఈ ఏడాదిలో వారిద్దరూ కలిసి ఆడే చివరి వన్డే మ్యాచ్ కానుంది. భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న మూడు వన్డేల సిరీస్ చివరి దశకు చేరుకుంది. ఈ సిరీస్ తర్వాత భారత జట్టు కివీస్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. అయితే రోహిత్, విరాట్ ఇప్పటికే టీ20 ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనివల్ల వారు టీ20 సిరీస్‌లో కనిపించరు. ఆ తర్వాత జరిగే ఐపీఎల్ 2026, ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో కూడా వారు తమ తమ బాధ్యతల్లో బిజీగా ఉంటారు కానీ, టీమిండియా తరపున వన్డేలు ఆడే అవకాశం ఉండదు.

**మళ్లీ ఎప్పుడు మైదానంలోకి దిగుతారు?**

న్యూజిలాండ్ సిరీస్ ముగిసిన తర్వాత సుదీర్ఘ విరామం అనంతరం జూన్ 2026లో ఆఫ్ఘనిస్థాన్ జట్టు భారత్ పర్యటనకు రానుంది. మూడు వన్డేల సిరీస్ కోసం వచ్చే ఆఫ్ఘన్లతో తలపడే క్రమంలో రోహిత్, విరాట్ మళ్లీ భారత జెర్సీలో కనిపిస్తారు. అయితే అప్పటి సీనియర్ల ఫిట్‌నెస్, సెలక్టర్ల నిర్ణయంపై ఇది ఆధారపడి ఉంటుంది. ఒకవేళ వారికి విశ్రాంతి ఇవ్వాలని భావిస్తే ఈ నిరీక్షణ ఇంకా పెరిగే అవకాశం ఉంది.

**2026లో టీమిండియా వన్డే షెడ్యూల్ ఇదే**

ఆఫ్ఘనిస్థాన్ సిరీస్ తర్వాత జూలైలో భారత జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. అక్కడ మూడు వన్డేల సిరీస్ ఆడుతుంది. ఆ తర్వాత సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్‌తో సిరీస్ ఉన్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అది జరుగుతుందా లేదా అన్నది అనుమానమే. అదే నెలలో వెస్టిండీస్ పర్యటన (3 వన్డేలు), అక్టోబర్-నవంబర్ నెలల్లో తిరిగి న్యూజిలాండ్ పర్యటనకు టీమిండియా వెళ్లనుంది. కాబట్టి ఈ ఏడాది ద్వితీయార్థంలో వన్డే క్రికెట్ సందడి ఎక్కువగా ఉండనుంది.

**ఇండోర్ మ్యాచ్ ఎందుకు కీలకం?**

చాలా కాలం తర్వాత వన్డే ఫార్మాట్ ఆడుతున్న రోహిత్, విరాట్ ఈ విరామానికి ముందు తమ బ్యాట్లకు పని చెప్పాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఇండోర్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో ఇక్కడ భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశం ఉంది. అందుకే ఈ మ్యాచ్ ద్వారా తమ అభిమానులకు మంచి విందు భోజనం లాంటి ఇన్నింగ్స్ అందించాలని హిట్ మ్యాన్, కింగ్ కోహ్లీ భావిస్తున్నారు.

# 71 పరుగులకే 4 వికెట్లు ఫటాఫట్..

## ఇండోర్‌లో కష్టాల్లో పడ్డ టీమిండియా



ఇండోర్ వేదికగా జరుగుతున్న నిర్ణయాత్మకమైన మూడో వన్డేలో టీమిండియా పీకల్లోతు కష్టాల్లో పడింది. కివీస్ నిర్దేశించిన 338 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత టాప్ ఆర్డర్ కుప్పకూలింది. కేవలం 71 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయి భారత్ డిఫెన్స్‌లో పడింది. ఇండోర్ వేదికగా జరుగుతున్న నిర్ణయాత్మకమైన మూడో వన్డేలో టీమిండియా పీకల్లోతు కష్టాల్లో పడింది. కివీస్ నిర్దేశించిన 338 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత టాప్ ఆర్డర్ కుప్పకూలింది. కేవలం 71 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయి భారత్ డిఫెన్స్‌లో పడింది. ప్రస్తుతం క్రీజులో ఉన్న కింగ్ కోహ్లీపైనే భారత్ ఆశలన్నీ నిలిచి ఉన్నాయి. భారీ లక్ష్య ఛేదనలో టీమిండియాకు ఆశించిన ఆరంభం లభించలేదు. కెప్టెన్ రోహిత్ శర్మ (11) మరోసారి విఫలమయ్యాడు. నాలుగో ఓవర్లోనే అతనికి లైఫ్ లభించినా, దానిని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఆ తర్వాత కొద్దిసేపటికే ఇన్-ఫామ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ (23) కూడా కైల్ జామీసన్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. గిల్ వెనుదిరగడంతో భారత్ 45 పరుగుల వద్ద రెండో వికెట్ కోల్పోయింది.మధ్యలో వచ్చిన శ్రేయస్ అయ్యర్ (3) కూడా నిరాశపరిచాడు. క్రిస్ క్లార్క్ వేసిన షార్ట్ పిచ్ బంతిని పుల్ చేయబోయి మిడ్-ఆన్ లో క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. అప్పటికే భారత్ కష్టాల్లో ఉండగా, మరో వికెట్ పడటంతో స్కోరు 71/4 కు చేరుకుంది. టాప్ ఆర్డర్ అంతా పెవిలియన్ కు క్యూ కట్టడంతో స్టేడియంలోని అభిమానులు నిశ్శబ్దంగా ఉండిపోయారు. కివీస్ బౌలర్లు ఖచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్ తో బౌలింగ్ చేస్తూ భారత బ్యాటర్లను ఊపిరి తీసుకోనీయడం లేదు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఇప్పుడు అందరి కళ్లు విరాట్ కోహ్లీపైనే ఉన్నాయి. భారత్ గెలవాలంటే కోహ్లీ మరోసారి తన ఛేజ్ మాస్టర్ ట్యాగ్‌ను నిరూపించుకోవాలి. అతనికి తోడుగా మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు ఎంతవరకు సహకరిస్తారన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలిస్తున్నా, వికెట్లు వరుసగా పడటం టీమిండియాను ఒత్తిడిలోకి నెట్టింది. ఒకవేళ కోహ్లీ నిలబడితేనే భారత్ ఈ భారీ లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యమవుతుంది.

# కింగ్ ఈజ్ బ్యాక్..

### 91 బంతుల్లోనే సెంచరీతో నయా హిస్టరీ



రోహిత్, గిల్, అయ్యర్, రాహుల్ వెనుదిరగడంతో భారత్ ఓటమి ఖాయమనుకున్న తరుణంలో విరాట్ కోహ్లీ తన అనుభవాన్నంతా రంగరించి పోరాడాడు. యువ ప్లేయర్ నితీష్ రెడ్డి (53)తో కలిసి ఇన్నింగ్స్‌ను నిర్మించిన కోహ్లీ, ఆ తర్వాత తనదైన శైలిలో గేర్ మార్చి కివీస్ బౌలర్లను చిత్తు చేశాడు. ఇండోర్ వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న నిర్ణయాత్మకమైన మూడో వన్డేలో కింగ్ కోహ్లీ మరోసారి తన విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. కివీస్ నిర్దేశించిన 338 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో భారత టాప్ ఆర్డర్ కుప్పకూలిన వేళ, ఒంటరి పోరాటం చేస్తూ కేవలం 91 బంతుల్లోనే అద్భుత సెంచరీ పూర్తి చేశాడు. ఇది ఇంటర్నేషనల్ వన్డేల్లో 54వ సెంచరీ. ఈ క్రమంలో రికీ పాంటింగ్ పేరిట ఉన్న ఒక చారిత్రాత్మక రికార్డును కోహ్లీ సమం చేశాడు.భారీ లక్ష్య ఛేదనలో టీమిండియా 71 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. రోహిత్, గిల్, అయ్యర్, రాహుల్ వెనుదిరగడంతో భారత్ ఓటమి ఖాయమనుకున్న తరుణంలో విరాట్ కోహ్లీ తన అనుభవాన్నంతా రంగరించి పోరాడాడు. యువ ప్లేయర్ నితీష్ రెడ్డి (53)తో కలిసి ఇన్నింగ్స్‌ను నిర్మించిన కోహ్లీ, ఆ తర్వాత తనదైన శైలిలో గేర్ మార్చి కివీస్ బౌలర్లను చిత్తు చేశాడు. కేవలం 91 బంతుల్లోనే 8 ఫోర్లు, 2 సిక్సర్లతో తన సెంచరీ మార్కును చేరుకుని అభిమానులను ఉర్రూతలూగించాడు. న్యూజిలాండ్‌పై వన్డేల్లో అత్యధిక సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు (50ం ఎషీతీవం) చేసిన రికార్డు ఆస్ట్రేలియా దిగ్గజం రికీ పాంటింగ్ పేరిట ఉంది. పాంటింగ్ 50 ఇన్నింగ్స్‌ల్లో 18 సార్లు ఈ ఘనత సాధించగా, కోహ్లీ నేటి ఇన్నింగ్స్‌తో కేవలం 36 ఇన్నింగ్స్‌ల్లోనే 18వ సారి 50ం స్కోరును నమోదు చేసి పాంటింగ్ సరసన చేరాడు. మరో ఇన్నింగ్స్‌లో గనుక కోహ్లీ హాఫ్ సెంచరీ చేస్తే, ప్రపంచంలోనే కివీస్‌పై అత్యధిక 50ం స్కోర్లు చేసిన బ్యాటర్‌గా అగ్రస్థానానికి చేరుకుంటాడు. కోహ్లీకి తోడుగా నితీష్ కుమార్ రెడ్డి బాధ్యతాయుతమైన హాఫ్ సెంచరీ (53) బాది భారత్‌ను రేసులో నిలిపాడు. వీరిద్దరి మధ్య 70 పరుగులకు పైగా భాగస్వామ్యం నెలకొనడం మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్‌గా మారింది. నితీష్ అవుట్ అయిన తర్వాత కూడా కోహ్లీ తగ్గకుండా బౌండరీల వర్షం కురిపించాడు. ప్రస్తుతం టీమిండియాకు హర్షిత్ రాణా సహకారం అందిస్తున్నాడు. భారత్ గెలవాలంటే చివరి ఓవర్లలో భారీ పరుగులు చేయాల్సి ఉంది. కోహ్లీ క్రీజులో ఉండటమే ఇప్పుడు టీమిండియాకు ఉన్న అతిపెద్ద బలం.

# టీమిండియా ముందు 338 పరుగుల టార్గెట్..



న్యూజిలాండ్ జట్టు ఇండోర్ స్టేడియంలో సరికొత్త రికార్డు సృష్టించింది. ఇక్కడ ఒక విదేశీ జట్టు సాధించిన అత్యధిక వన్డే స్కోరు (337) ఇదే. గతంలో 2023లో భారత్‌పై 295 పరుగులు చేసిన కివీస్, ఇప్పుడు తన రికార్డును తనే తిరగరాసింది. ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో జరుగుతున్న సిరీస్ నిర్ణయాత్మక వన్డేలో న్యూజిలాండ్ బ్యాటర్లు పరుగుల విధ్వంసం సృష్టించారు. నిర్ణీత 50 ఓవర్లలో కివీస్ జట్టు 8 వికెట్ల నష్టానికి 337 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇప్పుడు సిరీస్ సొంతం చేసుకోవాలంటే టీమిండియా ముందు 338 పరుగుల భారీ టార్గెట్ ఉంది. ఈ నేపథ్యంలో భారత్ గతంలో ఇంతటి భారీ టార్గెట్లను ఛేదించిందా? మన దేశంలో టీమిండియా బెస్ట్ రన్ ఛేజ్ రికార్డులేంటో ఓ లుక్కేద్దాం. న్యూజిలాండ్ జట్టు ఇండోర్ స్టేడియంలో సరికొత్త రికార్డు సృష్టించింది. ఇక్కడ ఒక విదేశీ జట్టు సాధించిన అత్యధిక వన్డే స్కోరు (337) ఇదే. గతంలో 2023లో భారత్‌పై 295 పరుగులు చేసిన కివీస్, ఇప్పుడు తన రికార్డును తనే తిరగరాసింది. డారిల్ మిచెల్ మరోసారి భారత్‌పై పగబట్టినట్టు ఆడి 131 బంతుల్లో 137 పరుగులు చేయగా, గ్లెన్ ఫిలిప్స్ 88 బంతుల్లోనే 106 పరుగులతో రెచ్చిపోయాడు. చివర్లో కెప్టెన్ బ్రేస్‌వెల్ (28 నాటౌట్) మెరుపులు మెరిపించడంతో స్కోరు 330 దాటింది. టీమిండియాకు భారీ లక్ష్యాలను ఛేదించడం కొత్తేమీ కాదు. వన్డే క్రికెట్ చరిత్రలో భారత్ అత్యంత విజయవంతమైన రన్ ఛేజ్ 362 పరుగులు. 2013లో జైపూర్‌లో ఆస్ట్రేలియాపై కేవలం 43.3 ఓవర్లలోనే ఒకే ఒక వికెట్ కోల్పోయి 362 పరుగులు సాధించి భారత్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. అలాగే 2017లో ఇంగ్లాండ్‌పై పుణె వేదికగా 356 పరుగుల లక్ష్యాన్ని కూడా భారత్ విజయవంతంగా ఛేదించింది. కాబట్టి ఇండోర్ లాంటి చిన్న మైదానంలో 338 పరుగులు చేయడం భారత బ్యాటర్లకు అసాధ్యమేమీ కాదు. ప్రస్తుతం టీమిండియాలో శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి భారీ హిట్టర్లు ఉన్నారు. ఇండోర్ పిచ్ బ్యాటింగ్‌కు స్వర్గధామం కావడంతో భారత బ్యాటర్లు నిలదొక్కుకుంటే ఈ లక్ష్యం మరీ పెద్దదేమీ కాకపోవచ్చు. అయితే ప్రపంచంలోనే అత్యధిక రన్ ఛేజ్ రికార్డు మాత్రం సౌతాఫ్రికా పేరిట ఉంది. 2006లో ఆస్ట్రేలియా విధించిన 434 పరుగుల లక్ష్యాన్ని సౌతాఫ్రికా 438 పరుగులు చేసి ఛేదించి రికార్డు సృష్టించింది. ఇప్పుడు భారత్ కూడా అదే పట్టుదలతో ఈ 338 పరుగుల వేటను మొదలుపెట్టనుంది.

సినీ వాయిస్ CINEMA

# అఖిల్ మూవీపై ముందే ఫిక్సయ్యా..

## వినాయక్ చెప్పినా వినలేదు.!



టాలీవుడ్ రైటర్, దర్శకుడు కోన వెంకట్ అఖిల్ సినిమా గురించి వి.వి. వినాయక్‌కు ముందుగానే హెచ్చరించినట్లు వెల్లడించారు. సినిమా విజయంపై వినాయక్ నమ్మకం పెట్టుకున్నారని, అయితే అది గుడ్డి నమ్మకంగా మారిందని పేర్కొన్నారు. ఆ విషయాలు ఇలా ఉన్నాయి. ఆ వివరాలు ఇలా.. దర్శకుడు వి.వి. వినాయక్, హీరో అక్కినేని అఖిల్ కాంబినేషన్‌లో వచ్చిన 'అఖిల్' సినిమా రిజల్ట్‌పై రచయిత, దర్శకుడు కోన వెంకట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అఖిల్ సినిమా కథను ఎంపిక చేసుకున్నప్పుడే తాను వినాయక్‌కు అడ్డుపడ్డానని, ఈ సినిమా చేయవద్దని ఎంతగానో ప్రయత్నించానని కోన వెంకట్ తెలిపారు. సినిమా షూటింగ్ ప్రారంభం కాకముందే, కథ ఎంపికయ్యాకనే తాను వినాయక్‌కు వద్దని చెప్పానని కొన వెంకట్ అన్నారు. కేవలం తాను ఒక్కడినే కాకుండా, వినాయక్‌కు అత్యంత సన్నిహితులైన ఇతర దర్శకులు, స్నేహితుల ద్వారా కూడా ఈ కథ వద్దని చెప్పించానని పేర్కొన్నారు. అయితే, వి.వి. వినాయక్ మాత్రం ఆ కథపై నమ్మకం పెట్టుకున్నారని కోన వెంకట్ వివరించారు. రెగ్యులర్ రొటీన్ సబ్జెక్టుల నుంచి ఇది కొత్తగా ఉంటుందని, విజయం సాధిస్తుందని ఆయన బలంగా నమ్మారని చెప్పారు. 'ఒక హిట్‌కి కారణం ఒక నమ్మకం. ఒక ఫ్లాప్‌కి కారణం గుడ్డి నమ్మకం' అని కోన వెంకట్ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. వినాయక్ కథను గుడ్డిగా నమ్మగా, తాను మాత్రం అది విజయం సాధించదని అంతకన్నా బలంగా నమ్మానని స్పష్టం చేశారు. సినిమా విడుదలైన తర్వాత ఎలాంటి చర్చలు జరగలేదన్నారు. ఇక 'పోస్ట్ మార్టం చేసి వేస్ట్ కదా' అని అనుకున్నా. వి.వి. వినాయక్ తనకు వ్యక్తిగతంగా, వృత్తిపరంగా అత్యంత సన్నిహితుడని కోన వెంకట్ స్పష్టం చేశారు. ఇండస్ట్రీలో స్టార్ హీరోలను హ్యాండిల్ చేయగల సామర్థ్యం ఉన్న అరుదైన దర్శకులలో వినాయక్ ఒకరని ప్రశంసించారు. మెగాస్టార్ చిరంజీవి లాంటి స్టార్ హీరోల నుంచి యంగ్ హీరోల దాకా వినాయక్ విజయవంతంగా డైరెక్ట్ చేశారని తెలిపారు. ఇలాంటి ప్రతిభ ఉన్న దర్శకులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని కోన వెంకట్ అభిప్రాయపడ్డారు. వినాయక్ త్వరలోనే ఒక మంచి స్క్రిప్ట్‌తో తిరిగి పుంజుకుంటారని, ఆయనకు ఆ స్టామినా ఉందని నమ్మకంతో తెలిపారు. వినాయక్ బౌన్స్ బ్యాక్ అవుతారని తాను పూర్తిగా నమ్ముతున్నట్టు కోన వెంకట్ పేర్కొన్నారు.

# బాక్సాఫీస్ వద్ద దుమ్మురేపుతున్న మన శంకరవరప్రసాద్ గారు..



### ఆరు రోజుల్లో ఎంత కలెక్షన్స్ అంటే..

ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న సంక్రాంతి సినిమాల్లో మన శంకరవరప్రసాద్ గారు ఒకటి. భారీ హైప్ మీద జనవరి 12న విడుదలైన ఈ మూవీ రోజు రోజుకీ మరింత రెస్పాన్స్ వస్తుంది. ముఖ్యంగా వింటేజ్ చిరు కామెడీని అడియన్స్ తెగ ఎంజాయ్ చేస్తున్నారు. చాలా కాలం తర్వాత ఫ్యామిలీతో కలిసి అసలైన ఎంటర్టైన్మెంట్ చూసేందుకు అడియన్స్ ఇష్టపడుతున్నారు. సంక్రాంతి పండగ వాతావరణం ఇంకా థియేటర్లలో కొనసాగుతూనే ఉంది. ఈసారి పండక్కి మెగాస్టార్ చిరంజీవి తెలుగు ప్రేక్షకులను అలరించారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన మన శంకరవరప్రసాద్ గారు సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తుంది. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ సినిమా సంక్రాంతి ఫెస్టివల్ సందర్భంగా జనవరి 12న థియేటర్లలో విడుదలైంది. భారీ హైప్ మధ్య విడుదలైన ఈ మూవీ మొదటి రోజు నుంచే థియేటర్లలో పండగ వాతావరణాన్ని తీసుకువచ్చింది. పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్టైనర్ కావడం.. వింటేజ్ చిరు కామెడీ, డైలాగ్స్, యాక్టింగ్, డ్యాన్స్ స్టెప్స్ చూసి అడియన్స్ తెగ ఎంజాయ్ చేస్తున్నారు. చాలా రోజుల తర్వాత చిరంజీవిని ఫుల్ లెంగ్త్ కమర్షియల్ ఎంటర్టైనర్‌లో చూడడంతో మెగా ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద కలెక్షన్లతో దుమ్మురేపుతున్నారు మన శంకరవరప్రసాద్ గారు. మొదటి రోజు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.84 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. చిరు కెరీర్ లోనే హయ్యేస్ట్ ఓపెనింగ్ రాబట్టిన సినిమాగా నిలిచింది. కేవలం నాలుగు రోజుల్లోనే రూ.200 కోట్ల క్లబ్ లో చేరి మరో రికార్డ్ క్రియేట్ చేసింది. ఇక ఐదో రోజు అదనంగా రూ.26 కోట్లు గ్రాస్ రాబట్టి మొత్తం రూ.226 కోట్లకు చేరింది. ఇక ఇప్పుడు ఆరు రోజుల కలెక్షన్స్ ఎంత అనే విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఆరు రోజుల్లోనే ఈ సినిమా వరల్డ్ వైడ్ రూ.261 కోట్లకు పైగా గ్రాస్ సాధించింది. రోజు రోజుకీ ఈ సినిమా కొత్త రికార్డులు క్రియేట్ చేస్తుంది. శనివారం వీకెండ్ కావడంతో ఈ సినిమాకు అన్ని ఏరియాల్లో మరిన్ని కలెక్షన్స్ వచ్చినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. సంక్రాంతి విడుదలైన అన్ని సినిమాలతో పోలిస్తే.. అత్యధిక వసూళ్లతో దూసుకుపోతున్నాడు మన శంకరవరప్రసాద్ గారు. ఆదివారం కూడా ఇదే జోరు కొనసాగితే ఏడు రోజుల్లోనే రూ.300 కోట్ల మార్క్ టచ్ చేయడం ఖయమని తెలుస్తోంది. గతేడాది సంక్రాంతిక వస్తున్నాం సినిమాతో రూ.300 కోట్లు కొల్లగొట్టి అనిల్ రావిపూడి.. ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవితో కలిసి మరో రికార్డ్ బ్రేక్ చేయడానికి రెడీ అయ్యారు.



# ప్రభాస్ మిస్ చేసుకున్న క్రేజీ మైండ్ గేమ్ ప్రాజెక్ట్!



పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా తన కెరీర్లో ఒక దానికి సంబంధం లేకుండా ఒకో ఇంట్రెస్టింగ్ పాయింట్ తో సినిమాలు చేస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. బాహుబలి లాంటి ఎపిక్ సినిమాని చేసిన తర్వాత కూడా ఎన్నో ప్రయోగాత్మక సినిమాలు చేస్తూ వచ్చిన తాను అందరి హీరోస్ లానే పలు సినిమాలు తన కోసం రాయబడి మిస్ అయ్యాయి. మరి ఇలాంటి చిత్రాల్లో యునిక్ సినిమా కూడా మిస్ అయ్యిందట. తమిళ్ లో అలాగే తెలుగులో 'ధృవ' సినిమా అంటే తెలియని వారు ఉండరు. ఒరిజినల్ గా తని ఒరువన్ అంటూ దర్శకుడు మోహన్ రాజా, తన సోదరుడు జయం రవితో చేసి హిట్ కొట్టారు. తెలుగులో కూడా రామ్ చరణ్ చేసి హిట్ కొట్టాడు. అయితే అసలు ఈ సినిమాకి మొదటి ఛాయిస్ ప్రభాస్ అట. ప్రభాస్ కోసమే ఈ సినిమా స్క్రిప్ట్ ని రెడీ చేసినట్టు గాడ్ ఫాదర్ దర్శకుడు రివీల్ చేశారు. నిజానికి ఇది స్టేట్మెంట్ నే అయినప్పటికీ ఇప్పుడు వైరల్ గా మారింది. మరి ఈ సినిమా అప్పట్లోనే ప్రభాస్ చేసి ఉంటే మంచి హిట్ అయ్యేది. అలాగే ప్రభాస్ ని పోలీస్ గా చూడాలి అనుకున్న ఫ్యాన్స్ కోరిక కూడా అప్పుడే నెరవేరేది.

# నల్లరంగు డ్రెస్‌లో క్యూట్‌గా.. బేబమ్మ అందాలు అదరహో..

ఒకప్పుడు వరసగా సినిమాలు చేస్తూ ఇండస్ట్రీలో తన హవా కొనసాగించిన బ్యూటీ ఇప్పుడు కేవలం సోషల్ మీడియాకే పరిమితం అయ్యింది. ఎప్పుడూ తన బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేస్తూ నెట్టింత తెగ సందడి చేస్తుంది. ఇంతకీ ఆ బ్యూటీ ఎవరు అనుకుంటున్నారా? మరి మీరు చూసెయ్యండి. అందాల ముద్దుగుమ్మ కృతి శెట్టి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఉప్పెన మూవీతో చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ ముద్దుగుమ్మ , బేబమ్మగా టాలీవుడ్ అభిమానుల మనసు దోచేసింది. మొదటి సినిమాతోనే ఈ బ్యూటీ ఇండస్ట్రీని షేక్ చేసింది. తర్వాత చాలా సినిమాల్లో అవకాశాలు రావడంతో, కెరీర్ మొదట్లోనే వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోన యంగ్ బ్యూటీగా తెగ వైరల్ అయ్యింది. కానీ ఈ ముద్దుగుమ్మకు అదృష్టం కలిసి రాలేదనే చెప్పాలి. చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ అయ్యాయి. ఒక్కటో రెండో సినిమాలు మాత్రమే సో సోగా ఆడాయి. దీంతో ఈ ముద్దుగుమ్మకు టాలీవుడ్‌లో అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో కోలీవుడ్, మాలీవుడ్ చక్కెసింది. అక్కడ పలు సినిమాలు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక రీసెంట్‌గా ఈ బ్యూటీ మనమే అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది కానీ ఈ మూవీ డిజాస్టర్‌గా మిగిలింది. ఇక సినిమాలు లేకపోయినప్పటికీ ఈ అమ్మడు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ,తన అభిమానుల మనసు దోచేస్తోంది. ఎప్పటికప్పుడు తన క్యూట్, బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేస్తూ అభిమానులకు దగ్గరగా ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ బ్లాక్ కలర్ చుఢీదార్‌లో ఉన్న బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది. ఇవి అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. మరి మీరు కూడా ఆ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైమ్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL